


ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

హైదరాబాద్ : fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM

22-5-2023 సోమవారం సంపుటి : 29 సంచిక : 111 పేజీలు : 10+4 వెల : 6.50


హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లో ఆదిమానవుల ఆనవాళ్లు 3లో

స్టేడియంలో తొక్కిసలాట 12 మంది మృతి 5లో

## నేటి విచారణకు రాలేనన్న అవినాష్

**హైదరాబాద్, మే 21, ప్రభాతవార్త:** మాజీ మంత్రి వివేకానంద రెడ్డి హత్య కేసులో సహ నిందితుడుగా వున్న కడప ఎంపి అవి నాష్ రెడ్డి సోమవారం నాటి సిబిఐ వి చార ణకు రావడం లేదు. ఈ మేరకు అవినాష్ రెడ్డి ఆదివారం నాడు సిబిఐకి లేఖ రాశారు. కర్నూలులోని విశ్వభారతి ఆసుపత్రిలో తన తల్లి లక్ష్మమ్మ అనారోగ్యంతో ఆ సుపత్రిలో వున్నందున, ఆమెతో పాటు తాను ఆసు పత్రిలోనే వుండాల్సి వుందని, ఈ క్రమంలో సోమవారం నాటి విచారణకు రావడం లేద ని ఆ యన సిబిఐకి లేఖ రాశారు. తన తల్లి ఆసుపత్రి నుంచి డిశ్చార్జి అయ్యాక విచార ణకు వస్తానని ఆయన తెలిపారు. కాగా అవినాష్ రెడ్డిని ఈ నెల 15వ తేదీన విచారణకు రావాలని సిబిఐ కోర గా స్వల్ప వ్యవధిలో పిలిస్తే ఎలా అని గైర్హాజర్ అవడం తెలిసిందే. దీని ≫2




పపువా న్యూ గునియా ఎయిర్‌పోర్టులో ఆదివారం ప్రధాని మోడీకి స్వాగతం పలుకుతూ పాదాభివందనం చేస్తున్న ప్రధాని జేమ్స్ మరాపే

# ఎకరాకి రూ.18,254

## రైతు బంధు కంటే కేంద్ర ఎరువుల సబ్సిడీయే ఎక్కువ

### పంటల బీమా అమలు చేయని కెసిఆర్

### అకాల వర్షాలతో రైతులు నష్టపోతున్నా పట్టించుకోని రాష్ట్ర ప్రభుత్వం: మీడియాతో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్ మే 21 ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం రైతు బంధు పేరుతో వచ్చే సాయం కంటే కేంద్ర ప్రభుత్వం ఎరువుల సబ్సిడీతో ఇచ్చే సాయం ఎక్కువని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. దేశంలో రైతులకు ప్రతి ఎరానికి రూ.18254 రూపాయల ఎరువుల సబ్సిడీని కేంద్రం అందిస్తుందన్నారు. ఆదివారం నాంపల్లిలోని బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మాట్లాడారు. ఈసందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అకాల వర్షాలకు రైతుల తీవ్రంగా నష్టపోయారన్నారు. వరుసగా పంట చేతికొచ్చే సమయానికి కళ్లాలో ఉన్నప్పుడు రైతులు నష్టపోతున్నారని అన్నారు. కానీ ర్పభుత్వం నుంచి రైతులకు ఎలాంటి సహకారం అందడం లేదన్నారు. దీంతో తీవ్ర ఇబ్బందులు రైతులకు తప్పడం లేదన్నారు. ఏపితో ≫2



హైదారాబాద్‌లో ఆదివారం మీడియాతో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి



ప్రముఖ సంగీత దర్శకుడు రాజ్ కన్నుమూత తెరపై

# 10 గ్రాములు 70 వేలా!

### 2 వేల నోట్ల ఉపసంహారణతో పసిడికి పెరుగుతున్న డిమాండ్

### రియల్‌ఎస్టేట్, ఈక్విటీ మార్కెట్లవైపు కూడా దృష్టి

### నల్లధనం వెలికితీతకే నోట్ల రద్దు అంటున్న సంపన్నులు



**న్యూఢిల్లీ, మే 21:** భారత రిజర్వుబ్యాంకు 2000 కరెన్సీ నోట్లను చెలామణినుంచి ఉపసంహరించుకుంటున్నట్లుప్రకటించిన వెంటనే బ్యాంకులకు డిపాజిట్ల తాకిడి పెరిగింది. ఆర్థికవ్యవస్థలోకి నగదు చెలామణిని పెంచేందుకు చేపట్టిన చర్యగానే ఈ నోట్లరద్దునుభావించే అవకాశం ఏర్పడుతోంది. దీనివల్ల ఆర్థిక వ్యవస్థల్లోకి నగదు ప్రవేశం పెరిగి లావాదేవీలకు మరింత ఎక్కువ ఆస్కారం కలుగుతుంది. అంతేకాకుండా ధనవంతులు తమ వద్దభద్రంగా దాచుకున్న కోట్ల కొద్దీ సొమ్ములు ఎక్కువగా ≫2



ఆదివారం అమెరికాలో వీఎక్స్ఐ గ్లోబల్ ప్రతినిధులతో భేటీ అయిన మంత్రి కెటిఆర్ 2లో

## హైదరాబాద్‌కు మరో టెక్నాలజీ దిగ్గజం

### త్వరలో వీఎక్స్‌ఐ గ్లోబల్ సొల్యూషన్ సెంటర్ ఏర్పాటు

### 10వేల మందికి ఉద్యోగావకాశాలు: మంత్రి కెటిఆర్ వెల్లడి





E-book today at www.marutisuzuki.com or visit your nearest Maruti Suzuki dealership. | Maruti Suzuki vehicles are now available under CSD & CPC* | For bulk order, mail at: nishant.vijayvergia@maruti.co.in.

**AUTHORISED DEALERS: TELANGANA STATE: ADARSHA:** (KARIMNAGAR) CALL: 9133308022, (WARANGAL) CALL: 7799790501. **VARUN:** (NIZAMBAD) CALL: 8462236236, (KARIMNAGAR) CALL: 0878- 2950555. **PAVAN:** (NALGONDA) CALL: 8790902131. **SRI JAYARAMA:** (MEHABUBNAGAR) CALL: 8096998841. **WIN MOTORS:** (WARANGAL) CALL: 8688828002. **E-OUTLETS: ADARSHA:** (MANCHERIAL) CALL: 8886006633, (NIRMAL) CALL: 9133307720, (JAGITYAL) CALL: 8886776633, (GODAVARIKHANI) CALL: 8886556633, (ADILABAD) CALL: 7799784536, (JANGAON) CALL: 8886256633, (SIDDIPET) CALL: 9581656633. **VARUN:** (KAMAREDDY) CALL: 9966111132, (ARMUR) CALL: 9052022990, (KOTTAGUDEM) CALL: 9885260333. **PAVAN:** (MIRYALAGUDA) CALL: 8790902154, (KODADA) CALL: 8790902135. **SRI JAYARAMA:** (SHADNAGAR) CALL: 8096998841, (WANAPARTHY) CALL: 8096998841. **MITHRA AUTO:** (KHAMMAM) CALL: 8886063524. **SAI SERVICE:** (ZAHEERABAD) CALL: 7331168888. **HYDERABAD: ADARSHA:** (ATTAPUR) CALL: 8897973366, (KARMANGHAT) CALL: 8297576633. **KALYANI MOTORS:** (NACHARAM) CALL: 9100102157, (LB NAGAR) CALL: 9100102157. **GEM MOTORS:** (KONDAPUR) CALL: 9272506060. **ACER:** (TIRUMALGIRI) CALL: 9154073240. **AUTOFIN:** (BOWENPALLY) CALL: 040-67292222. **JAYABHERI:** (GACHIBOWLI) CALL: 8100823456. **PAVAN:** (SERILINGAMPALLY) CALL: 7093711199. **VARUN:** (BEGUMPET) CALL: 040-44607676, (BANJARA HILLS) CALL: 040-44887676, (KUKATPALLY) CALL: 040-44587676, (VANASTHALIPURAM) CALL: 040-24029979, (GACHIBOWLI) CALL: 040-49497676. **RKS:** (SOMAJIGUDA) CALL: 9848898488, (MALAKPET) CALL: 9848898488, (SECUNDERABAD) CALL: 9848898488, (KUSHAIGUDA) CALL: 9848898488. **MITHRA:** (HIMAYATHNAGAR) CALL: 040-27634444, (MEHDIPATNAM) CALL: 7799884949. **SAI SERVICE:** (ERRAGADDA) CALL: 7331168888, (MIYAPUR) CALL: 7331168888. **E-OUTLETS: SAI SERVICE:** (SANGAREDDY) CALL: 7331168888. **ADARSHA:** (SIDDIPET) CALL: 9581656633. **VARUN:** (MEDAK) CALL: 9703656111. **AUTOFIN:** (MEDCHAL) CALL: 8885040034. **PAVAN:** (IBRAHIMPATNAM) CALL: 7093711199.

*Offer includes Consumer offer, Retail support, exchange bonus and ISL/ Corporate offer (wherever applicable) on Celerio (Petrol- all variants except AGS). *Terms and conditions apply. The terms and conditions are subject to change without any prior notice. Creative visualization. Accessories and features shown in the pictures may not be part of the standard equipment and may vary according to the variant. Images used are for illustration purposes only. Colors shown may vary from actual body colors due to printing on paper. Black Glass Shade on the vehicle is due to the lighting effect. ##As certified by Test Agency Under Rule 115 (G) of CMVR 1989. ^Claim supported by independent research agency-JATO Dynamics Limited and is applicable in the petrol category. For more details, please contact your nearest ARENA dealership. Offer may vary from variant to variant. Maruti Suzuki India Limited reserves the right to discontinue offers without notice. Above offer is valid till 31st May 2023.

# మీరాక మాకు పెద్ద చిక్కులే తెస్తోంది!



## మీ ఆటోగ్రాఫ్ నేనుకూడా తీసుకోవాల్సిందే

### ప్రధాని మోడీతో అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ ఛలోక్తులు

**న్యూఢిల్లీ, మే 21:** జి7 దేశాల సదస్సులో పాల్గొన్న మోడీ అక్కడే ఆస్ట్రేలియా ప్రధాని ఆంటోని అల్బనీస్ ఆధ్వర్యంలో క్వాడ్‌నేతల సమావేశం జరిగింది. ప్రధానితోపాటు జపాన్‌ప్రధాని పుకుషిమా, ఆస్ట్రేలియానుంచి అల్బనీస్, అమెరికానుంచి జోబైడెన్‌లు ఈసదస్సులో పాల్గొన్నారు ఈసందర్భంగానే ఆస్ట్రేలియా ప్రధానిచేసిన వ్యాఖ్యలు ఇతర దేశాల నేతలను విస్తుపోయేలాచేసాయి. ప్రధాని మోడీ సదస్సులో పాల్గొనేందుకు వస్తున్నారని తెలిసి దేశంలోని అనేకమంది ప్రముఖులు, విభిన్న రంగాల నిపుణులు మొత్తం హాజరయ్యేందుకు టికెట్లకోసం తహతహలాడుతున్నారని, గతంలో ఎన్నడూ చూడని విధంగా టికెట్లకోసం ఇంత డిమాండ్ ఏర్పడిందని, ప్రధాని మోడీకి ఉన్న ప్రతిష్ఠను ఈ సంఘటన స్పష్టంచేసిందన్నారు. వీరందరికీ టికెట్లు తాము సమకూర్చలేమని, మోడీ పాల్గొనే కార్యక్రమం ఆస్ట్రేలియా సిఇఒలు, బిజినెస్ లీడర్లతో ముఖాముఖిఉంటుందని, భారతీయ సంతతికి చెందినప్రముఖులు పౌరులతో సిడ్నీలో మంగళవారం పాల్గొంటారు. ఈవేదిక సామర్థ్యం మొత్తం 20 వేలు మాత్రమే అయితే తమకు 90వేలకుపైగా టికెట్లు కావాలని రిక్వెస్టులు వచ్చాయని స్పష్టంచేసారు. ఇప్పటికీ టికెట్లు కావాలన్న విజ్ఞప్తులు అందుతూనే ఉన్నాయన్నారు. తనభారత్‌పర్యటనలో గుజరాత్‌లోని మోడీ ఈస్టేడియంకు తానుపాల్గొన్న కార్యక్రమానికి 90వేలమందికిపైగా హాజరు అయ్యారని భారతీయుల అభిమానానికి ఇదొక నిదర్శనం అన్నారు. అలాగే అక్కడే ఉన్న జోబైడెన్ మాట్లాడుతూ మీతో నాకు పెద్ద సమస్య వచ్చిపడిందని ఛలోక్తి విసురుతూ మీ ఆటోగ్రాఫ్ నేనుకూడా తీసుకోవాల్సిందే అంటూ చమత్కరించారు. వచ్చేనెలలో జోబైడెన్, జిల్‌బైడెన్ దంపతుల ఆధ్వర్యంలో అమెరికా శ్వేత సౌధంలో ప్రధానిమోడీకి అధికారిక విందును ఏర్పాటుచేసారు. దేశంలోప్రతి ఒక్కరు హాజరుకావాలని మిమ్మల్ని చూడాలని తపిస్తున్నారు. అంతమందికి తాను టికెట్లు ఏర్పాటుచేయలేను. సినిమాస్టార్లనుంచి బంధువులవరకూ ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొనాలని ఉవ్విళ్లూరుతున్నారు. మీరు బాగా పాపులర్‌నేత అయిపోయారు అంటూ అమెరికా అధ్యక్షుడు బైడెన్ మోడీని ప్రశంసించారు. ప్రధానిగారు మీరు ప్రతిఅంశంపైనా మీ ప్రభావంచూపించారు. క్వాడ్‌లో మనం చేస్తున్న కృషితోపాటు వాతావరణ మార్పులపైనా మార్పులు తెచ్చారు. ఇండోపసిఫిక్‌లో మీప్రభావం కనిపించింది. మీధోరణి, మీ విధానంలో ఒక విభిన్నశైలిఉంది అని బైడెన్ మోడీని ప్రశంసించారు. జపాన్ పర్యటనను ముగించుకున్న ప్రధానిమోడీ పపువా న్యూగునియా చేరుకున్నారు. అక్కడ ప్రధాని జేమ్స్ మరాపే ఎయిర్‌పోర్టులో స్వాగతం పలికారు. సాధారణంగా సూర్యాస్తమయం తర్వాత ఏ విదేశీ నేతకు అధికారిక స్వాగతం చెప్పరు. కానీ మోడీకి వాటన్నింటినీ పక్కనపెట్టి దేశప్రధాని వస్తున్నారు. పపువా న్యూగునియాలోనే ప్రధాని 14 దేశాల ప్రతినిధులతో జరిగే సదస్సులో పాల్గొంటారు. ఫోరమ్‌ఫర్ ఇండియ ఆపసిఫిక్ ఐలాండ్స్ కోఆపరేషన్(ఫిపిక్) సదస్సులో ప్రధాని కీలకప్రసంగంచేస్తారు. పోర్ట్ మోర్స్‌బీలో ఈ సదస్సు జరుగుతుంది. ఈ సదస్సు సందర్భంగానే 14 దేశాధినేతలు ఒకేచోట కలుసుకునే అవకాశం ఏర్పడుతోంది. ప్రధానిమోడీచేసే ప్రతి విదేశీపర్యటనలోనూ భారతీయ సంస్కృతిప్రతిబింబించేలా చూసుకుంటారు. హిరోషిమాలో మహాత్మాగాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించిన మోడీ పపువన్యూగునియాలో తిరుక్కురల్ అనే తమిళభాషను అక్కడి స్థానికభాష టాక్‌పిసిన్‌లో తర్జుమాచేసిన పుస్తకాన్ని ఆవిష్కరిస్తారు. ఇక మోడీ మంగళవారం పాల్గొనే సిడ్నీలోని పారామాట్టా సబర్బ్‌ను అధికారికంగానే ఆస్ట్రేలియ ప్రభుత్వం లిటిల్ ఇండియాగా నామకరణంచేసింది.

## ఎకరాకి రూ.18,254

≫ పాటు ఇతర రాష్ట్రాల్లో ఇలాంటి ప్రకృతి వైపరిత్యాలు సంబంవిభించినప్పుడు రైతు భీమా పథకం ద్వారా వారికి చేయూతనిస్తున్నాయన్నారు. కానీ తెలంగాణలో పంటల భీమా పథకం అమలు చేయకపోవడంతో రైతులు నష్టపోతున్నారన్నారు. దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో కూడా పంటల భీమా పథకం సమర్థవంతంగా అమలు జుగుతుందన్నారు. తెలంగాణలోని కొంత మంది రైతులు స్వయంగా భీమా పథకం కట్టుకోవడం ద్వారా నిలదొక్కుకుంటున్నారన్నారు. తెలంగాణ ప్రభుత్వం పంటల భీమా పథకం అమలు చేయాలన్నారు. రాష్ట్ర పరిపాలనపై దృష్టిపెట్టని కెసిఆర్ సలహాదారులకు రాష్ట్రాన్ని అప్పగించి, ఆయన మహారాష్ట్రలో బిఆర్ఎస్ బ్రాంచి పెట్టుకున్నారన్నారు. బిఆర్ఎస్‌లో ఎవరినైనా చేర్చుకోండి, కానీ తెలంగాణ పరిస్థితి ఏమిటలన్నారు. విద్యార్థులు పరిస్తితి ఏమిటి? టిఎస్‌పిఎస్‌సి పరిస్థితి ఏమిటి? దీని వదిలేసి తాను దేశ్ కి నేత అని చెప్పుకుంటునాన్నన్నారు. ఫెక్సీలపై వేస్తే దేశ్‌కి నేత అవ్వరన్నారు. బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తరువాత తెలంగాణలో రైతుల జీవనశైలి మారిపోయిందన్నారు. రైతులకు రూ.10వేల రూపాయల ఇస్తామని గొప్పలు చెప్పుకుంటున్నారన్నారు. రైతు బందు పేరుతో రూ.10వేల ఇస్తున్నారని, కానీ కేంద్ర ప్రభుత్వం ఒక్క ఎరువలు సబ్సిడీ మీదనే రైతులకు ఎకరానికి రూ.18,254 రూపాయలు ఇస్తున్నారు. కెసిఆర్ ఉచితంగా ఎరువులు ఇస్తామని చెప్పి ఎన్ని రోజులు అయిందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా కరోనా, యుక్రెయిన్ యుద్దం, ఆర్థిక మాధ్యాం కారణంగా యూరియా ధరలు విపరీతంగా పెరిగిపోయిందని, కానీ యూరియా ధరలు పెంచకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. దేశంలో కరోనా సమయం నుంచి ఇప్పటి వరకు 84 కోట్ల మంది ప్రజలకు ప్రతినెల ఐదు కేజీల చొప్పున ప్రతి వ్యక్తికి ఉచిత బియ్యం కేంద్రం అందిస్తుందనాను. కేజి రూ.33 రూపాయల చొప్పున కేంద్రం భరించి ఉచితంగా బియ్యం అందిస్తుందన్నారు. కానీ ప్రగతి భవన్‌లో కూర్చున ఇరాళ్ల వేస్తున్నారన్నారు. మీరు బుల్లెట్ ప్రూఫ్ బిల్డింగ్‌లో కూర్చుని రాళ్లేసే అవి మీపైనే పడతాయన్నాడు. బియ్యం కొనడం లేదని ఢిల్లీకి వచ్చి మంత్రులు ధర్నాలు చేశారన్నారు. జీ 20 సమావేశాలు దేశ వ్యాప్తంగా 250 సమావేశాల్లో ఇప్పటికే 100కుపైగా ముగిశాయి. నేను టూరిజం మంత్రిగా ప్రతి గ్రూప్ మీటింగ్‌లో పాల్గొంటున్నారు. 46 సెక్టార్లలో మీటింగ్‌లు ఉంటాయని, రేపటి నుంచి మూడు రోజులు పాటు టూరిజం సంబంధించి మూడో వర్కింగ్ గ్రూప్ మీటింగ్ శ్రీనగర్‌లో జరుగుతుందన్నారు. 34 సంవత్సరాల తరువాత అంర్జాతీయ సమావేశం శ్రీనగర్‌లో జరగడం మొదటి సారి అన్నారు. కశ్మీర్‌లో మీటింగ్ నా అధ్యక్షతన జరగడం ఎంతో సంతోషం అన్నారు.

## పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డితో కోదండరామ్ భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మే21:** ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డితో తెలంగాణ జన సమితి(టిజెఎస్) వ్యవస్థాపక అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరామ్ భేటీ అయ్యారు. ఆదివారం ఖమ్మంలో పొంగులేటి ఇంటికి వెళ్లిన కోదండరాం ఆయనతో భేటీ అయ్యారు. రాజకీయ అంశాలు,ప్రస్తుత పరిస్థితులపై చర్చించినట్లు తెలిసింది. టిఆర్ఎస్ నుంచి సస్పెండ్ అయిన పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఏ రాజకీయ పార్టీలో చేరుతారనేది స్పష్టం చేయకపోయినా అన్ని పార్టీలు ఆయనను తమ తమ పార్టీలో చేర్చుకోవడానికి ప్రయత్నాలు చేస్తున్నాయి. కర్ణాటకలో గెలుపుతో మంచి ఊపులో ఉన్న కాంగ్రెస్ పార్టీ, కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపిలు ఇప్పటికే పొంగులేటిని తమ పార్టీలో చేర్చుకోవడానికి మంతనాలు చేస్తున్నాయి. కాగా, పొంగులేటి కాంగ్రెస్‌లో చేరే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని పలువురు భావిస్తున్నారు.

## హైదరాబాద్‌కు మరో టెక్నాలజీ దిగ్గజం

### త్వరలో విఎక్స్‌ఐ గ్లోబల్ సొల్యూషన్ సెంటర్ ఏర్పాటు

#### 10వేల మందికి ఉద్యోగావకాశాలు: మంత్రి కెటిఆర్ వెల్లడి

**హైదరాబాద్ మే 21 ప్రభాతవార్త:** అంతర్జాతీయ సంస్థ తెలంగాణ ఎంట్రీ ఇచ్చింది. టెక్నాలజీ రంగంలోని వినియోగదారులకు వినూత్న సేవలందించడంలో దిగ్గజ సంస్థగా చెప్పుకునే బైన్ క్యాపిటల్‌కు చెందిన విఎక్స్ఐ గ్లోబల్ సొల్యుషన్ హైదరాబాద్‌లో అడుగుపెట్టింది. అమెరికా పర్యటనలో ఉన్న ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి కె.తారకరామారావుతో విఎక్స్ఐ గ్లోబల్ సొల్యుషన్స్ చీఫ్ హ్యూమన్ రిసోర్సెస్ ఆఫీసర్ ఎరికా బోగర్ కింగ్ హ్యూస్టర్లఒ సమావేశం అయ్యారు. తమ సంస్థకు చెందిన డెలవరీ సెంటర్‌ను హైదరాబాద్‌లో ఏర్పాటు చేస్తామని ప్రకటించారు.

తొమ్మిది సంవత్సరాల స్వల్పకాలంలో పెట్టుబడులకు గమ్యస్థానంగా తెలంగాణ ఎలా మారిందో ఎరికా బోగర్‌కింగ్‌కు మంత్రి కెటిఆర్ వివరించారు. ప్రగతిశీల విధానాలు, అద్భుతమైన మౌలిక సదుపాయాలు, నైపుణ్యం కల శ్రామిక శక్తి తెలంగాణలో ఉన్నందునే ఎన్నో జాతీయ అంతర్జాతీయ సంస్థలు రాష్ట్రంలో పెట్టుబడులు పెడుతున్నాయని, ముఖ్యమంత్రి కెసిఆర్ దార్శనికతతో తెలంగాణ అన్ని రంగాలలో అద్భుతమైన పురోగతిని సాధించిందన్నారు. గత యేడాది దేశ వ్యాప్తంగా ఐటి పరిశ్రమలో 4.50లక్షల ఉద్యోగాలు ఏర్పడితే అందులో 1.5లక్షల ఉద్యోగాలు హైదరాబాద్‌లోనే ఉన్న విషయాన్ని కెటిఆర్ ఎరికాతో ప్రస్తావించారు. డెలవరి సెంటర్ ఏర్పాటు చేయాలన్న విఎక్స్ఐ గ్లోబల్ సొల్యుషన్ నిర్ణయంతో టెక్ కంపెనీల గమ్యస్థానం హైదరాబాద్ అన్న సంగతి మరోసారి స్పష్టమైందన్నారు. హైదరాబాద్‌లో డైనమిక్ బిజినెస్ ఎకోసిస్టం కారణంగా తాము డెలవరి సెంటర్‌ను ఏర్పాటు చేస్తున్నామని విఎక్స్ఐ సొల్యుషన్ తెలిపింది. మొదటి సంవత్సరాల్లోనే ఐదువేల మందికి ఉద్యోగాలు కల్పిస్తామని ప్రకటించింది. హైదరాబాద్ అభివృద్ధిలో ఈ గ్లోబల్ సెంటర్ తన వంతు పాత్ర పోషిస్తుందన్నారు.

## 10 గ్రాములు 70 వేలా!

≫ అత్యధిక విలువలున్న కరెన్సీనోట్లరూపంలోనే భద్రపరుచుకుంటుంటారు. ఇపుడు సెప్టెంబరు 30వ తేదీకి మాత్రమే గడువు విధించడంతో వాటన్నింటినీ ముందు మార్పిడిచేసుకోవడం లేదా ఉన్న నోట్లతో విలువైన ఆస్తులు కొనుగోలుచేయడం ముమ్మరంచేసారు. అత్యధికంగా బంగారం కొనుగోలుకు మొగ్గు చూపిస్తున్నారు. దేశవ్యాప్తంగా హైదరాబాద్‌లో బంగారం ధరలు సుమారు 59వేలకు దరిదాపుల్లో ఉన్నాయి. ఈ నోట్లమార్పిడి విధానం అటు బ్యాంకులకు కొంత వెళుతుంటే మరికొంత బంగారం మార్కెట్‌వైపు మళ్లుతోంది. ఆపై వ్యాపారులు కూడా తాము దిగుమతిచేసుకునే బంగారానికి, ఆభరణాల తయారీ మార్కెట్‌లో వీటిని మార్పిడిచేసుకునే వెసులుబాటు ఉంటుంది. 2016లో ప్రవేశపెట్టిన ఈ రెండువేల నోట్లు ఆనాటి 500 కరెన్సీ, వెయ్యిరూపాయల నోట్ల రద్దుకు ప్రత్యామ్నాయంగా వచ్చాయి. అయితే లావాదేవీల పరంగా రెండువేల కరెన్సీనోట్లు వినియోగం తక్కువగానే ఉన్నట్లుగా ఆర్బీఐ గుర్తించింది. ఈ క్రమంలోనే ఈనోట్లను రద్దుచేసి ప్రత్యామ్నాయ చిన్న విలువలున్న కరెన్సీలు ప్రస్తుతం అమలులో ఉన్నందున వాటినే కొనసాగించేందుకు నిర్ణయించింది. పైకి క్లీన్ కరెన్సీ వ్యవస్థ అన్నట్లు చెపుతున్నా వాస్తవానికి నల్లధనం వెలికితీతకే ఈ చర్యలుచేపట్టిందని నిష్కర్షగా చెప్పవచ్చని ఆర్థికరంగ నిపుణులు పేర్కొంటున్నారు. ఈ నోట్ల మార్పిడి, డిపాజిట్ల వ్యవహారం తెరపైకి రావడంతో ఎక్కువగా ఇపుడు బంగారం కొనుగోలుకు ఆసక్తిచూపిస్తున్నారు. రానురాను తులం బంగారం 70వేలకువెళ్లినా ఆశ్చర్యం లేదన్నట్లుగా ఈ కొనుగోళ్లు ఉన్నాయి. మరికొందరు అయితే రియల్ ఎస్టేట్, ఈక్విటీ మార్కెట్లలో పెట్టుబడులకుఉపక్రమిస్తున్నట్లు సమాచారం. ఒకప్పుడు మోడీ ప్రభుత్వం ఆదాయపు పన్ను చెల్లింపులకోసం ప్రకటించిన హెచ్చరికలు, బినామీ చట్టానికి తెచ్చిన సవరణలు వంటి వాటితోపాటు ఇపుడు కొత్తగా ఆర్బీఐ పరంగా తీసుకువస్తున్న నోట్ల చెలామణి ఉపసంహారణలు కూడా ప్రత్యేకించి నల్లధనం వెలికితీతకేనని చెప్పనవసరంలేదు. సంపన్నుల ఇళ్లల్లో ఎక్కువగా అత్యధిక విలువలున్న కరెన్సీనోట్లతోనే భద్రపరుచుకుంటారన్నది జగమెరిగిన సత్యం. ఈకోణంనుంచి ఆలోచించే ఆర్థికశాఖ చేపట్టిన బహుళ కసరత్తుల్లోభాగంగానగదు చెలామణిలో కొరతలు లేకుండా ఆర్బీఐ ఈ చర్యలుచేపడుతోంది. దీనివల్ల లక్షలకోట్లవరకూ మూలుగుతున్న నల్లధనం ఒక్కసారిగా వ్యవస్థలోకి అందుబాటులోకి వస్తుంది. బ్యాంకుల్లో డిపాజిట్లు కూడా పెరిగే ఛాన్స్ ఉంటుంది. వ్యవస్థలో నగదు చెలామణి కొరతలేకుండా ఉండేందుకు ఇదొక మంచి కార్యాచరణగానే ఆర్థికరంగ నిపుణులు చెపుతు న్నారు. అయితే సోషల్‌మీడియాలో ఈ మార్పిడిపై పలు రకాలుగా రావడంతో ఎస్‌బిఐ స్పందిం చింది. రెండువేల నోట్లను ఒకరోజు 20వేలకు మించకుండా డిపాజిట్‌చేసుకోవచ్చు. ఎలాంటి రిక్విజిషన్ ఫారాలు, ఆధార్ వంటి గుర్తింపుకార్డులు కూడా అవసరం లేదు. బ్యాంకర్లు కూడా వీటిపై విస్తృత ప్రచారంచేయాల్సిన అవసరం ఎంతో ఉంది. ఎస్‌బిఐ ఈదిశగా ముందు అవగాహన పెంచే కార్యక్రమం చేపట్టడంవల్ల కస్టమర్లలో కొంతమేర ఆందోళన తగ్గింది. నోట్ల చెలామణి కూడా చేసుకోవచ్చు. అయితే అది సెప్టెంబరు 30వరకే అమలులో ఉంటుంది. ఆ తర్వాత ఇక 2000 నోట్లు మార్కెట్‌లో ఎక్కడా కనిపించవు. ఇపుడు కరెన్సీ నోట్ల ఉపసంహారణ వల్ల చెలామణి ఉన్న నోట్లలో 89శాతం కరెన్సీ చివరిదశకు వస్తోంది. 2016 నుంచి ఇప్పటివరకూ నాలుగైదేళ్లపాటు మాత్రమే ఈనోట్లు చెలామణి అయ్యాయి. కరెన్సీ నోట్ల చెలామణి 2018 మార్చి 31 నాటికి 6.73 లక్షలుంటే 2023 మార్చి 31 నాటికి 3.62 లక్షలకు తగ్గిపోయింది. అంటే ఈ అత్యధిక విలువలున్న నోట్లను రోజువారి కార్యకలాపాల్లో అత్యంత తక్కువగా మాత్రమే వినియోగిస్తున్నట్లు స్పష్టం అవుతోంది. ఏది ఏమైనా రెండువేల నోట్ల రూపంలో భద్రపరుచుకున్న మొత్తాలన్నీ ఇపుడు ఆర్బీఐ పుణ్యమా అని బ్యాంకర్లకు డిపాజిట్ల రూపంలో కూడా పెరుగుతాయి. అంతేకాకుండా చిన్న విలువలున్న నోట్లకు ఇపుడు భారీ డిమాండ్ ఏర్పడింది. రెండువేల నోట్లస్థానంలో అంతేమొత్తం విలువలున్న చిన్న విలువలనోట్లు ఇపుడు బ్యాంకులు సిద్ధంచేసుకోవాలి. వాటిపై ఆంక్షలు విధిస్తూ బ్యాంకులు తమ డిపాజిట్లు పెంచుకునేందుకు ఈ చిన్నవిలువల నోట్లకు కృత్రిమ కొరతను సృష్టించినా ఆశ్చర్యపోనవసరం లేదని కరెన్సీ మార్కెట్‌నిపుణులు అంచనావేస్తున్నారు.

## నేటి విచారణకు రాలేనన్న అవినాష్

≫ తరువాత 19వ తేదీన మరోసారి రావాలని సిబిఐ కోరగా తన తల్లి అనారోగ్యం పాలవడంతో గైర్హాజర్ అయ్యారు. దీం తో ఈ నెల 22వ తేదీన విచారణకు రావాలని మరోసారి సిబిఐ కోరగా తన తల్లి ఇంకా ఆసుపత్రిలోనే వున్నందున రాలేక పోతున్నానని తెలి పారు. కాగా అవినాష్ రెడ్డి లేఖపై సిబిఐ ఎలా స్పందిస్తుందనేది చూడాల్సి వుంది.



రాజీవ్‌గాంధీ వర్ధంతి సందర్భంగా న్యూఢిల్లీలోని 'వీర్‌భూమి' వద్ద నివాళులర్పిస్తున్న సోనియా గాంధీ, ప్రియాంక, రాహుల్

## వారం - వర్జ్యం

**22-5-2023 సోమవారం**
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
జ్యేష్ఠ మాసం, శుక్ల పక్షం, కార్తె కృత్తిక
తదియ రా.09-50; మృగశిర ఉ.09-42
వర్జ్యం 06-44 ల 08-27
రా.కా.ఉ.7-30 - 9-00 వ
యమగండం ఉ.10-30 ల 12-00 వ
దుర్ముహూర్తం మ.12-24 ల 1-12;
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** మానసిక ప్రశాంతత లభిస్తుంది. వృథా ఖర్చులను నియంత్రిస్తారు.

**వృషభం:** ముఖ్యమైన పనుల్లో ప్రతికూలత లుంటాయి. ఆర్థిక ఇబ్బందులు.

**మిథునం:** భోజన సౌఖ్యం. ఆరోగ్య సమస్యలు తీరి ఊరట లభిస్తుంది.

**కర్కాటకం:** వాహన ప్రాప్తి. వ్యాపారులకు లాభాలుంటాయి. ఉద్యోగులకు పదోన్నతి.

**సింహం:** గృహ సౌఖ్యం. శారీరక, మానసిక వత్తిడికి లోనవుతారు.

**కన్య:** విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. కుటుంబ సమస్యలు తీరుతాయి.

**తుల:** శుభ కార్యాలకు హాజరవుతారు. విద్యార్థులకు పరీక్షల్లో విజయం లభిస్తుంది.

**వృశ్చికం:** శారీరక శ్రమ చేయాల్సి వస్తుంది. కుటుంబంలో ప్రశాంతత ఏర్పడుతుంది.

**ధనుస్సు:** ఉద్యోగాభివృద్ధి సంతృప్తికరం. వృద్ధుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహిస్తారు.

**మకరం:** భాగస్వామ్య వ్యాపారులకు బాగుంటుంది. ఉద్యోగులకు పనివత్తిడి.

**కుంభం:** ఉత్సాహంగా గడుస్తుంది. కుటుంబంలో ఐకమత్యం ఏర్పడుతుంది.

**మీనం:** ఉద్యోగులకు పై అధికారుల వత్తిడి ఉంటుంది. వ్యాపారులకు పోటీ అధికం.

-పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## తెలంగాణలో మూడు రోజుల పాటు వర్షాలు

**హైదరాబాద్, మే 21, ప్రభాతవార్త:** తెలంగాణలోని కొన్ని ప్రాంతాల్లో మూడు రోజుల పాటు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించింది. ఇదే సమయంలో ఈదురు గాలులు వీస్తాయని, పిడుగులు సైతం పడే అవకాశం ఉందని స్పష్టం చేసింది. పశ్చిమ బీహార్ నుండి ఉత్తర తెలంగాణ వరకూ చత్తీస్‌గఢ్ మీదుగా అల్పపీడన ద్రోణి కొనసాగుతోందని తెలిపింది. ఈ ద్రోణి ప్రభావంతో మూడు రోజులు అక్కడక్కడ పిడుగులు, ఉరుములతో కూడిన తేలిక పాటి నుండి ఒక మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉందని వివరించింది.

### SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:21/05/23

DAY - SINGAM SERIES Dr No:187
1st Prize Rs.100000/- 972381
2nd Prize Rs.7000/- 32896
3rd Prize Rs.3500/-
09867 37444 57731 62837 78688
83896 86525 89952 95894 98576
4th Prize Rs.200/-
1551 2137 2745 5257 7671 8007 8185
9394 9671 9850
5th Prize Rs.100/-
0657 2223 2545 3625 4040 5145 5391
6094 6743 7306
6th Prize Rs.50/-
0181 1603 3303 5022 5972 7387 8951
0211 1724 3442 5113 6108 7433 9129
0383 1758 3463 5247 6155 7458 9188
0426 1936 3725 5316 6156 7463 9235
0726 1947 3740 5331 6387 7470 9247
0744 2047 3802 5343 6473 7545 9531
0782 2090 3925 5384 6517 7996 9602
0803 2155 4004 5421 6526 8064 9638
0852 2163 4304 5486 6748 8085 9708
0909 2495 4486 5525 6842 8141 9936
0927 2556 4618 5643 6857 8365
1035 2796 4709 5698 6973 8562
1332 2858 4844 5783 7001 8596
1379 3052 4946 5931 7196 8899
1446 3060 4987 5948 7206 8913

DAY - KUIL SERIES Dr No:187
1st Prize Rs.100000/- 897573
2nd Prize Rs.7000/- 35293
3rd Prize Rs.3500/-
16616 36204 45222 62359 62518
73477 74037 86040 95072 95662
4th Prize Rs.200/-
3163 4174 4322 5171 6726 7079 7485
8150 9218 9250
5th Prize Rs.100/-
2059 2442 3256 6383 6781 6836 7036
7481 9287 9301
6th Prize Rs.50/-
0267 1663 3192 4251 6226 7585 9008
0270 2014 3243 4349 6312 7661 9139
0535 2025 3315 4351 6542 7669 9256
0669 2182 3375 4433 6741 7710 9283
0793 2187 3386 4481 6742 7934 9557
0973 2279 3438 4740 6752 7991 9576
1111 2446 3471 4768 6978 8242 9628
1184 2465 3609 5011 7001 8287 9766
1230 2534 3635 5105 7074 8647 9859
1240 2736 3665 5285 7304 8699 9880
1292 2829 3673 5346 7333 8763
1428 2851 3839 5431 7338 8863
1438 3017 3968 5844 7401 8891
1624 3026 3971 6091 7432 8944
1628 3049 3983 6176 7448 8969

### ROSA DEAR SILVER SUNDAY
DrawDate on:21/05/23

DAY - ROSA SERIES Dr No:187
1st Prize Rs.100000/- 528685
2nd Prize Rs.7000/- 28866
3rd Prize Rs.3500/-
09300 09892 35939 37871 76470
82906 86699 87254 90537 98222
4th Prize Rs.200/-
1387 4961 5340 5552 6127 7548 7694
8024 9802 9829
5th Prize Rs.100/-
0455 2642 3571 3619 3789 3856 4824
4830 4928 7771
6th Prize Rs.50/-
0230 0992 2854 4510 5911 7362 9402
0250 1175 2877 4529 6360 7414 9430
0287 1227 3178 4538 6473 7425 9449
0290 1239 3195 4656 6527 7948 9616
0301 1373 3226 4787 6537 8076 9625
0405 1461 3474 5037 6649 8235 9691
0431 1471 3511 5098 6661 8313 9767
0506 1480 3645 5188 6901 8398 9855
0605 1711 3706 5290 7000 8605 9947
0650 1776 3743 5311 7001 8632 9965
0662 1797 3837 5323 7104 8639
0794 1833 3912 5505 7126 8983
0809 2123 4164 5627 7140 8993
0931 2460 4396 5645 7158 9102
0953 2501 4401 5687 7246 9199

DAY - DEAR SERIES Dr No:187
1st Prize Rs.100000/- 177926
2nd Prize Rs.7000/- 66117
3rd Prize Rs.3500/-
05157 19064 35290 59066 59068
59623 87598 93689 95196 99557
4th Prize Rs.200/-
0126 2214 4698 5740 5860 7388 7923
8766 9278 9819
5th Prize Rs.100/-
0228 0375 2912 2983 3670 7538 7558
7804 9188 9203
6th Prize Rs.50/-
0131 1459 2645 3972 5020 6862 8498
0186 1553 2693 4109 5254 7055 8572
0330 1745 2975 4277 5303 7237 8751
0414 1775 3162 4324 5324 7261 8945
0499 1929 3206 4329 5377 7380 9156
0658 2032 3308 4379 5415 7420 9368
0710 2062 3365 4487 5632 7470 9408
0738 2121 3468 4560 5686 7542 9737
0780 2338 3583 4568 5855 7607 9788
0860 2395 3609 4588 5892 7623 9893
0898 2415 3652 4643 5962 7653
1154 2435 3764 4746 5968 7702
1286 2439 3890 4782 6119 8001
1308 2512 3940 4854 6363 8236
1345 2640 3961 4913 6584 8319

### THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:21/05/23

DAY - THANGAM SERIES Dr No:187
1st Prize Rs.100000/- 313797
2nd Prize Rs.7000/- 11231
3rd Prize Rs.3500/-
12856 26849 37106 41350 61619
64845 74264 75336 84694 92302
4th Prize Rs.200/-
1225 2321 4063 4168 5057 5514 5652
9329 9332 9749
5th Prize Rs.100/-
1341 3038 4169 4408 4652 5351 6407
6654 6751 7428
6th Prize Rs.50/-
0114 1458 2563 3927 6135 8114 9351
0156 1630 2573 4260 6236 8139 9368
0259 1712 2678 4355 6544 8203 9432
0630 1854 2797 4453 6812 8343 9456
0677 1865 2892 4476 6966 8356 9526
0739 1951 3026 4630 6971 8388 9683
0790 1996 3210 4826 6982 8459 9748
0866 2044 3235 4943 7492 8521 9950
0928 2088 3267 5083 7539 8580 9957
0973 2314 3446 5208 7652 8609 9992
0986 2330 3547 5292 7702 8646
0988 2414 3639 5451 7788 8791
1075 2501 3667 5557 7880 9177
1216 2507 3879 5585 7900 9180
1242 2544 3881 5759 7933 9267

DAY - VAIRAM SERIES Dr No:46
1st Prize Rs.50000/- 827364
2nd Prize Rs.7000/- 71857
3rd Prize Rs.3500/-
20460 24022 41690 43089 44794
45968 71667 87253 87418 93596
4th Prize Rs.200/-
1270 1613 2105 3513 3901 4255 4893
5212 5272 7657
5th Prize Rs.100/-
0736 2052 4477 5551 5701 7539 8199
8636 8732 8924
6th Prize Rs.50/-
0032 1427 2933 5127 6118 7618 9011
0221 1453 2942 5151 6152 7673 9063
0467 1472 3429 5170 6323 7699 9120
0473 1819 3463 5201 6503 7717 9130
0544 1889 3643 5230 6615 7838 9171
0583 1939 3786 5249 6661 7896 9279
0851 1976 3876 5454 6724 8004 9443
0871 2065 3972 5486 6743 8078 9617
0883 2114 4013 5669 6903 8205 9751
0915 2211 4118 5765 6916 8536 9997
0990 2246 4356 5800 7015 8771
1135 2380 4387 5819 7362 8835
1142 2404 4714 5936 7433 8886
1358 2791 4961 6004 7496 8901
1423 2813 5007 6023 7570 8925

### NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:21/05/23

DAY - NALLANERAM SERIES Dr No:187
1st Prize Rs.50000/- 689285
2nd Prize Rs.7000/- 58207
3rd Prize Rs.3500/-
03990 04090 11224 14148 22242
22691 23614 70118 93676 94309
4th Prize Rs.200/-
0107 0563 1059 1452 4870 5968 7375
8727 8833 9112
5th Prize Rs.100/-
0088 2473 2923 3994 4132 5830 5883
7535 8343 9494
6th Prize Rs.50/-
0082 1316 2948 4502 6094 7300 8779
0104 1384 2993 4843 6154 7320 8831
0204 1445 3117 4903 6237 7322 8949
0301 1472 3182 4924 6279 7355 9020
0338 1814 3428 5055 6415 7625 9035
0373 1887 3443 5344 6500 7693 9417
0483 1979 3641 5366 6627 7964 9444
0486 2114 3646 5497 6712 8057 9866
0534 2123 3718 5523 6810 8133 9890
0592 2340 3739 5602 6961 8215 9892
0702 2523 3755 5664 7065 8401
0788 2575 3916 5695 7082 8415
0880 2748 4011 5861 7225 8427
1104 2788 4089 5870 7234 8614
1278 2935 4348 5981 7261 8656

DAY - MANI SERIES Dr No:46
1st Prize Rs.50000/- 439309
2nd Prize Rs.7000/- 75668
3rd Prize Rs.3500/-
35654 35949 38343 43321 44324
50268 65110 70649 93338 94024
4th Prize Rs.200/-
0218 1401 4534 4711 5646 6240 6319
7289 8638 9688
5th Prize Rs.100/-
1555 2175 3310 4403 5725 6668 8490
9575 9679 9712
6th Prize Rs.50/-
0022 2239 3370 4320 5799 7320 8636
0042 2313 3437 4450 5847 7448 8807
0150 2372 3579 4588 5945 7650 9025
0226 2410 3607 4604 6001 7763 9029
0436 2431 3663 4813 6104 7851 9322
0740 2474 3806 5009 6114 7976 9346
0805 2508 3885 5171 6182 7977 9626
0850 2559 3930 5179 6220 8112 9668
1440 2611 3951 5205 6258 8204 9941
1577 2715 3960 5320 6359 8232 9974
1694 2942 4010 5384 6427 8319
1710 2991 4056 5443 6496 8396
1861 3048 4141 5533 6828 8480
2087 3143 4145 5705 6984 8494
2139 3189 4249 5772 7091 8575

### KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:21/05/23

DAY - KUMARAN SERIES Dr No:187
1st Prize Rs.50000/- 245744
2nd Prize Rs.7000/- 28903
3rd Prize Rs.3500/-
09862 30860 30898 33897 38660
44691 48028 52047 53257 58223
4th Prize Rs.200/-
1142 2388 3246 4607 4638 4817 4992
5286 7031 9083
5th Prize Rs.100/-
0377 0658 0964 2282 3418 3498 4116
4485 6475 7952
6th Prize Rs.50/-
0191 1556 3103 4743 6085 7061 8818
0199 1621 3108 5349 6164 7077 8884
0339 1656 3143 5395 6215 7170 9017
0356 1997 3191 5464 6220 7258 9073
0584 2070 3548 5474 6271 7335 9299
0794 2091 3647 5494 6486 7410 9368
1001 2239 3676 5549 6487 7650 9575
1016 2311 3922 5567 6520 7756 9690
1068 2506 3941 5603 6528 8158 9824
1084 2546 3995 5678 6608 8336 9948
1196 2553 4036 5681 6662 8460
1229 2922 4383 5743 6727 8463
1342 2937 4573 5794 6752 8515
1347 3052 4622 5987 6795 8564
1406 3092 4681 6038 6896 8578

DAY - VISHNU SERIES Dr No:187
1st Prize Rs.50000/- 147120
2nd Prize Rs.7000/- 64435
3rd Prize Rs.3500/-
07595 08379 16868 28610 34946
50907 54876 72505 95987 97585
4th Prize Rs.200/-
0170 0375 0775 1249 1505 3535 4951
7265 8867 9474
5th Prize Rs.100/-
0673 1908 1987 5117 5424 7292 8508
8530 9046 9262
6th Prize Rs.50/-
0022 1366 3152 4506 5902 7325 8702
0041 1411 3188 4585 5913 7460 8799
0254 1431 3209 4841 6033 7483 8805
0295 1602 3253 5047 6189 7628 8969
0318 1832 3339 5171 6384 7757 9003
0418 1919 3425 5217 6392 7904 9084
0475 2149 3517 5236 6429 7969 9108
0513 2534 3588 5318 6596 7977 9375
0550 2596 3593 5482 6760 7985 9685
0734 2597 3688 5588 6787 8179 9761
0773 2604 3708 5669 6800 8186
0849 2671 3887 5747 6827 8272
0874 2711 4181 5817 7097 8466
1034 2863 4285 5861 7171 8540
1126 3090 4295 5871 7244 8637

### SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:21/05/23

SWARNALAXMI SERIES Dr No:187
1st Prize Rs.50000/- 281321
2nd Prize Rs.7000/- 79678
3rd Prize Rs.3500/-
13600 24725 35605 46412 57342
57510 68321 79207 81534 92420
4th Prize Rs.200/-
0324 1074 1491 1945 2015 3064 5478
5971 6092 6316
5th Prize Rs.100/-
0447 0795 1820 2631 3503 5770 6043
6840 7610 8589
6th Prize Rs.50/-
0032 1302 3020 4297 5623 7512 8902
0179 1319 3058 4588 5656 7644 8909
0271 1326 3130 4614 5688 7957 9124
0281 1351 3229 4674 5842 7983 9138
0510 1446 3526 4780 5942 8116 9162
0535 1561 3712 4909 6033 8127 9213
0729 1683 3757 4935 6144 8166 9508
0909 1869 3777 5022 6554 8326 9590
0932 2097 3784 5100 6790 8356 9634
0972 2174 3808 5340 6830 8484 9868
0974 2371 3917 5361 6913 8561
1006 2384 4060 5398 7106 8620
1085 2419 4063 5553 7124 8711
1107 2778 4116 5584 7444 8719
1208 2811 4237 5619 7498 8747

DAY - LION SERIES Dr No:46
1st Prize Rs.50000/- 523547
2nd Prize Rs.7000/- 67635
3rd Prize Rs.3500/-
12562 23136 23837 34617 45727
56763 67844 78634 89500 91266
4th Prize Rs.200/-
0516 0897 1120 2830 3814 5149 5659
6652 7524 9068
5th Prize Rs.100/-
0054 0577 0686 2081 2283 3628 4377
5086 6069 6766
6th Prize Rs.50/-
0080 1662 2925 4446 5744 7240 9329
0251 1747 2928 4522 5941 7282 9391
0275 1833 3092 4606 5995 7375 9511
0337 2114 3367 4630 6241 7624 9562
0367 2186 3454 4761 6503 7695 9629
0444 2252 3614 4782 6532 8012 9655
0454 2354 3750 4841 6649 8159 9720
0802 2538 3918 4887 6660 8180 9823
1176 2555 3943 4980 6702 8309 9882
1286 2578 3946 4997 6719 8348 9963
1321 2660 4031 5375 6780 8609
1511 2690 4046 5539 6884 8697
1514 2701 4118 5563 6897 8782
1561 2796 4126 5663 7040 8855
1609 2896 4365 5693 7215 8876

# హైదరాబాద్‌లో ఆదిమానవుని ఆనవాళ్లు

## జూబ్లీహిల్స్‌లో తాబేలు గుండు కింద కనిపించిన ఆధారాలు



**హైదరాబాద్, మే 21, ప్రభాత వార్త:** సహజసిద్దంగా ఏర్పడిన అలనాటి అద్భుత శిలాసౌందర్యానికి హైదరాబాద్ పెట్టింది పేరు. నగరంలోని చారిత్రక శిలలకు ఒక్కోదానికి ఒక్కో పేరుటుంది. వాటిని కాపాడుకునేందుకు గత దశాబ్దాలుగా కొందరు కృషి చేస్తున్నారు. అందులో భాగంగానే చరిత్రకారులు శివనాగిరెడ్డి, హరగోపాల్ ఆదివారం జూబ్లీహిల్స్ ప్రాంతంలోని తాబేలుగుండు ప్రాంతంలో పరిశీలిస్తుండగా రాతియుగపునాటి ఆనవాళ్లు బయటపడ్డాయి. సంపన్నుల ఆవాసాలకు నెలవైన హైదరాబాద్ జూబ్లీహిల్స్ ప్రాంతంలోని బిఎన్ఆర్ హిల్స్‌లో గల తాబేలుగుండు ప్రాంతాన్ని పరిశీలిస్తున్న పురావస్తు శాఖాధికారులకు అక్కడ అనుకోకుండా ఆదిమానవుల కాలంనాటి పనిముట్లు దొరికాయి. ఈతాబేలు గుండు అనేది దాదాపు 20మంది ఆదిమానవులకు తాత్కాలిక ఆవాసంగా ఉపయోగపడి ఉండవచ్చునని చరిత్రకారులు భావిస్తున్నారు. తాబేలు గుండు కింద దొరికిన రాతి గొడ్డళ్లు పాతరాతియుగపు గొడ్డళ్లకంటే ఆధునికంగా ఉన్నాయన్నారు. వీటిలో పెద్దది 12 సెంటీమీటర్ల పొడవు, 7.2 సెంటీమీటర్ల వెడల్పు ఉందని పేర్కొన్నారు. చూడటానికి సాధారణ రాళ్లలాగే కనిపిస్తున్న ఈశిలాయుధాలు కొత్తరాతి యుగాల నాటివని కొత్తరాతియుగపు మానవుల సాంకేతిక నైపుణ్యానికి ఇవి అద్దం పడుతున్నాయన్నారు. ఆదిమానవులు ఆహార సేకరణలో భాగంగా వీటిని గొడ్డళ్లుగా ఉపయోగించి ఉంటారని భావిస్తున్నారు. తాజాగా బయటపడ్డ రాతి ఆయుధాల ఆధారంగా హైదరాబాద్ మహానగరంలో మరిన్ని పరిశోధనలు జరగాల్సి ఉంటుందని పురావస్తు శాఖ అధికారులు పేర్కొంటున్నారు.

# అన్ని దేశాలు మానవ విలువలు పరిరక్షించాలి

## ప్రాదేశిక సమగ్రతను గౌరవించాల్సిందే

## అంతర్జాతీయ చట్టాలు, న్యాయసూత్రాలే ప్రామాణికం

## జి-7 సదస్సులో ప్రధాని మోడీ

**హీరోషిమా, మే 21:** ఉక్రెయిన్‌లోప్రస్తుతం నెలకొన్న పరిస్థితి మానవత్వ సమస్య అని రాజకీయాలు, ఆర్థికవ్యవస్థలతో సంబంధం లేదని ప్రధాని నరేంద్రమోడీ అభిప్రాయపడ్డారు. జి7 కూటమి సదస్సులో ప్రధాన ఇమాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కూడా అంతర్జాతీయ చట్టాలను, అన్నిదేశాల సార్వభౌమతత్వం, ప్రాదేశిక సమగ్రతను గౌరవించాలనిసూచించారు. హీరోషిమాలో ఆదివారం జరిగిన సదస్సులో మాట్లాడుతూ సరిహద్దుల్లో యధాతథ స్థితిని మార్చివేసేందుకు ఏకపక్షంగా మార్పులు చేయడం ఏదేసానికి మంచిది కాదన్నారు. ఈ వివాదాలను సంప్రదింపులు, చర్చలద్వారానే పరిష్కరించుకోవాల్సి ఉంటుందని అన్నారు. ఉక్రెయిన్‌యుద్ధంపై మాట్లాడరతూ భారత్ తనకు సాధ్యమైనంతగా కృషిచేస్తుందని, ఈ వివాదాన్ని పరిష్కరించాలనే లక్ష్యంతో ఉన్నట్లు మోడీ వెల్లడించారు. ఉక్రెయిన్‌కు ప్రపంచనేతల సహకారం అవసరమని జెలెన్‌స్కీ ఈ సదస్సులో ప్రసంగించారు. రష్యా దండయాత్రను అరికట్టడంలో తమ దేశం శక్తివంచనలేకుండా పోరాడుతోందని, ఇందుకు ప్రపంచ దేశాల సహకారం కూడా ఎంతో అవసరమని అభ్యర్థించారు. మూడురోజుల జి7 సదస్సులో ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్ర అంశమే ప్రధానంగా ప్రస్తావనకు వచ్చింది. ప్రధాని తన ప్రసంగంలో గౌతమ బుద్ధుడిని కూడా ప్రస్తావించారు. శతృత్వాన్ని కేవలం సుహృద్భావంతోనే జయించగలమని ఇదే స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ముందుకువెళ్లాలని సూచించారు. ఉక్రెయిన్‌లో యుద్ధవాతావరణం నేటిపరిస్థితులు రాజకీయంగానో, ఆర్థికపరమైన చిక్కులకో ముడిపడిలేవని, మానవత్వం సమస్య అని అన్నారు. మానవ విలువలను పరిరక్షించాల్సిన అవసరం ఎంతో ఉందని తెలిపారు. ముందునుంచీ భారత్ సంప్రదింపులు, దౌత్యరాయబారాలతోనే సమస్య పరిష్కారం అవుతుందని, సాధ్యమైనంతవరకూ భారత్ పరంగా ఎంతచేయగలుగుతుందో అంతవరకూ కృషిచేస్తుందని తెలిపారు. అన్నిదేశాలుకూడా ఐక్యరాజ్యసమితి చట్టాలను, అంతర్జాతీయ న్యాయసూత్రాలను గౌరవించాలని, అన్నిదేశాల ప్రాదేశిక సరిహద్దు, సార్వభౌమత్వాలను కూడా గౌరవించాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. చైనా ఇటీవలే తూర్పు లడక్‌లోచొరబాట్లు, రష్యా ఉక్రెయిన్‌పై దండయాత్ర అంశాలను పరిగణనలోనికి తీసుకునే మోడీ ఈ వ్యాఖ్యలుచేసినట్లు తెలుస్తోంది. ఏసమస్య అయినా సరే భారత్ శాంతియుత మార్గంలోనే పరిష్కరించుకోవాలన్న సూత్రంతో నడుస్తుందని, చట్టప్రకారం ఒక పరిష్కారం ఉంటే వెంటనే ఆమోదయోగ్యం అవుతుందన్నారు. ఇదే స్ఫూర్తితో బంగ్లాదేశ్‌తో ఉన్న భూసరిహద్దు, జలవనరుల సరిహద్దులనుపరిష్కరించుకోగలిగిందన్నారు. ఆహారం, ఇంధనం, ఎరువుల సంక్షోభం ఎక్కువగా అభివృద్ధిచెందిన దేశాల్లో కొనసాగుతోందన్నారు. ప్రపంచ శాంతి సుస్థిరత, సామరస్య వాతావరణం నేటి అజెండాలో కీలకంఅని మోడీ పేర్కొన్నారు. ఎక్కడ ఉద్రిక్తతలు చెలరేగినా చిన్నదేశాలు, అభివృద్ధిచెందుతున్న దేశాలకు విఘాతం కలుగుతుందని మోడీ హెచ్చరించారు. భారత్‌లోను, జపాన్‌లోకూడా గౌతమ బుద్ధుని ప్రభోదాలను వేల ఏళ్లనుంచి ఆచరించడం జరుగుతోందని, ప్రస్తుత ఆధునిక యుగంలో కూడా బుద్ధుని ప్రభోదాలనుంచి నేర్చుకోవాలని అభిలషించడంలో తప్పులేదన్నారు. జి7 దేశాల్లో అమెరికా, ఫ్రాన్స్, యుకె, ఇటలీ, జర్మనీ, కెనడా, జపాన్ దేశాలున్నాయి. భారత్ మరో ఏడు దేశాలను ఈ సదస్సుకు ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొనాలని జపాన్ ఆహ్వానించడంతో భారత్ హాజరయింది.



# తెలంగాణ బాట పట్టిన అంతర్జాతీయ సంస్థలు

## ● అమెరికా పర్యటనలో హ్యూస్టన్‌లో పలు కంపెనీల ప్రతినిధులతో మంత్రి కెటిఆర్ సమావేశం

**హైదరాబాద్, మే 21, ప్రభాతవార్త:** అమెరికా పర్యటనలో భాగంగా హ్యూస్టర్‌లో పలు కంపెనీలతో మంత్రి కె.తారకరామారావు సమావేశం అయ్యారు. తెలంగాణ లోని పెట్టుబడులకు అనుకూల వాతావరణంతో పాటు ప్రభుత్వ ప్రగతిశీల విధానాలను అయా కంపెనీ యజమాన్యాలకు వివరించారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ సంస్థలు ఎన్నో తెలంగాణ బాట పట్టాయన్నారు. రాష్ట్రాభివృద్ధిలో తమతో కలిసి నడవాలని ఆహ్వానించారు. ఆయా కంపెనీలు తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తిని వ్యక్తం చేశాయి.

### మాండీ హెూల్డింగ్స్..

మాండి హెూల్డింగ్స్ వ్యవస్థాపకుడు, ఛైర్మన్, సిఈఓ ప్రసాద్ గుండ మొగుల నేతృత్వంలోని ఓ ప్రతినిధి బృందం హ్యూస్టర్‌లో మంత్రి కెటిఆర్‌ను కలిసింది. తెలంగాణాలో టెక్నాలజీ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ ఏర్పాటు చేసేందుకు సంసిద్దత వ్యక్తం చేసింది. ఈ సెంటర్‌తో రెండు వేల మందికి ఉపాధి అవకాశాలు వస్తాయని కంపెనీ తెలిపింది

### స్టోరబుల్..

తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటికే గ్లోబల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను కలిగి ఉన్న స్టోరబుల్ కంపెనీ మరిన్ని విస్తరణ ప్రణాళికలను మంత్రి కెటిఆర్‌తో సమావేశం అనంతరం ప్రకటించింది. స్టోరబుల్ కంపెనీకి చెందిన జోనాథన్ లూయిస్, నీల్ వర్మల నేతృత్వంలో మంత్రి కెటిఆర్ కలిసింది. అమెరికా, కెనడా, ఆస్ట్రేలియా, యూరఫ్‌లో 41000 స్టోరేజ్ సేవలను అందిస్తున్న ఈ టెక్ దిగ్గజం హైదరాబాద్‌లో 100 మంది సాఫ్ట్‌వేర్ డెవలపర్లను నియమ్నించుకోనుంది. ఆ తరువాత రీసెర్చ్ డెవలప్‌మెంట్ కోసం మరికొంత మంది నిపుణులను నియమించుకుంటామని తెలిపింది. తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్‌తో పాటు స్థానిక విద్యా సంస్థలతో కలిసి పనిచేస్తామని తెలిపింది.

### రైట్ కంపెనీ..

రైట్ సాఫ్ట్‌వేర్ కంపెనీ ప్రతినిధులు సైతం మంత్రి కెటిఆర్‌ను కలిసారు. హైదరాబాద్‌లో త్వరలో జరిగే డెవలప్‌మెంట్ సెంటర్ ప్రారంభోత్సవానికి మంత్రి కెటిఆర్‌ను కంపెనీ ప్రతినిధి బృందం ఆహ్వానించింది. ఈ కొత్త డెవలప్‌మెంట్ సెంటర్‌తో 500 మందికి ఉద్యోగ అవ కాశాలు లభించడంతో పాటు రాష్ట్రంలో పలు విద్యా సంస్థలతో కంపెనీకి భాగస్వామ్యం ఏర్పడుతుందని తెలిపారు. తమ విస్తరణలో భాగంగా వరంగల్‌లో డెవలప్ మెంట్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తామని ప్రకటించింది.

### చార్లెస్ స్క్వాబ్ కార్పోరేషన్

బ్యాంకింగ్, కమర్షియల్ బ్యాకింగ్, ఇన్వెస్‌మెంట్ రంగాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తున్న చార్లెస్ స్క్వాబ్ కార్పోరేషన్ ప్రతినిధి బృందం హ్యూస్టర్‌లో మంత్రి కెటిఆర్‌తో సమావేశం అయ్యారు. తెలంగాణలో ఉన్న అవకాశాలను మంత్రికి వారికి వివరించారు. పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలంటూ వారిని ఆహ్వానించారు.

### రేవ్ గేర్స్ తయారీ ప్లాంట్ ఏర్పాటుకు ఆసక్తి

టెక్సాస్‌కు చెందిన రేవ్ గేర్స్‌కు చెందిన యాజమాన్య బృందం హ్యూస్టన్‌లో మంత్రి కెటిఆర్‌తో సమావేశం అయ్యారు.
తెలంగాణలో ఉన్న పెట్టుబడులకు సంబంధించి అవకాశలను చర్చించింది. మంత్రి కెటిఆర్‌తో సమావేశం అనంతరం తెలంగాణలో తయారీ ప్లాంట్‌ను ఏర్పాటు చేసేందుకు రేవ్‌గేర్స్ ఆసక్తి చూపింది.

### టెక్‌జెన్స్ ప్రతినిధి బృందంతో సమావేశం

డిజిటల్ సొల్యుషన్స్, సప్లై చైన్‌లో పేరొందిన టెక్‌జెన్స్ కంపెనీ బృందం మంత్రి కెటిఆర్‌ను కలిసింది. తెలంగానలో ఉన్న వ్యాపార అవకాశాలపై చర్చించింది. ప్రొడక్ట్ డెవలప్‌మెంట్, డిజైన్ థికింగ్ కోసం అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్‌ను హైదరాబాద్‌లో ఏర్పాటు చేసేందుకు కంపెనీ ముందుకు వచ్చింది. ప్రతిపాదిత కేంద్రం, టెక్జెన్స్ కార్యకలపాలకు ఊతమిస్తుంది. వృద్ధితో కీలక పాత్ర పోషిస్తుందని ఆ సంస్థ ప్రసిడెంట్ లక్ష్మి యనిగళ్ల, సిఈఓ రఘు కొమ్మరాజులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# సంక్షేమంలో రూ.39,701 కోట్ల కోత

## అప్పులపై కేంద్ర ఆంక్షల ప్రభావం

**హైదరాబాద్, మే 21, ప్రభాతవార:** ఆర్థిక నియంత్రణలో భాగంగా దేశ వ్యాప్తంగా రాష్ట్రాలు ఇబ్బడి ముబ్బడిగా చేస్తున్న అప్పులపై కేంద్ర ప్రభుత్వం విధించిన ఆంక్షల ప్రభావం తెలంగాణపై తీవ్రంగా చూపుతోంది. ఈ నేపథ్యంలో తెలంగాణ సర్కార్ సంక్షేమ పథకాలకు భారీగా కోత పెట్టాల్సిన పరిస్థితి తప్పడం లేదు. రాష్ట్ర ప్రభుత్వం గత మార్చి నెలతో ముగిసిన 2022-23 వార్షిక బడ్జెట్‌లో పేర్కొననఅంచనాల ప్రకారం సంక్షేమ పథకాలకు దాదాపు లక్ష కోట్ల రూపాయలకు పైగా ఖర్చు చేయాల్సి ఉంది. కానీ కేంద్ర ఆర్థిక నియంత్రణ ఆంక్షల కారణంగా రాష్ట్ర ప్రభుత్వం ఆశించిన స్థాయిలో రిజర్వ్ బ్యాంక్ నుండి అప్పులు చేసేందుకు అవకాశం లేకుండా పోయింది. దీనికి తగినట్లుగా కేంద్ర ప్రభుత్వం నుండి గ్రాంట్లు కూడా అంతంత మాత్రంగా రావడం, తెచ్చిన అప్పులు, వాటి కిస్తీలు, వడ్డీల నిమిత్తం ప్రభుత్వం వేసిన అంచనాలకన్నా వాస్తవంగా అవి మరింత పెరిగాయి. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో సంక్షేమ పథకాల అమలుకు అవాంతరాలు ఎదురయ్యాయి. విషయంలో 39,701 కోట్ల రూపాయల మేర కోత పెట్టింది. వార్షిక బడ్జెట్‌లో పేర్కొన్న లెక్కల ప్రకారం ఇందులో దళితబంధుకు 17,700 కోట్ల రూపాయలు విడుదల చేయాల్సినప్పటికీ ఆశించిన రెవెన్యూ రాకపోవడంతో ఈ మొత్తం సొమ్మును అసలు ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయకుండా పూర్తిగా కోత పెట్టింది. దీంతోపాటు, మరికొన్ని సంక్షే పథకాల అమలునూ పక్కనపెట్టింది. ఇదే సమయంలో పాత అప్పులకు సంబంధించిన కిస్తీలు, వాటి వడ్డీల భారం కూడా పెరిగింది. పాత అప్పుల చెల్లింపుతో పాటు, ప్రతీ నెలా వడ్డీల చెల్లింపు ప్రభుత్వ అంచనాలకన్నా భారీగా పెరిగాయి. ఆ ఆర్థిక సంవత్సరం బడ్జెట్‌లో పాత అప్పుల కిస్తీలు, వడ్డీల చెల్లింపు నిమిత్తం 18,911 కోట్ల రూపాయలు సరిపోతుందని లెక్క వేసింది. కానీ అది వాస్తవంగా 2,040 కోట్ల రూపాయలకు పెరిగి మొత్తం 20,952 కోట్ల రూపాయలను చెల్లించాల్సి వచ్చింది. వీటికి తోడు ఉద్యోగులకు కరువు భత్యం, కొత్త పోస్టుల నియామకాల కారణంగా అంచనాకు మించి అదనంగా మరో 4 వేల కోట్ల రూపాయలు అధికంగా ఖర్చు చేయాల్సి వచ్చింది.

# రూ.2 వేల నోట్ల మార్పిడికి ఫామ్ నింపాల్సిన అవసరం లేదు

## నేరుగా నోట్లను మార్చుకోవచ్చు: నిబంధనలు సులభతరం చేసిన ఎస్‌బిఐ

**హైదరాబాద్, మే 21, ప్రభాతవార:** రూ.2వేల నోట్ల మార్పిడికి సంబంధించి ప్రజల్లో అనేక అనుమానాలు నెలకొన్న నేపథ్యంలో... దేశీయ బ్యాంకింగ్ దిగ్గజం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కీలక ప్రకటన చేసింది. రూ.2వేల నోట్ల డిపాజిట్ లేదా మార్పిడి చేసుకున్నప్పుడు ఎలాంటి గుర్తింపు పత్రం ఇవ్వాల్సిన అవసరం లేదని తెలిపింది. ఎస్‌బిఐ బ్రాంచీలలో తమ గుర్తింపునకు సంబంధించి ఎటువంటి ప్రూఫ్ చూపాల్సిన అవసరం లేదని పేర్కొంది. అలాగే రిక్వెస్ట్ లెటర్ లేదా, ఫాం నింపాల్సిన పనికూడా లేదని స్పష్టం చేసింది.
అయితే ఒక విడతలో గరిష్టంగా 20 వేల రూపాయల వరకూ 2 వేల రూపాయల నోట్లను మార్పుకోవచ్చని తెలిపింది. ఈ నె 23వ తేదీ నుండి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజనల్ కార్యాలయాల్లో 2 వేల రూపాయల నోట్లను మార్చుకోవచ్చని తెలిపిన విషయం తెలిసిందే. కాగా, రూ.2వేల నోట్ల మార్పిడీ లేదా డిపాజిట్ చేయటానికి ఓ ఫామ్‌తో పాటు ఆధార్ గుర్తింపు పత్రాలను సమర్పించాలంటూ సామాజిక మాధ్యమాల్లో రకరకాల ప్రచారాలు జరుగుతున్న నేపథ్యంలో ఎస్‌బిఐ ఆదివారం స్పష్టతను ఇచ్చింది. ఎస్‌బిఐ చీఫ్ జనరల్ మేనేజర్ ఆపరేషన్స్ విభాగం ఎస్ మురళీధరన్ పేరుతో ఈ ప్రకటన విడుదలైంది. దేశంలోని అన్ని శాఖలకు పూర్తి మార్గదర్శకాలను జారీ చేసింది. 2 వేల రూపాయల నోట్లును మార్పిడీ చేసుకునేందుకు నిబంధనలు సరళతరం చేసినట్లు తెలిపింది. ప్రజలకు ఎటువంటి ఇబ్బందుల లేకుండా చూడాలని కోరింది.

# మత్స్యకారుల సంక్షేమమే కేంద్ర సర్కారు లక్ష్యం

## ● నాణ్యమైన చేపపిల్లల పంపిణీకి చర్యలు తీసుకుంటాం: కేంద్రమంత్రి పురుషోత్తం రూపాల

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** హరిత విప్లవం, శ్వేత విప్లవం లాగా ప్రధాని మోడీ నీలి విప్లవానికి శ్రీకారం చుట్టి రూ.4 వేల కోట్లు కేటాయించారని కేంద్ర పశుసంవర్ధక, డెయిరీ, మత్స్య పరిశ్ర మల శాఖ మంత్రి పురుషోత్తం రూపాల అన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని రైస్‌మిల్ అసోసియేషన్‌లో పార్లమెంట్ ప్రవాస్ యోజన కార్య క్రమంలో భాగంగా అదివారం ఏర్పాటు చేసిన మత్స్యకారుల అవగాహన సదస్సులో అయన పాల్గొని మాట్లాడారు. రైతుల లాగా మత్స్యకారులను అదుకోవడమే మోడీ లక్ష్యమన్నారు. మత్స్యకారులు సంతోషంగా తలెత్తకుని జీవించేలా ప్రధాని చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. దేశానికి స్వాతంత్ర వచ్చిన నాటి నుంచి నరేంద్రమోడీ ప్రధాని అయ్యే వరకు మత్స్యకారుల అభివృద్ధి, సంక్షేమం కోసం ఏ ప్రధాని అలోచించలేదన్నారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి రాగానే ప్రధాని మోడీ మత్స్యశాఖకు స్వతంత్ర మంత్రుత్వశాఖను కేటాయించరని తెలిపారు. మత్స్యకారుల సంక్షేమానికి రూ.20 వేల కోట్లతో పథకం అమలు చేస్తున్నారని తెలిపారు. మత్స్యకారుల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో పని చేస్తుందన్నారు. మత్స్యశాఖలో సౌకర్యాల కోసం అదనంగా మరో రూ.8 వేల కోట్లు కేటాయించారని వివరించారు. అలాగే ఇటీవల కేంద్ర బడ్జెట్‌లో మత్స్యశాఖకు రూ.6 వేల కోట్లు కేటాయించరని తెలిపారు. కిసాన్ క్రెడిట్ కార్డుల లాగా మత్స్యకారులకు క్రెడిట్ కార్డుల ద్వారా ఎలాంటి సెక్యూరిటీ లేకుండా రూ.1.60 లక్షల వరకు 4 శాతం వడ్డీతో అందజేయడం జరుగుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం పక్షణ నాణ్యమైన చేప పిల్లల పంపిణీకి చర్యలు తీసుకుంటామన్నారు. సమావేశంలో పార్టీ నాయకులు దూది శ్రీకాంత్‌రెడ్డి, కొత్తపల్లి వేణుగోపాల్, వంగ రామచంద్రారెడ్డి, విద్యాసాగర్, భైరి శంకర్, మోహన్‌రెడ్డి, జయశ్రీ, అంజలికుమార్‌గౌడ్, ఖాత మల్లేశం తదితరులు పాల్గొన్నారు.




సిద్దిపేటలో ఆదివారం నిర్వహించిన మత్స్యకారుల అవగాహన సదస్సులో మాట్లాడుతున్న కేంద్రమంత్రి పురుషోత్తం రూపాల

# స్కాముల సిఎంను ఇంటికి పంపుదాం

## ప్రజా దీవెనలతో సర్కార్‌కు సమాధి కడతాం

### ఖమ్మం ఆత్మీయ సమ్మేళనంలో కోదండరాం, పొంగులేటి

**ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం:** పోరాడి సాధించుకున్న తెలంగాణలో స్కీములన్నీ స్కాములుగా మారడం తప్ప తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదని ప్రొఫెసర్ కోదండరాం, ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మాయమాటలు, మోసపూరిత వాగ్ధానాలతో తెలంగాణ ప్రజలను నిలువునా మోసగించిన సీఎం కేసీఆర్‌ను ఇంటికి పంపాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. ఆదివారం రాత్రి ఖమ్మంలో జరిగిన పొంగులేటి అభిమానుల ఆత్మీయ సమ్మేళన సభలో పొంగులేటి శ్రీనివాసరావుతో పాటు కోదండరాం, జూపల్లి కృష్ణారావులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ తెలంగాణను కాపాడుకోవాలంటే కేసీఆర్ వ్యతిరేక శక్తులన్నీ ఏకం కావాల్సిన సమయం అసన్నమైందని అన్నారు. దోచుకోవడం, దాచుకోవడమే పరమావధిగా సాగుతున్న ఈ ప్రభుత్వాన్ని గద్దె దించకపోతే గతం కన్నా మిన్నగా తెలంగాణ దోపిడీకి గురయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ స్కాముల సీఎంను ఇంటికి పంపడానికి యువత తెలంగాణ ప్రజలు కంకణబద్దులు కావాలని పిలుపునిచ్చారు. యువతకు నిరుద్యోగ భృతి, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ళ మాయమాటలు ఎన్నో చెప్పిన ముఖ్యమంత్రి ఇప్పుడు బీసీల పేర మాటల గారడీ చేస్తున్నారని విమర్శించారు. నిరుద్యోగులకు ఇస్తానన్న భృతి రూ. 3016 ముందు ఇచ్చిన తర్వాత ముఖ్యమంత్రి కొత్త పథకాల గురించి చెబితే ప్రజలు నమ్ముతారని అన్నారు. 2015లో డబుల్ బెడ్‌రూం ఇళ్ళకు ఐదు లక్షల రూపాయలు ఇస్తామన్న ముఖ్యమంత్రి ఇప్పుడు కేవలం మూడు లక్షల మాత్రమే ఇస్తానని చెప్పడం యువత నిరుపేద ప్రజలను మోసగించడమేనని అన్నారు. రైతుబంధు వంటి సర్కార్ ముష్టికి రైతాంగం ఎదురుచూడటం లేదని పండిన పంటలకు కనీస గిట్టుబాటు ధరలు కావాలని కోరుకుంటున్నారని అన్నారు.

# ఎంప్యానెల్డ్‌కు రుణ ప్రణాళికలో 50 శాతం తప్పనిసరి

**హైదరాబాద్, మే 21, ప్రభాతవార్త :** వార్షిక రుణ ప్రణాళికలో నిర్ధారించిన లక్ష్యాల్లో 50 శాతం పూర్తి అయితేనే సంబంధిత బ్యాంకులను ఎంప్యానెల్డ్ బ్యాకులు గా (నమోదిత బ్యాంకులు) గుర్తించడం జరుగుతుందని తెలంగాణ ఆర్థిక శాఖ స్పష్టం చేస్తోంది. దీనికి సంబంధించి బ్యాంకులకు ఆర్థిక శాఖ అధికారులు గతంలోనే ఒక నోట్ పంపించారు. వ్యవసాయ పంట రుణాలతో పాటుగా, ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాలకు సంబంధించి క్రెడిట్ ప్లాన్‌లో కనీసం సగం అయినా పూర్తి చేయాల్సి ఉంటుంది. ఈ విధంగా 50 శాతం లక్ష్యం దాటిన బ్యాంకుల్లోనే ప్రభుత్వ శాఖలు తమ పొదుపు ఖాతాలు, కరెంట్ అకౌంట్‌లను ప్రారంభించడం, ఫిక్స్‌డ్ డిపాజిట్లను ఉంచడం వంటి ఆర్థిక కార్యకలపాలను నిర్వహిస్తాయని వెల్లడించింది. అలాగే ప్రభుత్వ బ్యాంకులు, ప్రైవేటు బ్యాంకులు అయినా షెడ్యూల్డు బ్యాంకు అయి ఉండాలని, రీజినల్, కోపరేటివ్ బ్యాంకులకు అవకాశంం ఉంటందని, అయితే పట్టణ బ్యాంకులు ఎంప్యానెల్ చేసుకునే వీల్లేదని వెల్లడించింది. బ్యాంకు నగదు విలువ కనీసం వెయ్యి కోట్ల రూపాయలుగా ఉండాలని తెలిపింది. ఎంప్యానెల్ అయిన బ్యాంకులు ప్రతీ నెలా 10 వ తేదీ లోపు తమ బ్యాంకుల్లో ఖాతాలు ప్రారంభించిన ప్రభుత్వ శాఖలు, విభాగాల ఆర్థిక లావాదేవీల నిర్వహణకు సంబంధించిన వివరాలను ఆర్థిక శాఖకు సంబంధించిన పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలని తేల్చి చెప్పింది. ఆ విధంగా చేయని బ్యాంకులను ఎంప్యానెల్ జాబితా నుండి తొలగిస్తామని ఆర్థిక శాఖ అధికారులు స్పష్టం చేశారు.

# కూరగాయలకు ఇతర రాష్ట్రాలే దిక్కు

## మహారాష్ట్ర క్యాలీఫ్లవర్, యుపి మిర్చి, జైపూర్ టమోటా

### కొరత ఉన్నవాటి సాగుపై దృష్టిసారించని ఉద్యాన శాఖ

**హైదరాబాద్, మే 21, ప్రభాతవార్త :** తెలంగాణలో వినియోగించే కూరగాయలకు సంబంధించి ఉద్యాన శాఖ వైఫల్యంతో ఇతర రాష్ట్రాలపై ఆధారపడాల్సిన దుస్థితి ఏర్పడింది. రాష్ట్రంలో కొరత ఉన్న కూరగాయలను ప్రోత్సహించి, వాటిని సాగు చేయించడంలో అధికారులు తీవ్ర నిర్లక్ష్యం చూపుతున్నారు. రాష్ట్రంలో కూరగాయల సాగు చేసేందుకు ప్రోత్సాహం లేక, తగిన సమాచారం, సలహాలు ఇచ్చేవారు లేక వాటి సాగు పట్ల రైతాంగం పెద్దగా ఆసక్తి చూపడం లేదు. చివరకు పచ్చి మిర్చికి కూడా ఇతర రాష్ట్రాలపై ఆధారపడాల్సిన అగత్యం ఏర్పడింది. ఫలితంగా పంటలు అధికంగా పండే తెలంగాణలో ప్రస్తుతం కాయగూరలు ఇతర రాష్ట్రాల నుండి దిగుమతి చేసుకోవాల్సి వస్తోంది. ఈ నేపథ్యంలోనే మహారాష్ట్ర నుండి క్యాలీఫ్లవర్, రాజస్థాన్ రాష్ట్రంలోని జైపూర్ నుండి టమోటాలు, ఉత్తరప్రదేశ్ నుండి పచ్చిమిర్చి తెలంగాణ రాష్ట్రంలోకి వస్తోంది. శ్రీలంకలో సంక్షోభం కారణంగా ఆంధ్రప్రదేశ్, కర్నాటక, తమిళనాడు రాష్ట్రాల నుండి ఆ దేశానికి టమోటాలు, ఇతర కూరగాయలు సరఫరా అవుతుండడంతో తెలంగాణలో కూరగాయల ధరలు భారీగా పెరిగినట్లు మార్కెటింగ్ శాఖ అధికారులు చెబుతున్నారు. ఇందులో భాగంగా జైపూర్ నుండి టమోటాలు, ఉత్తరప్రదేశ్‌లోని సంబాల్ మార్కెట్ నుండి పచ్చిమిర్చి, మహారాష్ట్ర నుండి క్యాలీఫ్లవర్ హైదరాదాబాద్‌తో సహా తెలంగాణలోని పలు పట్టణాలకు వచ్చినట్లు మార్కెటింగ్ శాఖ అధికారులు వెల్లడించారు. ఈ నేపథ్యంలో తెలంగాణలో కూరగాయల ధరలు గత నెలతో పోలిస్తే చెప్పకోదగ్గ స్థాయిలో పెరిగాయి. ఇక క్యాబేజీ విషయానికి వస్తే అన్ని రాష్ట్రాల నుండి హైదరాబాద్‌కు 1,650 క్వింటాళ్లు వస్తోంది. అయితే ఇటువంటి కూరగాయలను తెలంగాణలోనే పండించే అవకాశం ఉన్నా ఉద్యాన శాఖ నిర్లక్ష్యం కారణంగా ఇతర రాష్ట్రాలే దిక్కవుతున్నాయనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

# హైదరాబాద్‌లో పేలుళ్లకు హెచ్‌యుటి భారీ కుట్ర!

**హైదరాబాద్, మే 21, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా సంచలనం రేపిన హిజ్బ్ ఉత్ తహ్రీర్ (హెచ్‌యుటి) అనే ఉగ్రవాద సంస్థకు చెందిన ఉగ్రవాదుల కార్యకలాపాలలో కొత్త కోణం వెలుగు చూసింది. ఈ నెల 9న ఈ సంస్థ ఉగ్ర కుట్రను మధ్యప్రదేశ్ పోలీసులతోపాటు తెలంగాణ కౌంటర్ ఇంటెలిజెన్స్ పోలీసులు రట్టు చేయడం తెలిసిందే. ఈ సందర్భంగా మొదట ఐదుగురిని ఆ తరువాత మరొకడిని, అనంతరం మరో ఇద్దరిని, ఆ తరువాత మరో ముగ్గురిని అరెస్టు చేయడం తెలిసిందే. ఈ సంస్థకు సంబంధించి తా జాగా మరిన్ని కుట్రలు వెలుగు చూశాయి. మధ్యప్రదేశ్ ఎటిఎస్, తెలంగాణ సిఐ సెల్ పోలీసులు వీటిని తాజాగా చేధించారు. హైదరాబాద్‌లో ఈ సంస్థ పేలుళ్లకు కుట్ర పన్నిందని తాజాగా తేలింది.
ఇందులో భాగంగా హైదరాబాద్‌కు చెందిన యువకులను మొదట భారీగా భర్తీ చేసుకుని, వారికి ఛాందసవాదం నూరిపోయడం, ఆ తరువాత వారికి సాంకేతిక అం శాలలో శిక్షణ ఇవ్వడం, చివరగా పేలుళ్లకు ఎలా పాల్పడాలి? అనే విషయమై తర్ఫీదును ఇవ్వడం చేసినట్లు తేలింది. ఈ సంస్థకు చెందిన 22 మంది ఇప్పటి వరకు పట్టుబడడం తెలిసిందే. ఇందులో హైదరాబాద్‌లో పట్టుబడ్డ వారు 11 మంది వున్నారు. ఇదే సమయంలో సలీం, సల్మాన్ అనే ఇద్దరు కీలక ఉగ్రవాదుల ఆచూకీ ఇంకా పట్టుబడలేదు. హైదరాబాద్‌లో హెచ్‌యుటి

## పారిపోయిన సలీం, సల్మాన్ కోసం గాలింపు

తరపున కొత్తగా యువకులను చేర్పించడంలో వీరిద్దరి పాత్ర కీ లకంగా వుందని పోలీసులు తేల్చారు. వీరిద్దరు మొహదీపట్నంలో ఓచోట రివాల్వర్ వినియోగంలో శిక్షణ పొందినట్లు తేలింది.
ఓ ప్రైవేటు సంస్థలో వీరిద్దరు శిక్షణ పొందిన విషయం ఆలస్యంగా వెలుగు చూసింది. ఆ సంస్థ వీరిద్దరి వివరాలు కావాలని, ఆధార్ కార్డులు ఇవ్వాలని కోరడంతో శిక్షణ మానేసినట్లు తేలింది. దీని తరువాత సలీం, సల్మాన్‌లు మరికొం దరు యువకులతో కలిసి వికారాబాద్ అడవులు, సిద్దిపేట్ అడవుల్లో ఆయుధాల వినియోగంపై శిక్షణ పొందినట్లు తేలింది. వీరిద్దరి సె ల్‌ఫోన్లు స్విచాఫ్ చేయడంతో వీరి కోసం గాలింపు ముమ్మరం చేశారు. వీరిద్దరు హైదరాబాద్‌లో ఏడాదిన్నరగా చురుకుగా వ్యవహరిస్తున్నట్లు పోలీసులు తేల్చారు. హై దరాబాద్‌లో కొత్తవారి చేత పేలుళ్లకు పాల్పడేందుకు వీరిద్దరు పథకం పన్ని నట్లు తేలింది. ఈ క్రమంలోనే యువతను ఆకర్షించేందుకు యూ ట్యూబ్‌ను కూడా ప్రారం భించినట్లు పోలీసుల విచారణలో తేలిం ది. వీరిని పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను రంగంలో దించారు. వీరిద్దరు పట్టుబడితే మరిన్ని విషయాలు వెలుగుచూసే వీలుంది.

### మెడికల్ కాలేజీ హెచ్‌ఒడి కీలక సూత్రధారి

ఇదిలావుండగా హెచ్‌యుటి కుట్రలకు సంబంధించిన కేసులో హైదరాబాద్‌లోని ఓ మెడికల్ కాలేజీలో హెచ్‌ఒడిగా ఉన్న సలీం కీలకంగా ఉన్నట్లు తేలింది. ఇతను హిందువు అయినప్పటికీ మతమార్పిడి ద్వారా ముస్లింలోకి మారి అటుతర్వాత ఉగ్రవాదిగా మారిరడంపై పోలీసులు షాక్‌కు గురయ్యారు.
అనేక మంది యువకులను ముస్లిం మతంలోకి మార్చడంతోపాటు వీరిని ఉగ్రవాదులుగా తీర్చిదిద్దినట్లు తేలింది. దేశంలోని అనేకచోట్ల ముఖ్యంగా హైదరాబాద్‌లో వరుస పేలుళ్లకు పాల్పడేందుకు కుట్ర పన్నిన విషయాన్ని వెలుగులోకి తెచ్చారు.
మలేషియాకు పారిపోయిన ముంబయికి చెందిన ఛాందసవాదుడు, పలు ఉగ్రకేసుల్లో నిందితుడైన జాకీర్ నాయక్ వ్యవహారంపైనా మధ్యప్రదేశ్ ఎటిఎస్, తెలంగాణ సిఐ సెల్ విచారణ చేబట్టింది. తన కుమారుడు వైద్య, కోడలు హిందువులు అయినా 2013లోనే మతమార్పిడి ద్వారా ముస్లింలుగా మారారని, దాంతో ఇద్దరిని ఇంటి నుంచి గెంటి వేశానని సలీం తండ్రి చెప్పడం సంచలనం రేపింది. తన కుమారుడిలాగే అనేకమంది హిందువులను జాకీర్‌నాయక్ మతమార్పిడి ద్వారా ముస్లింలుగా మార్చాడన్నారు. అవసరమైతే ఈ కేసులో జకీర్‌నాయక్‌ను కూడా నిందితుడుగా చేర్చే యోచనలో ఉన్నారు.

వార్త

జరిగిన దానికై వెనక్కి చూడక, జరుగబోయే దానికై ముందుకు నడువు.

-మాస్కినా

# 'అణు' ముప్పులేని ప్రపంచానికి జి7 పిలుపు

అణుబాంబులతో దద్దరిల్లి సుమారు 2.10 లక్షలమంది ప్రాణాలను హరించిన నగరంలో ఇపుడు అగ్రరాజ్యాల కూటమి భేటీ అవుతోంది. జపాన్‌లోని హిరోషిమా నగరంలో ఏర్పడిన ఈ కూటమి సదస్సుకు అమెరికా, కెనడా, ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ, జపాన్, బ్రిటన్‌దేశాలు హాజరవుతుంటే ప్రత్యేక అతిథిగా భారత్‌హాజరవుతోంది. గడచిన ఏడాదికాలంగా దేశంపై దండయాత్రసాగిస్తూ అతలాకుతలం అవుతున్నా మొక్కవోని ధైర్యంతో ఎదుర్కొంటున్న ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీసైతం ఈ సదస్సులో అగ్రనేతలను కలుసుకుంటారు.వారి మద్దతు ఇప్పటికే కూడగట్టిన మరింతగా ఆయుధ సహకారం కోరేందుకు రష్యాను మరింతగా ఏకాకి చేయాలన్న లక్ష్యంతోను ఈ దేశాల అగ్రనేతలందరినీ కలుసుకుని మద్దతును కూడ గట్టేప్రయత్నం చేస్తున్నారు. హిరోషిమా నగరంలో ఈ సదస్సు నిర్వహణను సైతం ప్రత్యేకకారణాలు లేకపోలేదు. ఒకప్పుడు అమెరికా ప్రయోగించిన లిటిల్‌బాయ్, ఫ్యాట్‌మాన్ అణుబాంబులు సృష్టించిన విధ్వంసంనుంచి కోలుకుని ఇపుడు అత్యంత ఆధునికనగరంగా భాసిల్లుతున్న నగరంలో సదస్సుకు అతిథ్యం ఇచ్చేందుకు జపాన్ ముందుకు వచ్చింది. ఆనాటి జ్ఞాపకాలను నెమరువేసుకుంటూనే అణుయుద్ధంలేని ప్రపంచాన్ని సృష్టించాలన్న ప్రత్యేక సందేశం ఇచ్చేందుకుగాను ఈ సదస్సును ఇక్కడే నిర్వహించాలని నిర్ణయించారు. అణుక్షిపణుల పరీక్షలు, అణ్వాయుధ సంపత్తినిపోగుచేసుకుంటున్న చైనా, ఉత్తర కొరియా దేశాలకు ఈ వేదికగా హెచ్చరికలుసైతం చేయాలని జి7 కూటమి నిర్ణయించింది.ఇప్పటికే ఉత్తరకొరియా పలుపర్యాయాలు అణుక్షిపణుల పరీక్షలు నిర్వహించడంతోపాటు పలు క్షిపణుల తయారీని కూడా చేపట్టిన సంగతి తెలిసిందే. అలాగే తైవాన్‌పై సైనికచర్యను వెంటనే ఉపసంహరించుకుని ఆదేశ హోదాను, స్వేచ్ఛా వాణిజ్యాన్ని గౌరవించాలనికూడా చైనాకు అల్టిమేటమ్ ఇచ్చాయి. ఉక్రెయిన్‌పై యుద్ధాన్ని ఇప్పటికైనా విరమించుకోవాలని హిరోషిమా సదస్సుద్వారానే ప్రపంచం అణుయుద్ధం ముప్పులేని ప్రపంచంగా తీర్చిదిద్దేందుకు కృషి జరగాలన్న పిలుపును ఇవ్వాలన్న అజెండాతో ఈ సమావేశాలు ప్రారంభం అయ్యాయి. డిజిటలైజేషన్, కరెన్సీ మార్పిడి వ్యవహారాలతోపాటు అంతర్జాతీయ వాణిజ్య ఒప్పందాలు, ద్వైపాక్షిక భేటీలు కూడా కొనసాగనున్న జి7 దేశాల కూటమి సదస్సు ఇపుడు హీరోషిమా వేదికపై అత్యంతప్రత్యేకతను సంతరించుకుంది.రష్యాపై అమెరికా, ఇతర దేశాలు విధించిన ఆంక్షలు, యుద్ధం కారణంగా యూరోపియన్ యూనియన్ విధించిన ఆంక్షలు, పరిమి తులపైన కూడా ఈసదస్సులో నేతలు సమీక్షించారు. సమీక్షించనున్నారు. విదేశీ పెట్టుబడులు, వాణిజ్యంతో పాటు ఆధునిక టెక్నాలజీ, డిజిటైజేషన్ వంటివాటి వినియోగం మరింతపెంచేందుకు ఇపుడిపుడే సంపన్నదేశాలు కృషిచేస్తున్నాయి. వాటిని మరింతగా బలోపేతం చేసుకుని కట్టుదిట్టమైన భద్రత వ్యవస్థలతో అమలుకు భారత్ స్ఫూర్తిదాయకం కానున్నది. ఇపుడు ప్రపంచ వ్యాప్తంగా వివిధ వినియోగాల్లోనికి వచ్చిన కృత్రిమమేధను బాధ్యతాయుత వినియోగాన్నైనా ఈ సదస్సులో తీర్మానం చేయనున్నట్లు తెలుస్తోంది. యూరోపియన్ యూనియన్ దేశాలు ఇప్పటికే ఈ కృత్రిమమేధ వ్యవస్థలు, చాట్‌జిపిటి వంటి సందేశాత్మక సంస్థలు యాప్‌ల వినియోగంపై పరిమితులు విధించిన సంగతి తెలిసిందే. ప్రపంచ వ్యాప్తంగా సాంకేతికపరిజ్ఞానం ఆధునిక పుంతలు తొక్కుతున్న తరుణంలో చాట్‌జిపిటి, కృత్రిమమేధ ఇపుడు ప్రధాన వనరులుగా మారిపోయాయి. ఇతర దేశాల ఆర్థిక వ్యవస్థల్లోని విధివిధానాలకు అనుగుణంగా డిజిటల్ ఆర్థికవ్యవస్థలను కూడా సృష్టించుకునే దిశగా ఈ జి7 సంపన్న దేశాల కూటమి వేదికగా చర్చిస్తున్నాయి. వీటన్నింటితోపాటుగానే ఇపుడు ప్రపంచాన్ని పట్టిపీడిస్తున్న ఉగ్రవాదంపైనా సమైక్య కృషి అవసరమన్న భారత వాదనను మరోసారి ఇదివేదికపై ప్రస్తావించనున్నది. చైనా చొరబాట్లు, ఇతర చిన్నదేశాలపై ఆధిపత్యం, పెత్తనం వంటి వాటిని విమర్శించడంతో పాటు చైనా, రష్యాలకు ఈ వేదికపైనుంచి హెచ్చరికలు జారీచేయాలన్నదే ప్రధాన లక్ష్యంగా కనిపిస్తోంది. విద్వేషదూషణలు, ఆన్‌లైన్ వేధింపులు వంటి వాటిని కూడా నిర్మూలించేందుకు అంతర్జాతీయ స్థాయిలో పరస్పర సహకారం కూడా తీసుకునే దిశగా ఈ జి7 దేశాల సదస్సులో ప్రధాన అజెండాఅంశాలుగా నిలుస్తున్నాయి. గడచిన రెండుదశాబ్దాలుగా భారత్ ఈ సదస్సుకు ప్రత్యేక అతిథిగా హాజరవుతోంది. ఈ ఏడాదే జి20 దేశాల సదస్సును ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న భారత్‌కు ఈ జి7 దేశాధినేతలు కూడా వస్తున్నారు. ఆసియా పసిఫిక్ ప్రాంతంలో చైనా దూకుడు,అంతర్జాతీయ జలరవాణా పరంగా అగ్రరాజ్యాలకు ఎదురవుతున్న సమస్యలు వంటి వాటివి చర్చించే ఈ వేదికపై ప్రపంచ దేశాలకు అవసరం అయ్యే పలుకీలక అంశాలను కూడా ప్రస్తావించే అవకాశం ఉంది. అలాగే కీలక సరఫరాల పరంగా రష్యాపై ఈయూ దేశాలు విపరీతంగా ఆధారపడకూడదని కూడా నిర్ణయించాయి. దక్షిణచైనా సముద్రంలో చైనా చేపట్టిన మిలిటరీ విన్యాసాలను కూడా ఈ సంపన్నదేశాల కూటమి తీవ్రంగా వ్యతిరేకించింది. తైవాన్ జలసంధిమార్గంలో శాంతి సామరస్య వాతావరణం కొనసాగితేనే ప్రపంచభద్రతకు ఎలాంటి ముప్పు ఉండదని ఈ వేదికపై నుంచి చైనాకు అగ్రదేశాలు పిలుపునిచ్చాయి. మొత్తంగా చూస్తే ఆనాటి విధ్వంసానికి గురయి లక్షలమంది ప్రాణాలను బలిగొన్న హీరోషిమా నగరంలో జి7 సదస్సు నిర్వహించడం ఇపుడు చారిత్రక సదస్సుగా పరిగణించవచ్చునడంలో ఎలాంటి సందేహంలేదు.

ప్రమాదాన్ని ముందుగా ఊహిస్తే దానిని సగం అధిగమించినట్లే.



థామస్ ఫుల్లర్

బంగారు భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని, ఈ రోజు మనం ప్రజల్ని విద్యావంతుల్ని చేయాలి.



జాన్ ఎఫ్. కెనడీ

# సమ్మె రాజ్యాంగబద్ధమైన హక్కేనా?

**అంతర్జాతీయ సమాజం ఒత్తిళ్లతో బ్రిటిష్ ఇండియాలో ఆనాటి పాలకులు సైతం ఆదరించినఉద్యోగుల సమ్మె హక్కుపట్ల ప్రభుత్వ వైఖరి రోజురోజూ అత్యంత దురదృష్టకరంగా పరిణమిస్తోందని బుద్ధిజీవులు అనుకుంటున్నారు. నిజానికి రాజరికం, ప్రజాస్వామ్య వ్యవస్థల మిశ్రమంగా నేటికీ కొనసాగుతున్న బ్రిటన్ కూడా కార్మికుల, ఉద్యోగుల సమ్మె హక్కుని ఆదరిస్తూనే ఉంది. రాజ్యాంగ నిబంధనలననుసరించి తమ సమస్యలు పరిష్కరించుకోవడానికి తెలంగాణ రాష్ట్ర ఉద్యోగులు ప్రయత్నిస్తున్న ప్రతిసారీ ప్రభుత్వం విభిన్నవ్యూహాలూ, ఎత్తులూ, ఎత్తుగడలతో సమ్మె ఏదైనా,ఎవరు చేసినా అంతిమంగా దానిపై ప్రతిపక్ష ప్రేరేపిత తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి నిరోధక, ప్రభుత్వ వ్యతిరేక సమ్మెగా ముద్రవేస్తూ దానిని అణచివేసే ప్రయత్నం చేస్తున్నదని ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న ఆరోపణల్లో నిజానిజాలెలా ఉన్నా ఉద్యోగులు సమస్యల విషవలయంలో చిక్కుకుని విలవిల్లాడినప్పుడే అనివార్యంగా సమ్మెలవైపు వెళ్తారనేది మాత్రం పచ్చినిజం.**



నీలం సంపత్

సమ్మె హక్కు రాజ్యాంగ బద్ధమైన హక్కేనా అనే ప్రశ్నకు అనేక సందర్భాల్లో న్యాయస్థానాలు ఖరాఖండిగా ఔననేసమాధానంతో అనేక తీర్పులు ఇచ్చిన వైనం బహిరంగ రహస్యమే. ఈ నేపథ్యంలో ప్రశ్నించే హక్కుతోనే ఈ దేశానికి స్వాతంత్య్రమిచ్చిన వైనాన్ని, అదే హక్కుతో ఎనిమిదేళ్ల క్రితం ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన చారిత్రక సత్యాన్ని ఎలా విస్మరించగలం? కాని దీనికి భిన్నంగా ఉద్యమ పార్టీ ప్రభుత్వం హైదరాబాద్ నగరంలో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం చేసిన అనేక పోరాటాలకు వేదికగా కొనసాగించిన ధర్నాచౌక్‌ని ఎత్తేస్తూ ఉత్తర్వులను జారీ చేయడం పట్ల ఉద్యమకారులు, ప్రజాస్వామికవాదులు ఒకింత విస్మయానికి గురైన మాట వాస్తవమే. అయితే తదనంతర పరిణామాల నేపథ్యంలో న్యాయస్థానాల జోక్యంతో సదరు పోరాటాల వేదిక ఉద్యమకారులకు అందుబాటులోకి రావడం గమనార్హం. దానికి కారణంగా ప్రభుత్వం చెప్పిందేమిటంటే స్వరాష్ట్రంలో అడగకుండానే అందురు ఉద్యోగుల సమస్యలను పరిష్కరించే బాధ్యతను మేమే తీసుకుంటాం. కాబట్టి ధర్నాచౌక్‌లూ, కార్మిక సంఘాలెందుకని ఎదురు ప్రశ్నించినవైనాన్ని తెలంగాణ సమాజం మరిచిపోలేదు. అయితే ఒకప్పుడు పరాయి పాలకుల పాలనలో తాము ఎదుర్కొన్న సమస్యలను స్వరాష్ట్రంలో పరిష్కరించుకోవాలనే సంకల్పంతో ఆర్టీసీ కార్మికులు సమ్మెకు పూనుకోవడం జరిగింది. తెలంగాణ ఉద్యమ విజయం కోసం ఆర్టీసీ కార్మికులు చేసిన చారిత్రాత్మక పోరాటాన్ని పరిగణనలోకి తీసుకోకుండా ఆ ప్రజారవాణాసంస్థ అస్థిత్వంకోసం,మనుగడకోసం దాని కార్మికులు చేసిన సమ్మెను కూడా ప్రభుత్వమే బలవంతంగా నీరుగార్చిందని ఆర్టీసీ కార్మిక సంఘాల నాయకులు ఆరోపించారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ఫీల్డ్ అసిస్టెంట్‌లుగా పనిచేసిన ఏడువేలపై చిలుకు ఉద్యోగులు సైతం రెండేళ్లపాటు ఉద్యోగాలు కోల్పోక తప్పలేదు.విఆర్‌ఏల సమ్మె కూడా అర్థాంతరంగానే కొండెక్కింది.ఆ తర్వాత విద్యుత్ ఉద్యోగుల, ఉపాధ్యాయుల సమ్మెలు సైతం ప్రభుత్వ ఒత్తిళ్లతోనే అటకెక్కిన వైనం బహిరంగ రహస్యమే. అంతర్జాతీయ సమాజం ఒత్తిళ్లతో బ్రిటిష్ ఇండియాలో ఆనాటి పాలకులు సైతం ఆదరించినఉద్యోగుల సమ్మె హక్కుపట్ల ప్రభుత్వ వైఖరి రోజురోజూ అత్యంత దురదృష్టకరంగా పరిణమిస్తోందని బుద్ధిజీవులు అనుకుంటున్నారు. నిజానికి రాజరికం, ప్రజాస్వామ్య వ్యవస్థల మిశ్రమంగా నేటికీ కొనసాగుతున్న బ్రిటన్ కూడా కార్మికుల, ఉద్యోగుల సమ్మె హక్కుని ఆదరిస్తూనే ఉంది. రాజ్యాంగ నిబంధనలననుసరించి తమ సమస్యలు పరిష్కరించుకోవడానికి తెలంగాణ రాష్ట్ర ఉద్యోగులు ప్రయత్నిస్తున్న ప్రతిసారీ ప్రభుత్వం విభిన్నవ్యూహాలూ, ఎత్తులూ, ఎత్తుగడలతో సమ్మె ఏదైనా,ఎవరు చేసినా అంతిమంగా దానిపై ప్రతిపక్ష ప్రేరేపిత తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి నిరోధక, ప్రభుత్వ వ్యతిరేక సమ్మెగా ముద్రవేస్తూ దానిని అణచివేసే ప్రయత్నం చేస్తున్నదని ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న ఆరోపణల్లో నిజానిజాలెలా ఉన్నా ఉద్యోగులు సమస్యల విషవలయంలో చిక్కుకుని విలవిల్లాడినప్పుడే అనివార్యంగా సమ్మెలవైపు వెళ్తారనేది మాత్రం పచ్చినిజం.దానికి కొనసాగింపుగా రాష్ట్రంలో ఉద్యోగులు చేసే ప్రతి సమ్మె ప్రభుత్వ ఒత్తిళ్లతో అర్థాంతర ముగింపునకు గురవుతున్నదనే వార్తలు నిజమైతే అవి ఉద్యోగుల సంక్షేమానికి హాని కలిగించేవేనని చెప్పక తప్పదు. రాజకీయ పరిశీలకులు ఊహించినట్టుగానే నిన్నటికీ నిన్న



9300పై చిలుకు తెలంగాణ రాష్ట్ర జూనియర్ పంచాయతీ కార్యదర్శులు,ఔట్‌సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులు సమ్మె విషయంలోనూ అదే జరిగింది. ఎంతో శాంతియుతంగా ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో భాగంగా కొనసాగిన సకల జనుల సమ్మెను గుర్తు చేస్తూ ప్రారంభమైన సమ్మె రెండు వారాలు పూర్తికాకముందే ప్రభుత్వంతో ఏచర్చలూ జరపకుండానే, కాగితాలపై నిర్దిష్ట హామీ ఏదీ రాకుండానే బలవంతపు విరమణకు బలైంది. నిజానికి ఉద్యోగాల్లో చేరినప్పటి నుండి నేటివరకూ వారి ఉద్యోగ జీవనయానం నిప్పుల కొలిమిపై నడకలాగానే కొనసాగిన వైనం గమనార్హం. పంచాయతీ రాజ్ శాఖ నేతృత్వంలో నియామకం చేయబడిన చట్టబద్ధమైన ఎంపిక కమిటీద్వారా నిర్వహించిన రాత పరీక్ష ద్వారా నియామక పత్రాలు పొంది ఉద్యోగంలో చేరిన జె.పి.యస్‌లు స్థానిక సంస్థల్లో జీవిస్తున్న ప్రజల సమస్యల పరిష్కారం కోసం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న అన్నిప్రజాసంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో ఎంతో అంకితభావంతో అమలుపరిచిన ఫలితమే ఈ రోజు స్వచ్ఛసర్వేక్షణ్, గ్రామాల పరిశుభ్రత,మౌలిక సదుపాయాల కల్పన, లాంటి అంశాలలో 79 అవార్డులు ఈ రాష్ట్రం గెలుపొందడానికి కారణంగా గుర్తించక తప్పదు. సదరు విజయాల వేడుకల్లో ప్రజాప్రతినిధులు, మంత్రులు సంబంధిత అధికారులు ప్రదర్శించిన డాబు,దర్పం కేంద్ర ప్రభుత్వంపై ఎదురుదాడి చేసే ప్రతి సందర్భంలో తమ గ్రామాల్లో పరుగుపెడుతున్న ప్రగతి గురించి మాట్లాడే క్రమంలో ఆప్రగతి రథచక్రలుగా వ్యవహరిస్తున్నజెపియస్‌ల, ఓపియస్‌ల సమస్యల పరిష్కారం పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న వైనం ఆందోళన కలిగిస్తోంది.రాజ్యాంగబద్ధమైన హోదాలో మంత్రిగా వ్యవహరిస్తున్న ప్రజాప్రతినిధి జెపియస్‌లకు సమ్మె చేసే హక్కే లేదని ఆహక్కుని ఒదులుకుంటూ బాండ్ పేపర్‌పై అంగీకార పత్రాన్ని ఇచ్చిన తర్వాతనే వారికి నియామక ఉత్తర్వులు ఇచ్చామని చెప్పడం హాస్యాస్పదమే కాదు చట్టవిరుద్ధం కూడానని న్యాయనిపుణుల నిశ్చితాభిప్రాయం.ఇంతటితో ఆగకుండా సమ్మెను విరమింపచేయడానికి ఉద్యోగుల కుటుంబ సభ్యులను సైతం బెదిరించడానికి ప్రభుత్వం దిగజారడం అత్యంత బాధాకరమని ఇలాంటి సంఘటనలు రాష్ట్ర చరిత్రలో ఎప్పుడూ జరగలేదని ఉద్యోగ సంఘాల నాయకులు వాపోవడం గమనార్హం. రాష్ట్రంలో శాశ్వత ప్రభుత్వ ఉద్యోగులు మూడు సంవత్సరాల సర్వీసుని పూర్తి చేసుకున్న తర్వాత వారి సర్వీసులను రెగ్యులర్ చేయాల్సిందేననే చట్టనిబంధనలు ప్రభుత్వానికి తెలియవా? సర్వీస్ నిబంధనలలో భాగమైన ఈ సాధారణ ప్రక్రియ గొంతెమ్మ కోరికెలా అవుతుంది? వారి సర్వీసులను రెగ్యులర్ చేయడానికి ప్రభుత్వానికి ఉన్న అభ్యంతరాలేమిటి? కారణాలేమైనా ప్రభుత్వం సదరు కాలపరిమితిని నాలుగేళ్లు చేసినా ఓపికతో ఎదురుచూసి ఆ తర్వాతనైనా మా సర్వీసులను రెగ్యులర్ చేయమని ప్రాధేయపడడం వారిని ఉద్యోగంలోంచి తొలగించేంత నెరమేలా అవుతుందో బుద్ధిజీవులకు అర్థం కావడం లేదు. నాలుగేళ్ల ఉద్యోగ జీవనంలో వారిపై అజమాయిషీ కోసమే సృష్టించబడిన ప్రత్యేక అడిషనల్ కలెక్టర్ల వ్యవస్థ నేతృత్వంలో దినదిన గండంగా ఎదుర్కొంటున్న వృత్తిపరమైన, నిధుల కేటాయింపుల పరమైన, వనరుల అందుబాటు, రాజకీయపరమైన ఒత్తిళ్ల నేపథ్యంలో నలభై మంది సహోద్యోగుల బలవంతపు మరణాలను కళ్లారా చూసిన జెపియస్‌లు,ఓపియస్‌లై సదరుమరణాలకు కారణం ఉద్యోగ భద్రత లేకపోవడమేనని గుర్తించి, ఒకవేళ వారి సర్వీసులు రెగ్యులరైజ్ చేసి వుంటే మరణించిన అభాగ్యుల కుటుంబ సభ్యులకు సముచిత నష్టపరిహారంతో పాటు కారుణ్య నియామకాల అవకాశముంటుందని ఆశపడడం తప్పెలాఅవుతుంది. అంతేకాదు తమ దైనందిన ఉద్యోగ జీవనంలో ప్రాణమున్న యంత్రాలుగా పనిచేసిన కార్యదర్శులకు సాధారణ లీవులతోపాటు మెడికల్, మెటర్నిటీ లీవులు అందుబాటులోకి రాకపోవడానికి కారణం వారి సర్వీసులు రెగ్యులరైజ్ కాకపోవడమే. ఈ నేపథ్యంలో విధి నిర్వహణలో భాగంగా ప్రమాదాలలో గాయపడిన లీవ్ సదుపాయం లేక వైద్య లీవ్‌సదుపాయాలు లేక నాలుగేళ్లుగా వారనుభవించిన బాధలు వర్ణనాతీతం. ఇక మెటర్నిటీ సెలవు సదుపాయం లేక మహిళా జూనియర్ గ్రామపంచాయతీ కార్యదర్శులు అనుభవించిన ప్రసవ వేదన హృదయాలను ద్రవింపచేసేదే. ప్రభుత్వం జూనియర్ పంచాయతీ కార్యదర్శుల, ఔట్‌సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శుల సర్వీసుల రెగ్యులరైజేషన్ సమస్యను సానుభూతితో అధ్యయనం చేసి సానుకూలంగా పరిష్కరించేలా చూడాలి. ●

# వైద్యులపై దాడులను అరికట్టే చట్టాలు చేయాలి

డాక్టర్ జి. రవికృష్ణ

భారతీయ వైద్యసంఘం (ఇండియన్ మెడికల్ అసోసియేషన్) ప్రపంచంలోనే అతిపెద్దవృత్తి సంఘం. మన దేశంలో అన్నిరాష్ట్రాలు కేంద్రపాలిత ప్రాంతాలలో 1750 శాఖలలో నాలుగు లక్షలమంది వైద్యులు సభ్యులుగా ఉన్నారు. మన రాష్ట్రంలో 96శాఖలలో ఇరవైవేలమంది సభ్యులున్నారు. ఐఎమ్ఎ అంటే ప్రైవేట్ వైద్యుల సంఘం అనే అపోహ ఉంది.కానీ ఈ సంఘం సభ్యులు ప్రభుత్వ,ప్రైవేట్ ఆస్పత్రులలో, వైద్య కళాశాలలో సేవలు అందిస్తున్నారు. ఇటీవల కాలంలో ఆస్పత్రులపై, వైద్యులపై భౌతిక దాడులు దేశవ్యాప్తంగా పెరిగిపోతున్నాయి. గతవారం కేరళలో యువ వైద్యురాలు వందనా దాస్ హత్యకు గురైననేపథ్యంలో వాటిని నివారించి వైద్యులు తమ వైద్యసేవలు నిర్భయంగా, స్వేచ్ఛగా, ప్రశాంత వాతావరణంలో అందించేలా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కఠిన చట్టాలు తక్షణం తీసుకురావలసిన అవసరం ఉంది. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 2008లో దేశంలోనే మొట్టమొదటిసారిగా వైద్యులపై, ఆస్పత్రులపై దాడుల నిరోధానికి చట్టంతీసుకువచ్చారు. తర్వాత 14 రాష్ట్రాల్లో ఇదే విధమైన చట్టాన్ని తీసుకురావడం జరిగింది. అయితే అప్పట్లో మన రాష్ట్ర చట్టంలో నేరారోపణ రుజువైన వారికి మూడు సంవత్సరాల కారాగార శిక్ష పొందుపరచడం జరిగింది. ఈ చట్టం ప్రకారం దోషులపై బెయిల్ ఇవ్వడానికి వీలులేని విధంగా అరెస్ట్ చేయడానికి అవకాశం ఉండేది. అయితే పోలీసు మాన్యువల్‌లో ప్రస్తుతం ఏడుసంవత్సరాల కనీస కారాగార శిక్షఉన్న వారిపై మాత్రమే నాన్ బెలబుల్ అరెస్టు చేయడానికి అవకాశం ఉండడంతో ప్రస్తుతం ఉన్న ఆంధ్రప్రదేశ్ వైద్య రక్షణ చట్టంలో సవరణలు చేసి కనీస కారాగార శిక్ష ఏడు సంవత్సరాలకు మార్చి కఠిన చర్యలు తీసుకోవడానికి అనుకూలంగా పటిష్టమైన చట్టాన్ని తీసుకురావాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఐఎమ్ఏ డిమాండ్ చేస్తున్నది. డాక్టర్ వందనా దాస్ హత్య తదుపరి కేరళలో ప్రస్తుతమున్న రాష్ట్ర వైద్య రక్షణ చట్టాన్ని కఠినతరం చేస్తామని కేరళరాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. దేశవ్యాప్తంగా అమలు చేయడానికి అనుకూలంగా జాతీయస్థాయిలో వైద్యుల, ఆస్పత్రుల రక్షణచట్టాన్ని తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వానికి ఐఎంఎ జాతీయ సంఘం రాష్ట్రసూచనలు కొన్ని సంవత్సరాలుగా పలుసందర్భాల్లో విజ్ఞప్తి చేస్తున్నప్పటికీ కేంద్రప్రభుత్వం ఏ మాత్రం ఖాతరు చేయకపోవడం శోచనీయం. ఇంకా ఎంతమంది వందన దాస్‌లు ప్రాణాలుకోల్పోతే కేంద్ర ప్రభుత్వానికికనువిప్పు కలుగుతుందో తెలియడం లేదు.ఆస్పత్రుల్లో రోగులు చనిపోయిన సందర్భాలలో చికిత్సలలో లోపాలపై వైద్యులపై వైద్య నిర్లక్ష్యం కేసులు నమోదు చేసే సమయంలో సుప్రీంకోర్టు తీర్పులు పరిగణనలోకి తీసుకోవాలి.ముగ్గురు వైద్య నిపుణుల కమిటీ ప్రాథమిక ఆధారాలున్నాయని నిర్ధారించిన తర్వాత మాత్రమేకేసులు నమోదు చేయాలి. వైద్యులపై నిర్లక్ష్యం ఆరోపణలపై కేసులు నమోదు చేసినప్పటికీ, వైద్యులని అరెస్టు చేయడానికి ఆస్కారం లేదని స్పష్టంగా పేర్కొనడం జరిగింది. దీనికి సంబంధించి నిర్దిష్టమైన ఒకే విధానం అన్నిచోట్ల అమలు చేసేలా పలు రాష్ట్రాల్లో ఉన్న విధంగా రాష్ట్ర హోంశాఖ అన్ని జిల్లాల పోలీసు అధికారులకు, పోలీసు స్టేషన్లకు స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ ఆదేశాలు జారీ చేయాలి. దేశంలో, మనరాష్ట్రంలో అధికశాతం ప్రజలకి వైద్యం ప్రైవేట్ రంగంలోనే అందుతున్నది. ఈ నేపథ్యంలో ప్రైవేట్ ఆస్పత్రులు ఏర్పాటుచేసే సమయంలో ఉన్నవివిధ అనుమతులు, లైసెన్సులు ఏకగవాక్ష విధానంలో ఇవ్వాలి. అందుకు రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలి. రాష్ట్రంలో డాక్టర్ వైయస్సార్ ఆరోగ్యశ్రీ పథకాన్ని అమలు చేస్తూ, ఆరోగ్యశ్రీ పరిధిని మరింత విస్తృతంచేసి అన్నిరకాల జబ్బులను ఇందులో చేర్చడం, కోలుకునే సమయంలో ఆర్థికసహాయం ఇవ్వడం ద్వారా రాష్ట్రంలోని పేద మధ్యతరగతి ప్రజలకు అత్యున్నత స్థాయి వైద్యం అందిస్తున్నది. ఈపథకం మరింత ఎక్కువగా చిన్న పట్టణాలలో కూడా అందుబాటులోకి తేవడానికి ప్రస్తుతం ఉన్న కనీస 50 పడకల నియమాన్ని సడలించి 20పడకల వసతికలిగి,ఆరోగ్యశ్రీ నిబంధనలతో ఏర్పాటు చేసిన ఒకటి లేదా రెండు స్పెషాలిటీలు ఉన్నఆస్పత్రులకు ఆరోగ్యశ్రీ అనుమతులు ఇవ్వాలి. ప్రభుత్వానికి ఈ విషయాన్ని సీరియస్‌గా శీఘ్రంగా పరిశీలించాలి. ఆరోగ్యశ్రీ బకాయిలను పూర్తిస్థాయిలో త్వరితగతిన చెల్లించాలి. అధిక మొత్తంలో పలు ఆరోగ్యశ్రీ ఆస్పత్రులకు రాష్ట్రవ్యాప్తంగా బకాయిలు ఉండడంతో ఆయా ఆస్పత్రులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి.ఆధునిక చికిత్సల కోసం వినియోగించే పరికరాలఖరీదు పెరుగుతూ ఉండడంతో తదనుగుణంగా ప్రభుత్వం చెల్లించే ఆరోగ్యశ్రీ ప్యాకేజీలను పెంచాల్సిన అవసరం ఉంది.●

# ప్రజావాక్కు

## రైతులను తక్షణమే ఆదుకోవాలి!

గత ఏప్రిల్ మాసంలో కురిసిన అకాల వర్షాలకు రాష్ట్రవ్యాప్తంగా రైతులుతీవ్రంగా నష్టపోయారు. పంటల బీమా విషయంలో అనేక లోపాలు ఉన్నట్లు పత్రికల్లో కథనాలు వస్తున్నాయి. రాష్ట్ర వ్యవసాయశాఖా మంత్రి గారు పంట నష్టం వివరాలు తీసుకుని ఈ నెలాఖరులోపు రైతులకు పరిహారం అందిస్తామని చెబుతున్నారు.అయితే గత మార్చినెలలో కురిసిన అకాల వర్షాలకు జరిగిన పంటనష్టం అంచనాలే ఇంతవరకు పూర్తికాలేదు. మంత్రిగారుఆ విషయం మరిచినట్లున్నారు. రైతులను ఆదుకోవడం లో ప్రభుత్వంలో చిత్తశుద్ధి లోపించింది. ప్రతి సమస్యకు కోర్టు వాయిదాల్లో ఏదో ఒక తేదీ చెప్పడం, ఆ తర్వాత ఆ వూసే మరిచిపోవడం ఆనవాయితీగా మారింది. రైతు భరోసా కేంద్రాలు అమూల్ పాల సేకరణ కార్యక్రమానికి పరిమితమయ్యాయి. ఇంతకన్నా సిగ్గుచేటు ఏముంది?.

-ఉప్పలపాటి రాజా, ఏలూరుజిల్లా

## జిఓ 111 ఎత్తివేత దురదృష్టకరం

జిఓ111ను ఎత్తివేస్తూ తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడందురదృష్టకరం. హైదరాబాద్ మహానగర ప్రజలకు మంచి నీరుఅందించే ఉద్దేశ్యంతో జంట జలాశయాలైన హిమాయత్ సాగర్, ఉస్మాన్‌సాగర్‌లు కలుషితం కాకుండా పర్యావరణాన్ని దృష్టిలోఉంచుకొని గతంలో కొన్నిషరతులతో అప్పటి సర్కారు 111 జిఓను అమల్లోకి తెచ్చింది. ప్రస్తుత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతోజలాశయాలు పర్యావరణం కలుషితమయ్యే ప్రమాదం ఉంటుంది. వ్యవసాయ భూములు, నివాస భూములుగా మారుతాయి.ఆ పరిధిలో ఉన్న 84 గ్రామాల రైతులు పంట సాగుకుదూరమయ్యే అవకాశంఉంటుంది. ఈఅంశంపై న్యాయస్థానాల్లో ఎన్నోకేసులున్నప్పటికీ సర్కారునిర్ణయం గమనార్హం.

-తలారిగణేష్, వెల్లంకి, యాదాద్రిజిల్లా

## అర్హులైన వలంటీర్లకు అవార్డులేవి?

రాష్ట్రప్రభుత్వంగత మూడుసంవత్సరాలనుండి ఉత్తమ గ్రామ, వార్డు, సచివాలయ వలంటీర్లకు సేవామిత్ర, సేవారత్న, సేవా ప్రజ అవార్డులను ప్రదానం చేస్తోంది. ఈ యేడాది కూడా రాష్ట్రవ్యాప్తంగా మొత్తం2,33,719 మంది గ్రామ, వార్డు, సచివాలయ వలంటీర్లను నగదు పురస్కారాలతో సత్కరించే వలంటీర్లకువందనం అనే కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభించారు.అయితే ఎంతో ప్రతిష్టాత్మకంగా 10 రోజులపాటు పండుగ వాతావరణంలో అందిస్తోన్న ఈ అవార్డులు చాలా మంది అర్హులైన వలంటీర్లకు అందలేదు.

-బట్టా రామకృష్ణ, నెల్లూరుజిల్లా

## మంచినీళ్ల వ్యాపారం

రాష్ట్రంలోమినరల్‌వాటర్ పేరిటకోట్లరూపాయల అక్రమ వ్యాపారం మూడుపువ్వులు ఆరు కాయలుగా సాగుతుంది. పల్లెలు, పట్టణాలు, నగరాలలో గుర్తింపు లేని వాటర్ ప్లాంట్‌లు పుట్టగొడుగుల్లా పుట్టుకు వచ్చి ప్రజల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తున్నాయి. అనుమతులు లేకుండా నీళ్ల వ్యాపారం నడుస్తుంది. అధికారులు కూడా మామూళ్లకి ఆశపడి ఈ వాటర్ ప్లాంట్‌లవైపు చూడడం లేదు. ఒక్కో వాటర్ క్యాన్‌కి రూ.20 నుండి రూ.30 వరకు వసూలు చేయడం జరుగుతుంది. మినరల్ నీళ్లు తాగడం వల్ల కీళ్ల నొప్పులు,అనారోగ్యం బారిన పడుతున్నారు. వాటర్ క్యాన్‌లనుశుభ్రం చేయకపోవడం వల్ల అడుగుభాగంలో నాచు లాంటి పచ్చని పదార్థం పేరుకుపోయి ఆ నీళ్లు ప్రజలు తాగడానికి వాడడం వలన విరోచనాలు కావడం జరుగుతుంది. అనుమతి లేని వాటర్ ప్లాంట్‌లను అధికారులు తక్షణమే సీజ్ చేసి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

## సిబిఐ దర్యాప్తు ఎందుకు?

వివేకానంద రెడ్డి హత్య తర్వాత రక్తపుమరకలు ఎవరు తుడిచారోఅందరికీతెలుసు అనిరాష్ట్రప్రభుత్వ సలహాదారు మీడియా ముందుకు వచ్చారు. నిజమే హత్యను గుండెపోటుగా చెప్పడం నారాసుర రక్తచరిత్రకథనాలు రాయించడం, కేంద్రహోంమంత్రికి తప్పుడు ఫిర్యాదు ఇవ్వడం ఇవన్నీ కూడా రాష్ట్ర ప్రజలకు ముఖ్యంగా పులివెందుల ప్రజలకు తెలుసు. పాలకులకు పూర్తి వివరాలు తెలుసు. అయినా కేసు దర్యాప్తు సిబిఐకి ఎందుకు వెళ్లింది.మరలఆదర్యాప్తు పక్కరాష్ట్రంనుంచి ఎందుకు చేయాల్సి వచ్చిందో మాత్రం ప్రజలకు తెలియదు. సిబిఐ వారు దర్యాప్తు చేపట్టిన నాడే పత్రికల్లో హత్యకు సంబంధించిన సమాచారం తెలిసినవారు ఇవ్వవలసిందిగా పత్రికల్లో ప్రకటన ద్వారా కోరారు. మరి ఆనాడు సజ్జల రక్తపు మరకలతో సహా ఆయనకు తెలిసిన సమాచారం సిబిఐకి ఎందుకు ఇవ్వలేదు.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

## బోగీల సంఖ్య పెంచాలి

ఉన్నత తరగతి ప్రజలు ప్రయాణించే రైళ్లు ఎక్కువగా అన్ని మార్గాల్లో ప్రవేశపెడుతున్నారు.ప్యాసింజర్ రైళ్లను రద్దుచేసి అవే రైళ్లను ఎక్స్‌ప్రెస్ రైళ్లుగామార్చి సాధారణ బోగీలను తగ్గించడంతో పేద ప్రజలు రైళ్లలో ప్రయాణించడం కష్టదాయకంగాఉంది. సామాన్య ప్రజలుప్రయాణం చేసే ప్యాసింజర్ రైళ్ల సంఖ్య పెంపుతోపాటు సుదూర ప్రాంతాలకు వెళ్లే రైళ్లలో సాధారణ బోగీలు, పరిశుభ్రంగా ఉండే మూత్రశాలలు ఏర్పాటు చేయాలి.

-ఆళవందార్ వేణుమాధవ్, హైదరాబాద్

# ప్రాంతీయ పార్టీలు ఆత్మపరిశీలన చేసుకోవాలి!

అశోక్ దానవత్

రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడుతున్నవేల అన్ని రాజకీయ పార్టీలు ఓటర్లను వారి పార్టీలవైపు ఆకర్షించుకునే విశ్వప్రయత్నాలు చేస్తున్నాయి. అయితే దీనికోసం రాష్ట్రంలో అధికారంలో ఉన్న భారత రాష్ట్ర సమితి పార్టీ నాయకులు వారి అధికార పార్టీ ప్రారంభించిన, అమలు చేసిన సంక్షేమ పథకాల గురించి గొప్పగా చెప్పుకుంటే, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులూ వారి పార్టీ అధికారంలోకి వస్తే చేయబోయే కార్యక్రమాల గురించి, బిజెపి, బిఆర్‌ఎస్ ప్రభుత్వాల వైఫల్యాలు గురించి ప్రజల్లో ఎండగడుతున్నారు.అయితే ఇది సాధారణంగా ఏరాష్ట్రంలో, ఏ దేశంలో అయినా ఎన్నికలు జరిగేటప్పుడు జరిగే మామూలు సర్వసాధారణ ప్రక్రియ. అయితే కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీ ఈ సారి తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి రాదు అని తెలిసినా తమ పార్టీ తెలంగాణలో చెప్పుకోదగ్గ సీట్లు తెచ్చుకొని దక్షిణ భారతదేశంలో తమ ఉనికిని చాటుకోవాలని అనేక విధాలుగా ప్రజలను ఆకట్టుకునే ప్రయత్నాలు చేస్తుంది. ఈ ప్రయత్నాలు అందరు చేసేవే అయితే ఈసారి ఎప్పుడు లేని విధంగా కొత్తగా అసలు ఏం జరుగుతుంది? మునుపెన్నడూ లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలోనే కాకుండా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్నప్పుడు లేని ఈస్థాయి మతవిద్వేశం ఇప్పుడు ఈఎన్నికలకే పునాదులుగా ఎందుకు మారుతుంది? అనే అనేక ప్రశ్నలకు సమాధానాలు కావాలి. అది ఎలాఉన్నా ఈ మత రాజకీయాలు ఇప్పుడు పుట్టుకొస్తున్నాయా అంటే దాని జవాబుకాదు అనే చెప్పాల్సి వస్తుంది. ఎందుకంటే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా అక్కడక్కడ మతఘర్షణలు మనం చూశాం. అయితే ఈ ప్రస్తుత మత విద్వేష రాజకీయాలు దేశంలో తారాస్థాయిలో ఉన్నాయని మనం రోజూ పేపర్లలో మీడియా ఛానళ్లలో చదువుతూ, వింటూనే ఉన్నాం. అయితే ఇది ప్రత్యేకంగా అధ్వానస్థితి స్థాయిలో ఉత్తరాది రాష్ట్రాలలో ఉన్న విషయం మనం గ్రహిస్తూనే ఉన్నాం. అంతేకాకుండా ఈ మత రాజకీయాలు ప్రధానంగా ఉత్తరాది రాష్ట్రాల్లో ఉదాహరణకు ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, గుజరాత్, మహారాష్ట్ర, రాజస్థాన్, ఉత్తరాఖండ్, ఇంకా ఇతరరాష్ట్రాల్లో ఎక్కువ ఉన్నది అనేది అనేక విశ్వవిద్యాలయాలు,పరిశోధనలు చేసేసంస్థలు అనేక సందర్భాల్లో తెలియచేశాయి. అయితే దీనికి అనేక కారణాలున్నాయి. అది పక్కన పెడితే దక్షిణాది రాష్ట్రాలు నార్త్ ఈస్ట్ రాష్ట్రాలలో హిందుత్వ మత విద్వేష రాజకీయాలు, వాటి ప్రభావం చాలాతక్కువగా ఉంది అనేది చాలా మేరకు మనకు తెలుసు. అందుకే మత విద్వేషాలను సృష్టించే రాజకీయ పార్టీకి ఇక్కడ పలుకుబడి తక్కువ. అంతేకాకుండా ఉత్తరాది రాష్ట్రాలతో పోల్చుకుంటే దక్షిణాది రాష్ట్రాల్లో సంక్షేమం, ప్రజల్లో తిరుగుబాటుతనం, విద్యావైద్యం, ఇటువంటి అనేక విధానాలలో దక్షిణాది రాష్ట్రాలు సాధారణంగా ముందు వరుసలో నిలుస్తాయి. ఇంకా ఓ కొద్దిశాతం ఓటర్లు అటువంటి పార్టీలను ఆదరించడం అంతంత మాత్రమే. అయితే ఇప్పుడు తెలంగాణ ప్రత్యేకంగా చూసినప్పుడు ఎన్నికల వరకు బిజెపి పార్టీకి పెద్దస్థాయిలో సీట్లే లేని విషయం మనందరికీ తెలిసిందే. సాధారణంగా ఏ పార్టీ అయినా ప్రజాస్వామ్యంలో ప్రజాస్వామ్య విలువలకు కట్టుబడి ఎన్నికల్లో పాల్గొని విజయం సాధిస్తే అందులో ఎటువంటి ఇబ్బంది ఎవరికి ఉండదు. అయితే బిజెపి దానికి విరుద్ధంగా మతవిద్వేషాలను రెచ్చగొట్టి హిందూ ఓట్లను ఆకర్షించే విశ్వప్రయత్నాలు చేస్తుంది. ఇందుకు ఉత్తరాది రాష్ట్రాలే నిదర్శనం. మతవిద్వేషాలు రెచ్చగొట్టి అనేకసార్లు బిజెపి రాజకీయ లబ్ధి పొందింది. దీనికి అనేక రుజువులున్నాయి. దీనికి ప్రధాన ఉదాహరణ ఏప్రిల్ చివరివారంలో చేవెళ్ల నియోజకవర్గంలో కేంద్రహోంశాఖమంత్రి అమిత్‌షా ఇచ్చిన ఉపన్యాసమే. అయితే ముస్లిం సమాజ రిజర్వేషన్లను తెలంగాణలోని దళిత గిరిజన, బిసి ఇతర కులాలకు కలిపి ఎస్సీ,ఎస్టీ బిసిల రిజర్వేషన్ శాతం పెంచనున్నారు. అయితే నిజానికి మనం ఇక్కడ గ్రహించవలసిన విషయం ఏమిటంటే నిజంగా బిజెపికి అంత ప్రజాసంక్షేమం అణగారిన వర్గాల సంక్షేమం గురించి చిత్తశుద్ధిఉందా? ఈ మాట ఎందుకు అనాల్సివస్తుందంటే దాదాపు తొమ్మిదేళ్ల నుంచి కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ కుల జనగణమన చేయాలంటే మాట కూడా మాట్లాడడం లేదు. ముందుకు రావడం లేదు. అటువంటి ఆపార్టీ నిజంగా దళిత, గిరిజన, బిసి ప్రజల సంక్షేమం గురించి ఆలోచిస్తుందా? ఇంకా చెప్పుకుంటూపోతే తొమ్మిదేళ్లలో వీళ్లు కేంద్రంలో అధికారంలో ఉండి గొప్పగా చెప్పుకోదగ్గ సంక్షేమ పథకాలు ఒకటి లేవు. కేవలం అదానీ, అంబానీ, ఇతర కార్పొరేట్ సంస్థలకు దాసీలుగా మారి ఉన్న ప్రజారంగ సంస్థలను ప్రైవేట్ పరం చేసి ప్రజాధనాన్ని, ప్రజల కష్టార్జితాన్ని బడా కార్పొరేట్ సంస్థలకు మళ్లిస్తున్నారు.ఇంతేకాకుండా దేశవ్యాప్తంగా బిజెపి పార్టీ నాయకులు ప్రజల్లో ఒక ఆందోళనకలిగించే వాతావరణం సృష్టించారు. ఇందులో అణగారిన కులాలవర్గాల ప్రజలే అధికంగా నష్టపోతున్నారు. ఈ మత విద్వేషాలు కేవలం బిజెపి పార్టీ, వారి నాయకులకు మాత్రమే లబ్ధి చేకూరుస్తుంది. ఇదంతా పక్కనపెడితే నిజానికి బిజెపి ప్రభుత్వం అధికారంలో ఉన్నరాష్ట్రాల్లో చూసుకుంటే సంక్షేమం ఎక్కడ పెద్ద చెప్పుకోదగ్గ స్థాయిలో కనబడదు. సంక్షేమ పథకాలున్నా అవి దయనీయస్థితిలో నత్తనడకన అమల్లో ఉన్నాయి. ఉదాహరణకి ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, గుజరాత్ మహారాష్ట్ర లాంటి రాష్ట్రాల్లో దివ్యాంగుల, వితంతు మహిళల, సీనియర్ సిటిజన్ల ఆసరా పెన్షన్లు ఇప్పటికీ రూపాయిలు వెయ్యి దాటకుండా ఉన్నాయి. ఇదే కాకుండా ఇంకా అనేక, సంక్షేమ పథకరంగాల్లో బిజెపి పార్టీ దక్షిణాది రాష్ట్రాలతో పోల్చుకుంటే వెనుకంచిలోఉంది.అయితే ఇప్పుడున్న పార్టీలు ఏమైనా గొప్పగా చేస్తున్నాయా?అంటే వేరే దేశాలతో పోల్చినప్పుడు గొప్పగా చేయలేకపోయి ఉండొచ్చుకానీ ప్రస్తుతం దేశంలో ఉన్నఇతర రాష్ట్రాలదౌర్భాగ్య పరిస్థితి కంటే ఇక్కడున్న ప్రాంతీయ పార్టీ కొద్దోగొప్పో సంక్షేమానికి ప్రధానప్రాధాన్యత ఇస్తుంది. అనేది గ్రహించవలసిన అవసరం కూడా ఉంది. అంతేకాకుండా ఇక్కడ అధికారంలో ఉన్నపార్టీ కూడా తమ ఆత్మపరిశీలన చేసుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఈ రాష్ట్ర సాధన కోసం అనేక వర్గాల ప్రజలు తమ ప్రాణాలను త్యాగం చేశారని గుర్తించవలసిన అవసరం ఉంది. ●

ఎడిట్ పేజీకి..
ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఢిల్లీ అధికారాలపై కేంద్రం ఆర్డినెన్స్‌కు వ్యతిరేకంగా పోరు

## రాజ్యసభలో బిల్లు వీగిపోయేందుకు విపక్ష ఐక్యతకోసం కృషి: అరవింద్‌కేజ్రీవాల్‌తో నితీష్‌కుమార్ భేటీ

**న్యూఢిల్లీ, మే 21:** ఢిల్లీలోని ఆప్‌ప్రభుత్వాన్ని ఇబ్బందులకు గురిచేసేందుకు కేంద్రం హడావుడిగా తెస్తున్న ఆర్డినెన్స్‌ను రాజ్యసభలో ఆమోదం పొందకుండా కృషిచేయాలని బీహార్ సిఎం నితీష్‌కుమార్ ఢిల్లీ సిఎం అరవింద్‌కేజ్రీవాల్‌కు స్పష్టం చేసారు. 2024 ఎన్నికలకుగాను దేశంలోని ప్రతిపక్షాలన్నింటినీ ఏకంచేసేందుకు నడుంకట్టిన నితీష్‌కుమార్ ఆదివారం ఢిల్లీలో ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌ను కలిసి చర్చలుజరిపారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు అమలుకాకుండా ఉండేందుకు గాను హడావిడిగా ఆర్డినెన్స్‌ను తెచ్చేందుకు కేంద్రంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం కసరత్తులుచేయడాన్ని ఇద్దరునేతలు సీరియస్‌గా చర్చించారు. రాజ్యసభలో ఈ బిల్లు వీగిపోయేలా [illegible] ఎన్నికలకు ముందు రిఫరెండమ్‌గా నిలుస్తుందని ఈఇద్దరునేతలు భావించారు. ఢిల్లీ ప్రభుత్వం పరంగా వరుసగా తలెత్తుతున్న సమస్యలపై పోరాడేందుకు బీహార్‌సిఎం తాను సంపూర్ణ మద్దతు నిస్తానని నితీష్‌కుమార్ ప్రకటించారు. అలాగే ఇదే భేటీలో డిప్యూటీ సిఎం తేజస్వియాదవ్‌కూడా పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వం ఢిల్లీప్రజల్లో అన్యాయంపై పోరాడతామని పిలుపునిచ్చారు.



బిల్లురూపంలో రాజ్యసభకు రానున్న ఈ బిల్లును పూర్తిగా వీగిపోయేలాచేయాలని అందుకు అన్ని ప్రతిపక్షాలు ఏకమవ్వాలని ముందుకురావాల్సిన అవసరం ఉందని నితీష్‌సూచించారు. ఈ బిల్లు వీగిపోవడంద్వారా 2024 ఎన్నికల్లో బిజెపి మళ్లీ అధికారంలోకి రాలేదన్న సందేశం వెళ్లేలా చేయాలని నితీష్‌కుమార్ కేజ్రీవాల్ చర్చల్లో ప్రస్తావనకు వచ్చిందని సమాచారం. ఎన్నికైన ప్రభుత్వ అధికారాలను కేంద్రం ఎలా దుర్వినియోగంచేస్తుందని, లెఫ్ట్‌నెంట్ గవర్నర్లు కేంద్ర ప్రతినిధులుగా రాజ్యాంగబద్ధంగా ఉండాల్సిన ఎల్జీలు పార్టీపాలిత నిధులుగా వ్యవహరిస్తున్నా న్నారు. సుప్రీంకోర్టు స్వయంగా ఢిల్లీప్రభుత్వానికి అధికారాలు ఉంటాయని స్పష్టం చేసిందని మీరు ఆ అధికారాలు ఎలా లాక్కుంటారని నితీష్ కుమార్ ప్రశ్నించారు. [illegible]



# ఎల్‌సాల్వడార్ స్టేడియంలో తొక్కిసలాట: 12 మంది మృతి

## వందలాది మందికి గాయాలు

**శాన్‌సాల్వడార్(ఎల్‌సాల్వడార్), మే 21:** ఫుట్‌బాల్‌మ్యాచ్ చూసేందుకు వచ్చిన ప్రేక్షకులు ఒక్కసారిగా స్టేడియంలోకి దూసుకుని రావడంతో జరిగిన తొక్కిసలాటలో 12 మంది చనిపోయారు. మరికొందరికి తీవ్ర గాయాలయ్యాయి. [illegible]



## 32వ వర్ధంతిసందర్భంగా రాజీవ్‌గాంధీకి ఘననివాళి

**న్యూఢిల్లీ, మే 21:** దివంగత ప్రధానమంత్రి రాజీవ్‌గాంధీ 32వ వర్ధంతి సందర్భంగా దేశవ్యాప్తంగా ఆయనకు పార్టీకేడర్ నివాళులర్పించింది. ఎఐసిసి మాజీ అధ్యక్షురాలు రాజీవ్ సతీమణి సోనియా గాంధీ, కుమారుడు రాహుల్, కుమార్తె ప్రియాంక గాంధీలు వీర్‌భూమిలో దివంగత ప్రధానమంత్రికి ఘనంగా నివాళులర్పించారు. పార్టీ అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖార్గే ఇతర కాంగ్రెస్ పార్టీ జాతీయ కార్యవర్గ ప్రతినిధులుసైతం వీర్‌భూమిలో రాజీవ్‌సమాధి వద్ద నివాళులర్పించారు. ఈసందర్భంగా జరిగిన ప్రార్థనల్లో రాజీవ్‌కుటుంబంతోపాటు పలువురు కాంగ్రెస్‌నేతలు పాల్గొన్నారు. ఈసందర్భంగానే రాహుల్ తన ట్విట్టర్‌ఖాతాలో భావోద్వేగమైన పోస్టు పెట్టారు. నాన్నా ఒక ప్రేరణరూపంలో జ్ఞాపకాలుగా మీరు సదా నాతోనే ఉన్నారు అని రాసారు. దీనితోపాటు రాజీవ్ జ్ఞాపకాలను గుర్తుచేసే ఒకవిడియోను కూడా ఆయన పోస్టుచేసారు. 1944 ఆగస్టు 20వ తేదీ రాజీవ్ జన్మించారు. తల్లి ఇందిరా గాంధీ హత్య తర్వాత 1984లో పార్టీ ఇన్‌ఛార్జిగా బాధ్యతలు స్వీకరించారు. 40 సంవత్సరాలవయసులోనే 1984అక్టోబరులోప్రధానిగా బాధ్యతలుచేపట్టి రికార్డు సృష్టించారు. 1989అక్టోబరు రెండువరకూ ఆయన ప్రధానిగా కొనసాగారు. 1991 మే21నతమిళనాడులోని శ్రీపెరంబుదూరులో ఉగ్రసంస్థ ఎల్టీటిఇ బృందం నిర్వహించిన ఆత్మాహుతిదాడిలో రాజీవ్ పరమపదించారు. అలాగే రాష్ట్రాల్లో కూడా పిసిసి కార్యాలయాల్లో రాజీవ్‌కు ఘననివాళి అర్పించారు. పిసిసి అధ్యక్షులతోపాటు కార్యవర్గం ఇతర ప్రముఖనేతలందరూ రాజీవ్‌కు నివాళి కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

## కార్‌రేసింగ్‌లో కాల్పులు మెక్సికోలో పది మంది మృతి

**మెక్సికోసిటీ, మే 21:** ఉత్తర మెక్సికోలోని బాజా కాలిఫోర్నియాలో కొనసాగుతున్న ఒక కార్‌రేసింగ్‌లోజరిగిన కాల్పుల్లో పది మంది రేసర్లు మరణించారు. మధ్యాహ్నం 2.18 గంటలసమయంలో ఈ కాల్పులుజరిగాయి. అన్నిసీజన్లలోను తట్టుకునేవిధంగా కార్‌రేసింగ్‌ను శాన్ విసెంటే ప్రాంతంలో నిర్వహిస్తున్నారు. ఎన్సెనాడానగరపరిధిలో ఉన్న ఈప్రాంతంలో జరుగుతున్న ఈ రేసింగ్ అత్యంత ఉత్కంఠగా కొనసాగుతున్న దశలో పొడవాటి తుపాకులు ఒక బూడిదరంగు వ్యాన్‌నుంచి బయటికి వచ్చి గ్యాస్‌స్టేషన్ వద్ద రేసింగ్‌లో పాల్గొన్న అభ్యర్థులపై కాల్పులుజరపడం ప్రారంభించాయి. ప్రతి ఏటా రెండురోజులపాటు ఈ రేసింగ్‌నిర్వహిస్తారు. ఈ రేసింగ్‌ను అక్కడి భాషలో కాచానిల్లాజో అని పిలుస్తారు. బాజా కాలిఫోర్నియాలోని శాన్‌విసెంటే నగరంలో ప్రతి ఏటా నిర్వహిస్తారు. ఈ ప్రాంతంలో కేవలం నాలుగువేలమంది మాత్రమే జనాభా నివసిస్తారు. కాల్పులకు తెగబడింది, కాల్పుల్లో చనిపోయిన వారి వివరాలపై ఆరాతీస్తున్నట్లు తెలిపింది. గత ఏప్రిల్‌లో కూడా సాయుధ దుండగులు ఒక చిన్నారితోపాటు మరో ఆరుగురిపై కాల్పులుజరిపి హత్య చేసారు. మధ్య మెక్సికో రాష్ట్రం గువాంజువాటోలో ఈ కాల్పులుజరిగాయి. ఈప్రాంతంలో డ్రగ్స్ మాఫియా హింస ఎక్కువ కొనసాగుతోంది. డ్రగ్‌మాఫియా ముఠాలు మెక్సికోలో ఇటీవలికాలంలో ఒకరిపై ఒకరు భీకరంగా కాల్పులుజరుపుకుంటున్న సంగతి తెలిసిందే. ఈ సంఘటనపై బాజా కాలిఫోర్నియా రాష్ట్ర ఆటార్నిజనరల్ కార్యాలయంతో నిత్యం టచ్‌లోనే ఉన్నామని, సమగ్ర దర్యాప్తుకు ఆదేశించినట్లు తెలిపారు. మెక్సికో, ప్రభుత్వ అటార్నిజనరల్ కార్యాలయం కూడా దర్యాప్తును వేగవంతంచేయాలని ఆదేశించింది. ప్రస్తుతం సంఘటన ప్రాంతంలో మున్సిపల్ అధికారులు, పోలీస్, మెరైన్‌సిబ్బంది, అగ్నిమాపక సిబ్బంది, మెక్సికన్ రెడ్‌క్రాస్ ఇతరదర్యాప్తు ఏజెన్సీలు మొత్తం అక్కడకు చేరుకుని దర్యాప్తు ప్రారంభించాయి.

## కర్ణాటక ధీమాతో ఎన్నికలు జరిగే రాష్ట్రాలపై హైకమాండ్ ఫోకస్

### 24న ఖర్గే అధ్యక్షతన నాలుగు రాష్ట్రాల ప్రతినిధులతో సమావేశం



**న్యూఢిల్లీ, మే 21:** కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లోకాంగ్రెస్ అనూహ్య విజయం తర్వాత ఇపుడు కాంగ్రెస్ హైకమాండ్ ఇతర ఎన్నికలకు వస్తున్న రాష్ట్రాలపై ఫోకస్ పెంచింది. వచ్చే ఏడాది జరగన్నున సార్వత్రిక ఎన్నికలకు సైతం తన ఓటుబ్యాంకును పటిష్టంచేసుకునే కసరత్తుల్లో నిలిచింది. తెలంగాణ, మధ్యప్రదేశ్; ఛత్తీస్‌ఘర్; రాజస్థాన్ రాష్ట్రాల్లో పార్టీ పరిస్థితిని చర్చించేందుకు ఈనెల 24వ తేదీ సమీక్ష సమావేశం ఏర్పాటుచేసింది. రాన్నున అసెంబ్లీ ఎన్నికలకుగాను పార్టీని సిద్ధంచేసేవిధంగా కసరత్తులు ఉంటాయని తెలుస్తోంది పార్టీ అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే ఈ సమావేశం నిర్వహిస్తారు. పార్టీ పదవులపై సీనియర్ నాయకుల్లో జరుగుతున్న అంతర్గతపోరుపైనా కూడా చర్చించి పరిష్కరించాలని, దక్షిణాదిలో సాధించిన భారీ విజయాన్ని వేడుకగా నిర్వహించాలన్న అభిప్రాయం కూడా నెలకొంది. వారంరోజులపాటు ముఖ్యమంత్రి అభ్యర్థి నిర్ణయం కొనసాగడం కారణంగా ఏర్పడిన పార్టీ ప్రతిష్టంభనను కూడా తొలగించాలని చూస్తున్నారు. కర్ణాటకలో ఇద్దరు శక్తివంతమైన నాయకులమధ్య జరిగిన ఈ ప్రతిష్టంభన విపక్షాలకు ప్రధాన విమర్శనాస్త్రంగా మారకుండా జాగ్రత్తలుపడినా రాజస్థాన్‌లో ఇపుడు సచిన్‌పైలట్ పోరు పార్టీకి కొంత మచ్చతెస్తోంది. ఆయన తన రాజకీయ భవిష్యత్తు ఏమిటన్నది హైకమాండ్‌కు ఇప్పటికే సంకేతాలిచ్చినట్లు అంచనా. కాంగ్రెస్ రాష్ట్ర ఇన్‌ఛార్జి సుఖ్‌జీందర్‌సింగ్ రణ్‌ధావా పార్టీ అసమ్మతినేతలను బహిష్కరించదని, అయితే పార్టీలు మారినతర్వాత నాయకులు ఏవిధంగా వ్యవహరిస్తున్నదిమాత్రం పరిగణనలోనికి తీసుకుంటుందని చెప్పారు. మధ్యప్రదేశ్‌లో జ్యోతిరాదిత్య సింధియా తిరుగుబాటుతో కాంగ్రెస్ ప్రభుత్వం భారీ నష్టం చవిచూసింది. 22 మంది పార్టీ ఎమ్మెల్యేలు కూటమికట్టడంతో 15 నెలల కమల్‌నాథ్‌ప్రభుత్వాన్ని 2020లో కుప్పకూల్చారు. ఇక్కడ తిరుగుబాటు ఎమ్మెల్యేలు బిజెపి టికెట్‌పై మళ్లీ ఎన్నికకావడం పార్టీకి కొంత అడ్డంకిగానే మారుతోంది. గడచిన రెండుదశాబ్దాలపాటు రాష్ట్రంలో బిజెపి పాలనలో ప్రభుత్వ వ్యతిరేకత భారీ స్థాయిలో ఉందని ఈ వ్యతిరేకతను సొమ్ముచేసుకోవాలనిచూసినా తిరుగుబాటు ప్రభావం ఇప్పటికీ పార్టీకి పెద్ద సమస్యగా మారుతోంది.

ఇక తెలంగాణ కాంగ్రెస్‌పార్టీ కెసిఆర్ ఆధ్వర్యంలోని భారత్‌రాష్ట్రసతిమిని అధిగమించగలదన్న ధీమా ఉన్నా రానున్న సార్వత్రిక ఎన్నికలకు మొత్తం విపక్షాలను ఐక్యంచేయడం ఇక్కడ కొంత సమస్యగానే మారుతోందని హైకమాండ్ దృష్టికి వచ్చింది. మొత్తంగా రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగానిర్వహించిన భారత్‌జోడో యాత్ర పార్టీకేడర్‌లో ఉత్తేజం పెంచింది. కర్ణాటక విజయానికి భారత్‌జోడో యాత్రే కీలకమని పార్టీ హైక మాండ్ భావిస్తోంది. దీనికితోడు అక్కడ నేతల సమిష్టికృషితోపాటు పార్టీ చీఫ్ శివకుమార్‌కృషిని కూడా పార్టీ హైకమాండ్ తక్కువ అంచనావేయడంలేదు. అందుకోసం ఇప్పటినుంచే త్వరలో ఎన్నికలకు రానున్న రాష్ట్రాలపై పార్టీని పటిష్టంచేసేదిశగా కాంగ్రెస్ ఇప్పటినుంచే ఫోకస్ పెంచుతోందని తెలుస్తోంది. అందుకోసమే 24వ తేదీ సమావేశం ఏర్పాటు చేసినట్లు పార్టీ కేంద్ర నేతల సమాచారం.

## మహిళా మంత్రుల్లేని సిద్దరామయ్య తొలికేబినెట్!



**బెంగళూరు, మే 21:** ఎనిమిది మంది కేబినెట్‌మంత్రులతో కొలువుదీరిన కర్ణాటక సర్కారులో తొలివిడత ఒక్క మహిళకు కూడా కేబినెట్ బెర్త్ దక్కకపోవడంపై విమర్శలు వస్తున్నాయి. సిఎంగా సిద్దరామయ్య, డిప్యూటిగా డికెశివకుమార్‌లతోపాటు ఎనిమిదిమంది కేబినెట్ మంత్రులుగా ప్రమాణస్వీకారం చేసారు. వీరిలో ముగ్గురు ఎస్‌సి కులాలకు చెందినవారయితే ఎస్టీ, లింగాయత్, క్రిస్టియన్, ముస్లిం మతాలకు చెందినవారు ఒక్కొక్కరుగా ఉన్నారు. దీన్నిచూస్తే అన్ని సామాజిక సమీకరణలకు న్యాయంచేసామన్న భావన కల్పించేందుకు తొలివిడత కేబినెట్‌కూర్పు జరిగినా మహిళలకు స్థానం కల్పించకపోవడంపై సర్వ త్రా విమర్శలు వెల్లువెత్తాయి. కర్ణాటక విజయంలో మహిళా ఓ టర్లపాత్ర ఎంతోకీలకంగా ఉంది. కాంగ్రెస్‌ప్రచారంలో ఎల్పీజీ ధరలపైనా, సంక్షేమపథకాలపైనా ఎక్కువప్రచారంచేసింది. దీనితో మహిళా ఓటర్లు పార్టీకి ఎక్కువ ఆదరణ చూపించారు. పార్టీకి గతంలో ఎన్నడూలేనివిధంగా ఓట్లు వేసినట్లు నిర్ధారణ అయింది. దీన్నిబట్టి మొదటి కేబినెట్‌లోనే మహిళను ఎంపికచేస్తారని మహిళా ఓటర్లు ఆశించారు. కానీ అదేమీ జరగలేదు. కొత్తగా ఎన్నికైన అసెంబ్లీలో పదిమంది మహిళలు ఉన్నారు. 224 మంది సభ్యులున్న సభలో వీరిశాతం నాలుగు మాత్రమే. కాంగ్రెస్, బిజెపనినుంచి నలుగురు, జెడిఎస్‌నుంచి ఒకరు, స్వతంత్రులుగా మరొకరు మహిళా ఎమ్మెల్యేలున్నారు. కాంగ్రెస్‌పార్టీ 11 మందిని, బిజెపి 12 మందిని జెడిఎస్ 13 మంది మహిళా అభ్యర్థులను పోటీకి దించింది. ఈ ప్రాతినిధ్యం బట్టిచూస్తేనేవారికి కేబినెట్‌లోకూడా ప్రాతినిధ్యం తక్కువగానే ఉంటున్నది. ఈసారి నెగ్గిన మహిళా ఎమ్మెల్యేలు అత్యున్నత స్థాయి విద్యార్హతలున్నవారే. కాంగ్రెస్‌పరంగాచూస్తే కరనీజ్ ఫాతిమా హిజబ్‌కు వ్యతిరేకంగా భారీ ఎత్తున ఆందోళన నిర్వహించారు. గుల్బర్గానుంచి ఎన్నికయ్యారు. నాయాన మోతమ్మ నేషనల్ లాస్కూల్ ఆఫ్ ఇండియా పూర్వ విద్యార్థిని ఎస్‌సికేటగిరీకి చెందినవారు. రూపకళ ఎం కూడా పోస్టుగ్రాడ్యుయేషన్ చదివారు. కోలార్ గోల్డ్‌ఫీల్డ్ సీట్‌నుంచి భారీ మెజార్టీతో ఎన్నికయ్యారు. శాసనసభ పరంగాచూస్తే అత్యంత సీనియర్ అయిన రెండుపర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిచిననాయకురాలు లక్ష్మీ ఆర్ హెబ్బాల్కర్. డిప్యూటి సిఎంకు అత్యంత నమ్మకస్తురాలిగా ఉంటూ వచ్చారు. మహిళా ఎమ్మెల్యే లతా మల్లికార్జున్‌కూడా అన్ని అర్హతలున్న అభ్యర్థే. కాంగ్రెస్‌తో సన్నిహిత సంబంధాలున్నవారే. కేబినెట్ బెర్తులకున్న పోటీలో మహిళలను ఎంతమాత్రం పరిగణనలోనికి తీసుకోలేదని కొందరు మహిళా హక్కుల నేతలు కూడా చెపుతున్నారు. తారాకృష్ణస్వామి అనే స్వచ్ఛందసంస్థ ప్రతినిధి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కేబినెట్ విస్తరణలో ఈ నలుగురికీ మంత్రిపదవులు ఇవ్వాలనిసూచించారు. తారా లాంటి హక్కుల కార్యకరక్తలే మరికొందరు మహిళలను కేవలం ఓటు బ్యాంకుగానే రాజకీయ పార్టీలుచూస్తున్నాయని విమర్శించారు. ఎన్నికల్లో పోటీకి కూడా మహిళా అభ్యర్థులను దామాషా ప్రకారం పెంచాలని సూచించారు. అలాగే కేబినెట్‌లో కూడా మహిళల సంఖ్య పెరగాలని సూచించారు. మహిళలతోపాటు సిద్దరామయ్య తొలి కేబినెట్‌లో అగ్రవర్ణాల ప్రతినిధి ఎవ్వరూ లేరు. వాస్తవానికి ఈఎన్నికల్లో బిజెపి అత్యధికంగా బ్రాహ్మణ కులానికి చెందిన వారిని ఎన్నికల్లో పోటీకి దించింది. కాంగ్రెస్‌పరంగాచూస్తే తక్కువేనని చెప్పాలి. ఇపుడు తొలికేబినెట్‌లో కూడా ఈ కులానికి ప్రాతినిధ్యంలేదని చెప్పాలి.



## అసోంలో ఇక టీచర్లకు డ్రెస్‌కోడ్..!

### జీన్స్, లెగ్గిన్స్, టీషర్టులపై నిషేధం

**గువాహతి, మే 21:** బోధనారంగంలోపనిచేసే ఉపాధ్యాయలకు ప్రత్యేకవస్త్రధారణ తప్పనిసరిగా ఉండాలని అసోం ప్రభుత్వం నిర్ణయించింది. విద్యార్థుల్లాగే ప్రభుత్వ ఆధ్వర్యంలో నడుస్తున్న అన్ని పాఠశాలల్లోని ఉపాధ్యాయులకు డ్రెస్‌కోడ్‌నిర్ణయించింది. జీన్స్, టీషర్టులు, లెగ్గిన్స్‌ను పూర్తిగా నిషేధిస్తూ అసోం పాఠశాల విద్యాశాఖ ఉత్తర్వులు జారీచేసింది. ఉపాధ్యాయులనుచూసి విద్యార్థులు ఎన్నో అంశాలను నేర్చుకోవాల్సి ఉంటుందని, వారి వస్త్రధారణకూడా పిల్లలపై ప్రభావంచూపుతుందని ఉత్తర్వుల్లోపేర్కొంది. అందుకే వారికి డ్రెస్‌కోడ్ తప్పనిసరి చేసినట్లు వెల్లడించింది. కొన్ని పాఠశాలల్లో ఉపాధ్యాయులు తమకు నచ్చిన దుస్తులతో హాజరవుతున్నటునలమ ఆదృష్టికి వచ్చిందని, ఇది ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదని, ఉపాధ్యాయులు విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలని, వృత్తికి గౌరవం తెచ్చేలా హుందాగా ఉండే దుస్తులు ధరించడం అవసరం అని పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి నారాయణ్ కౌన్వార్ తన ఉత్తర్వుల్లో వెల్లడించారు. ప్రభుత్వ ఆదేశాలను ధిక్కరించిన వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పురుషులు ఫార్మల్ షర్ట్, ఫ్యాంటులు ఉండాలని, మహిళలు హుందాగా ఉండే సల్వార్‌సూట్లు, చీరెలు సాంప్రదాయ వస్త్రాలుధరించాలని సూచించారు. టీచర్లు తమ విధులు నిర్వర్తిం చేటపుడు అన్ని రకాల మర్యాదలకు ఉదాహరణగా భావిస్తామని, కాబట్టి విధుల్లో మర్యాద, వృత్తినైపుణ్యం, గంభీరతను ప్రతిబింబించే వస్త్రధారణను అనుసరించడం అవసరమని విద్యాశాఖ కార్యదర్శి పేర్కొన్నారు.

# ఉక్రెయిన్‌లో బఖ్‌మత్‌నగరం రష్యా స్వాధీనం

## అదేమీ లేదని భీకరపోరు సాగుతోందన్న ఉక్రెయిన్

**క్యీవ్, మే 21:** తూర్పు ఉక్రెయిన్‌లో రష్యా బలగాలు ఉక్రెయిన్‌సేనలమధ్య సాగిన భీకర యుద్ధం కీలకదశకు చేరింది. సుదీర్ఘకాలంపాటుసాగినపోరులో బఖుమత్ నగరాన్ని స్వాధీనంచేసుకున్నట్లు రష్యా ప్రైవేటుసైన్యం ప్రకటించింది. రష్యా ఉక్రెయిన్ యుద్ధంలో ఇక్కడే ఎక్కువ కాలం సమయం పట్టిందని, శనివారం మధ్యాహ్నానికి నగరం మొత్తం తమ అధీనంలోకి వచ్చిందని రష్యాప్రైవేటుసైన్యం వాగ్నార్ వెల్లడించింది. వాగాన్నర్‌చీఫ్ యెవ్జెనీ ప్రిగోజిన్ ఒక విడియోను కూడా విడుదలచేసారు. అందులో ఆయన చుట్టూ అరడజనుమంది సైనికులు విధ్వంసమైన భవనాలు కనిపిస్తున్నాయి. బాంబుపేలుళ్ల శబ్దాలుకూడా వినిపించాయి. అయితే ఈప్రకటనను ఉక్రెయిన్ ఖండించింది. అక్కడ భీకరపోరు కొనసాగుతోందని, ఆదేశ రక్షణశాఖ ఉపమంత్రి హన్నా మలియార్‌తెలిపారు. పరిస్థితి సంక్లిష్టంగా ఉందన్నారు. బఖ్‌మత్‌లో గత 200 రోజులుగా రష్యా ఉక్రెయిన్‌సైన్యాలమధ్య భీకర యుద్ధం జరుగుతోంది. ఈ యుద్ధంలో రెండు వైపులా భారీ నష్టంజరిగింది. వేలాదిమందిచనిపోయి ఉంటారని భావిస్తున్నామని వివరించింది. కానీ రెండుదేశాలు కూడా అంతకుమించిన వివరాలను వెల్లడించలేదు. సాల్ట్‌మైనింగ్‌కు ప్రసిద్ధిచెందిన ఈ నగరంలో యుద్ధంప్రారంభానికి ముందు 70వేలమంది జనాభా ఉండేవారు. నెలల తరబడి యుద్ధం సాగడంతో చాలామంది నగరం వీడివెళ్లిపోయారు. బఖ్‌మత్‌పై రష్యా పట్టుసాధిస్తే డాన్‌బాస్‌లోని మరిన్ని భాగాలను స్వాధీనంచేసుకోడానికి మార్గం తెరుస్తుందని జెలెన్‌స్కీ స్వయంగా హెచ్చరించారంటే ఇది ఉక్రెయిన్‌కు ఎంతకీలకమో అర్థంచేసుకోవచ్చు. ఆర్టిలరీ వైమానికదళ సదరన్‌విభాగం సహకా రంతో వాగ్నార్ దళాల చర్యల ఫలితంగా ఆర్టెమోవ్స్క్ నగరం బఖ్‌మత్ విముక్తి పూర్తి అయిందని రష్యా రక్షణ శాఖ వెల్లడించింది. బఖ్‌మత్‌లో పట్టుసాధిం చడంతో వాగ్నార్‌దళాలకు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్‌పుతిన్ అభినందనలు తెలిపారు. జపాన్‌లో జీ7 దేశాల సదస్సు సందర్భంగా హీరోషిమాకు వెళ్లిన ఉక్రె యిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ అమెరికా అధ్యక్షుడు జోబైడెన్‌ను కలిసిన వెనువెంటనే రష్యా ఈ ప్రకటన చేయడం గమనార్హం.



# ఒక్కరోజులో కరోనా కేసులు 754, మృతులు 6

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే21:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 754 కేసులు నమోదయ్యాయి. మృతి ఆరుగురు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,86,461కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,46,514మంది కోలుకోగా 8115మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు

### దేశంలో మొత్తం బాధితులు 4,49,86,461

దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,832చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.80 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 81,68,814కి చేరగా, 80,19,780మంది వరకు కోలుకున్నారు. 1,48,549మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటివ్ కేసులసంఖ్య 69,04,943కి చేరింది. అందులో 68,30,141మంది కోలుకున్నారు. 71,915మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 40,88,081కి చేరింది. అందులో 40,47,484మంది కోలుకున్నారు. 40,354మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య 36,10,394కి చేరింది. అందులో 35,72,202 మంది కోలుకున్నారు. 38,079మంది మరణించారు.

# ప్రపంచదేశాల్లో 68.89 కోట్లకు చేరిన వైరస్ కేసులు

## 68.79 లక్షలకు పెరిగిన మరణాలు



**జెనీవా, మే 21:** కరోనా కొత్తకేసులు ప్రపంచదేశాల్లో మళ్లీ ఊపందుకుంటున్నాయి. ప్రతినిత్యం ఎక్కడో ఒక చోట కొత్తకేసులు వెలుగులోకి వస్తున్నాయి. ఆదివారం నాటికి మొత్తం కేసులు 68.89 కోట్లకుపైగా ఉంటే వారిలో 68.79 లక్షలమంది చనిపోయారు. మరో 38,518 మందిపరిస్థితి విష మించింది. ప్రతిపదిలక్షలమంది జనాభాలో 88,387 మందికి వైరస్ సోకుతుంటే 883 మందిచనిపోతున్నట్లు అధ్యయనాలు చెపుతున్నాయి. ఇక రికవరీలపరంగాచూస్తే మొత్తం 66.13 కోట్లకుపైగా రికవరీలుంటే మరో 2.07కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.92 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 20.59 లక్షలమంది చనిపోయారు. మరో 5868 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 24.52 కోట్లవరకూ ఉన్నాయి. వీరుకాకుండా మరో 19.99 లక్షలమంది ఆసుపత్రుల్లోనే ఇప్పటికీ కొనసాగుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో 12.66 కోట్లమందికిపైగా బాధితులుంటే వారిలో7 16.32 లక్షలమంది చనిపోయారు. మరో 6263మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.25 కోట్లకుపైగా ఉంటే మరో 25.27 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటం చేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.72 కోట్లకుపైగా కరోనాబాధితులుంటే వారిలో 15.46 లక్షలమందిచనిపోయారు. మరో 15,630 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 20.09 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.47కోట్లమంది వరకూ ఇప్పటికీ వైరస్‌తోపోరాటం చేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో 6.86 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 13.55 లక్షల మందిచనిపోయారు. మరో 10,123 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.64కోట్లకుపైగాఉంటే మరో 8,57,056 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా కరోనా బాధితులుంటేవారిలో 2,58,762మంది చనిపోయారు. రికవరీలు 1.21కోట్లకుపైగా నమో దుకాగా మరో 4,70,264 మంది పరిస్థితి విషమించిందని తేలింది. 19 ద్వీపకల్పదేశాలపరంగా చూస్తే మొత్తం 1.43 కోట్లకుపైగా నమోదుకాగా మరో 27,779 మందిచనిపోయారు. రికవరీలు 1.41 కోట్లకుపైగా ఉంటే మరో 1,43,857 మంది పరిస్థితి ఆందోళనగా ఉన్నట్లు ఆదేశాలు హెల్త్ బులిటెన్లలో వెల్లడించాయి.

# సింగరేణి కార్మికులకు పెరగనున్న వేతనాలు

**హైదరాబాద్, మే 21, ప్రభాతవార్త:** సింగరేణి కాలరీస్‌లో పనిచేస్తున్న కార్మికులకు వేతనాలు పెరగనున్నాయి. ఈ మేరకు దీనికి సంబధించి కోల్ ఇండియా లిమిటెడ్‌కు సింగరేణి యజమాన్యాలు, జాతీయ కార్మిక సంఘాల మధ్య 11వ వేతన ఒప్పందం కుదిరింది.

ఈ ఒప్పందం ఐదేళ్ల పాటు అమల్లో ఉంటుంది. వచ్చే జూన్ నెల నుండి కొత్త వేతనాలు అమల్లోకి రానున్నాయి.

పెరిగిన వేతనాల ప్రకారం కేటగిరి-1 ఉద్యోగులకు బేసిక్ పే 26,293 రూపాయల నుండి 39,690 రూపాయలకు పెరగనుంది. దీంతో పాటు, అలవెన్సులను 25 శాతానికి పెంచుతూ నిర్ణయం తీసుకుంటూ ఒప్పందంలో పేర్కొన్నాయి.

## నేడు టిపిసిసి విస్తృతస్థాయి సమావేశం

**హైదరాబాద్, మే 21, ప్రభాతవార్త:** టిపిసిసి విస్తృతస్థాయి సమావేశం సోమవారం జరగనుంది. మధ్యాహ్నం 3 గంటలకు గాంధీభవన్ ప్రకాశం హాల్‌లో టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మాణిక్‌రావు ఠాక్రేతోపాటు సీనియర్ నేతలు పాల్గొంటున్నారు. ఈ సమావేశంలో తాజా రాజకీయ పరిణామాలు, భవిష్యత్తు కార్యాచరణపై చర్చ జరపనున్నట్లు తెలిపారు. ప్రస్తుతం రాష్ట్ర పరిస్థితులతో పాటు దేశవ్యాప్తంగా నెలకొన్న పరిస్థితులు, అదే విధంగా కర్ణాటక ఫలితాలు, భవిష్యత్తులో చేయబోయే కార్యక్రమాలపై నేతలు విస్తృతంగా చర్చించనున్నారు. ప్రధానంగా బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు ప్రజలను ఏవిధంగా మోసం చేస్తున్నాయో అన్న అంశాలను చర్చించి, ప్రజల్లోకి ఏవిధంగా ముందుకువెళ్లాలన్న అంశాలను చర్చించనున్నారు.

## మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీకి కాంగ్రెస్ నేతల నివాళులు

**హైదరాబాద్, మే 21, ప్రభాతవార్త:** మాజీ ప్రధానమంత్రి రాజీవ్‌గాంధీ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ నేతలు ఘనంగా నివాళులు అర్పించారు. రాజీవ్‌గాంధీ వర్ధంతి సందర్భంగా సోమాజీగూడ చౌరస్తా వద్ద ఆయన విగ్రహానికి పూల మాలలువేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎఐసిసి కార్యదర్శి రోహిత్‌చౌదరి, సీనియర్ నేతలు వి.హనుమంతరావు, నిరంజన్, సికిందరాబాద్ డిసిసి అనిల్‌కుమార్, ఖైరతాబాద్ డిసిసి అధ్యక్షులు రోహిన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ రాములునాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజీవ్‌గాంధీ దేశానికి అందించిన సేవలను కొనియాడారు. పంచాయతీరాజ్ ఎన్నికల్లో మహిళలకు రిజర్వేషన్లు ఇచ్చి మహిళల సాధికారతకు తోడ్పాటును అందించారన్నారు. అదేవిధంగా గాంధీ భవన్‌లో రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.

## బిఆర్ఎస్ అంటే బందిపోట్ల రాష్ట్ర సమితి

### వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**హైదరాబాద్, మే 21, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ అంటే బందిపోట్ల రాష్ట్ర సమితి అని ఊరికే అనలేదని వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విమర్శించారు. ఈ మేరకు ఆదివారం ట్వీట్ చేశారు. నడిరోడ్డుపై దళిత న్యాయవాది కారుఅద్దాలు పగలగొట్టి రక్తం కారేలా దాడిచేసి చంపేస్తామంటూ బెదిరించడం బందిపోట్లకే సాధ్యం అన్నారు. దళితబంధు అక్రమాలను ఎత్తిచూపిన అడ్వకేట్ యుగందర్ మీద బిఆర్ఎస్ గూండాల దాడిని ఆమె ఖండించారు. దళితులపై జరుగుతున్న అన్యా యంపై, దళితుల న్యాయమైన హక్కుల కోసం వైఎస్సార్‌టిపి పోరాటం చేస్తున్న దన్నారు. కెసిఆర్ సొంత రాజ్యాంగంలో ప్రతిపక్షాలకు పోరాడే హక్కులేదని, మీడియాకు ప్రశ్నించే స్వేచ్ఛ లేదన్నారు. ప్రజలకు న్యాయం లేదని, న్యాయ వాదులకు రక్షణ లేదని, బిఆర్ఎస్ దాష్టీకాలకు అడ్డూఅదుపూ లేకుండా పోయిందన్నారు.

## క్వారీగుంతలో యువకుడు గల్లంతు.. గాలింపు చర్యలు ముమ్మరం



మహేశ్ (ఫైల్)

**ఘట్‌కేసర్, మే 21, ప్రభాతవార్త:** స్నేహితులతో సరదాగా ఈతకు వచ్చిన ఓ యువకుడు క్వారీగుంతలో మునిగి గల్లంతైన సంఘటన మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆదివారం చోటుచేసుకుంది. ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ వి.అశోక్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం..నేరెడ్‌మెట్ ఆర్‌టీసీకాలనీ వినాయక్‌నగర్‌కు చెందిన అంకిరెడ్డి మహేశ్ (23) మరో నలుగురు స్నేహితులతో కలిసి ఈత కోసం ఘట్‌కేసర్‌కు వచ్చారు. మధ్యాహ్నం 2 గంటలకు వారు ఔటర్‌రింగ్‌రోడ్ టోల్‌ప్లాజా సర్వీస్‌రోడ్ పక్కన ఉన్న క్వారీగుంతలోని నీటిలో ఈత కొట్టడానికి వచ్చారు. ఈక్రమంలో మహేశ్ నీటిలోకి దిగి మునిగిపోవడంతో అతని స్నేహితులు 100 డయల్‌కు సమాచారం ఇవ్వగా ఘట్‌కేసర్ సీఐ అశోక్‌రెడ్డి, ఎస్ఐలు అశోక్, నాగార్జున్‌రెడ్డి, సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. మహేశ్‌తో పాటు నేరెడ్‌మెట్ వినాయక్‌నగర్‌కు చెందిన ఎండి.సమీర్ (17), కె.నయన్‌రాజ్ (14), కె.రోహిత్ (15), సయ్యద్ జాఫర్ (22)లు క్వారీ గుంత వద్దకు ఈతకు వచ్చినట్లు సీఐ తెలిపారు. మధ్యాహ్నం 2:30 గంటలకు మహేశ్ నీటిలో గల్లంతైనట్లు అతని స్నేహితులు చెప్పడంతో ఘట్‌కేసర్ పోలీసులు ఫైర్‌సర్వీస్ సిబ్బంది, డిఆర్ఎఫ్, జిహెచ్ఎంసీ టీమ్‌ను ఘటనా స్థలానికి రప్పించి గల్లంతైన మహేశ్ కోసం నీటిలో గాలింపు చేపట్టారు. రాత్రి వరకు డిఆర్ఎఫ్ బృందం క్వారీగుంత నీటిలో గాలింపు చర్యలు చేపట్టినప్పటికి మహేశ్ ఆచూకి లభించకపోవడంతో తిరిగి సోమవారం ఉదయం గాలింపు జరుపనున్నట్లు తెలిపారు. మహేశ్ గల్లంతుపై అతని నలుగురి స్నేహితులను అదుపులోకి తీసుకొని పోలీసులు ప్రశ్నించారు. కాగా మహేశ్ కిరాణ దుకాణం నిర్వహించేవాడని ఈత రాకపోవడంతో నీటిలో మునిగిపోయినట్లు తెలిపారు. ఈ మేరకు యువకుడు మహేశ్ మిస్సింగ్‌పై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఘట్‌కేసర్ సీఐ అశోక్‌రెడ్డి తెలిపారు.

## డెలివరీ బాయ్‌పైకి దూసుకువచ్చిన 'డాబర్‌మెన్'

### దాంతో మూడో అంతస్తు నుంచి దూకాడు!

**హైదరాబాద్ (శేరిలింగంపల్లి), మే 21, ప్రభాతవార్త :** కుక్కలు మళ్లీ రెచ్చి పోతున్నాయి. పలు ప్రాంతాలలో కుక్కల దాడులతో జనం బెంబేలెత్తుతున్నారు. తాజాగా హైదరాబాద్ మణికొండలోని పంచవటి కాలనీలో దారుణం చోటుచేసుకుంది. డెలివరీ బాయ్‌పైకి పెంపుడు కుక్క దూసుకురావడంతో భయంతో మూడవ అంతస్తు నుంచి దూకేశాడు. దీంతో డెలివరీ బాయ్‌కు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే అతన్ని చికిత్సనిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటన రాయదుర్గం పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పంచవటికాలనీలో సరుకులు డెలివరీ చేసేందుకు డెలివరీ బాయ్ మూడో అంతస్తుఎక్కగా, ఫ్లాట్‌లో ఉన్న డాబర్‌మెన్ జాతికి చెందిన కుక్క అకస్మాత్తుగా డెలివరీబాయ్‌పైకి కరిచేందుకు దూసుకువచ్చింది. దీంతో డెలివరీ బాయ్ భవనం మూడో అంతస్తు నుంచి కిందికి దూకాడని స్థానికులు తెలిపారు. అమెజాన్ డెలివరీ బాయ్ ఒక పరుపు ఆర్డర్ తీసుకుని డెలివరీకి వచ్చాడని, ఆ సమయంలో డోర్ తెరిచి ఉంచటంతో ఒక్కసారిగా డాబర్ మెన్ డాగ్ దూసుకొచ్చిందని, దీంతో భయంతో మూడో ఫ్లోర్ నుంచి దూకినట్ల తెలిపారు. ఈ ఘటన హైదరాబాద్ నగరంలో కలకలం రేపింది. అంతకుముందు కూడా ఈలాంటి ఘటనలు జరిగిన సందర్భాలు ఉన్నాయి. అయితే ప్లాట్లలో ఉన్న పెంపుడు కుక్కలు ఉన్న వారు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని పదేపదే సూచిస్తున్నప్పటికి యజమానులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండటంతో ఈలాంటి సంఘటనలు జరుగుతున్నాయని స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేశారు.

## నకిలీ విత్తనాలపై 75 లైసెన్స్‌లు రద్దు

**హైదరాబాద్, మే 21, ప్రభాతవార్త :** తెలంగాణలో నకిలీ, నాసి రకం విత్తనాలపై దాడులు మొక్కుబడిగానే జరుగుతున్నాయి. గత ఐదేళ్లల్లో ఏడాదికి సగటున 10 వేల చొప్పున 50 వేల కేసులను నమోదు చేయాలని వ్యవసాయ శాఖ లక్ష్యంగా కలిగి ఉంది. ఇందులో భాగంగా 48 వేల కేసులు నమోదు చేశారు. వీటిలో నాణ్యత లేని విత్తనాలకు సంబంధించి 1,250 కేసులు పెట్టారు. గత ఐదేళ్లలో రాష్ట్ర వ్యాప్తంగా జరిపిన దాడుల్లో 350 కోట్ల రూపాయల విలువైన విత్తనాలను పట్టుకున్నారు. అయితే వీటిలో సీజ్ చేసిన విత్తనాల విలువ కేవలం 75 కోట్ల రూపాయలు మాత్రమే కావడం విశేషం. అలాగే వెయ్యి మందిని అరెస్ట్ చేయగా, వీరిలో 750 మందిపై క్రిమినల్ కేసులు నమోదు చేశారు.

# సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల నిర్మాణంలో వేగం పెంచాలి

### ఆర్ అండ్ బి అధికారులు, నిర్మాణ సంస్థ ప్రతినిధులతో మంత్రి వేముల సమీక్ష



ఆదివారం హైదరాబాద్‌లోని ఆర్ అండ్ బి కార్యాలయంలో అధికారులు, ప్రభుత్వ ఆస్పత్రుల, నిర్మాణ సంస్థల ప్రతినిధులతో సమావేశమైన మంత్రి వేముల

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 21:** పేద ప్రజలకు కూడా కార్పొరేట్ స్థాయిలో మెరుగైన వైద్య సేవలు అందించాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల నిర్మాణానికి పూనుకు న్నారని రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి అన్నారు. నిర్ధారిత గడువులోగా ఆసుపత్రులు అందుబాటులోకి తీసుకు రావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో చేపట్టిన సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల నిర్మాణ పురోగతిపై ఆర్ అండ్ బి కార్యాలయంలో అధికారులు, నిర్మాణ సంస్థ ప్రతినిధులతో ఆదివారం నాడు మంత్రి సమీక్ష నిర్వహించారు. వరంగల్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రితో పాటు ఎల్బీనగర్ టిమ్స్, అల్వాల్ టిమ్స్, సనత్‌నగర్ టిమ్స్ తదితర ఆసుపత్రుల నిర్మాణాలపై చర్చించారు. ఈ సందర్భంగా వరంగల్ సూపర్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణ పురోగతిపై అధికారులు ప్రజెంటేషన్ ఇచ్చారు. నిర్మాణంలో వేగం పెంచాలని, అవసరమైతే ఎక్కువ మంది కార్మికులను నియమించుకోవాలని సూచించారు. జూన్ 22న తాను వరంగల్ హాస్పిటల్ పనులను పరిశీలించనున్నట్లు తెలిపారు.

ఈ ఆసుపత్రి అందుబాటులోకొస్తే ఎంతో మంది పేద ప్రజలకు మెరుగైన వైద్యం అభిస్తుందని అన్నారు. సిఎం కెసిఆర్ నిర్ధారించిన గడువులోగా నిర్మాణం పూర్తి కావాలని వర్క్ ఏజెన్సీని, ఆర్ అండ్ బి అధికారులను మంత్రి ఆదేశించారు. అనంతరం హైదరాబద్‌లో నిర్మిస్తున్న టిమ్స్ ఆసుపత్రుల పురోగతిని మంత్రి తెలుసుకున్నారు. ఎల్బీనగర్‌లో చేపట్టిన వెయ్యి పడకల స్పెషాలిటీ ఆసుపత్రి పనులు ఈనెల 26 వరకు ప్రారంభం కావాలని స్పష్టం చేశారు.

అల్వాల్‌లో చేపట్టిన 1200 పడకల ప్రభుత్వ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణ పురోగతిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం సనత్‌నగర్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ స్ట్రక్చరల్ డిజైన్స్‌ను పరిశీలించారు. ఈనెల 29న అల్వాల్,సనత్‌నగర్ హాస్పిటల్స్ నిర్మాణ సైట్‌లను క్షేత్ర స్థాయిలో పరిశీలిస్తామని మంత్రి చెప్పారు. ఈ సమీక్షలో ఆర్ అండ్ బి ఈఎన్సీ గణపతిరెడ్డి, ఎస్ఈలు సత్యనారాయణ, హాఫీజ్, నాగేందర్‌రావు, ఇఇ నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

## నేడు కానిస్టేబుల్ తత్సమాన పోస్టుల తుదిరాత పరీక్ష కీ విడుదల

**హైదరాబాద్, మే 21, ప్రభాతవార్త:** పోలీసు శాఖలో జరుగుతున్న కొలువుల భర్తీలో భాగంగా గత ఏప్రిల్ నెలలో జరిగిన సివిల్ ఇతర విభాగాలకు సంబంధించిన కాని స్టేబుల్ తత్సమాన పోస్టులు, డ్రైవర్లు, మెకానిక్‌లు, రవాణా విభాగంలో కానిస్టేబుళ్లు, అబ్కారీ శాఖలో డ్రైవర్ కం ఆపరేటర్ల తుది రాత పరీక్షలకు సంబంధించిన ప్రాథ మిక కీ సోమవారం విడుదల కానుంది. ఈ మేరకు పోలీసు నియామక మండలి ఆదివారం ఒక ప్రకటన విడుదల చేసింది. కాగా కీలో వున్న సమాచారం సోమవారం నుంచి పోలీసు శాఖ వెబ్‌సైట్‌లో అందుబాటులో వుంటుందని నియామక మండలి తెలిపింది. కీలో ఏదైనా అభ్యంతరాలు వుంటే ఈ నెల 24వ తేదీ సాయంత్రం ఐదు గంటల లోపు తెలపాలని మండలి కోరింది. తెలంగాణ పోలీసు శాఖలో 15,644 కానిస్టేబుళ్ల పోస్టులు, రవాణా శాఖలో 63, అబ్కారీ శాఖలో 614 కానిస్టేబుల్ పోస్టులకు భర్తీలు జరగడం తెలిసిందే. ఇందుకు సంబంధించి గత ఏప్రిల్ నెలలో రెండు దఫాలుగా తుదిరాత పరీక్షలు నిర్వహించగా 60 శాతానికి పైగా అభ్యర్థులు అర్హత సాధించారు.

# మళ్లీ రైతన్నను ముంచిన అకాల వర్షం

**హైదరాబాద్, మే 21, ప్రభాతవార్త :** తెలంగాణలో మళ్లీ అకాల వర్షాలు బీభత్సం సృష్టించాయి. ఇప్పటికే ఇటీవల కురిసిన వర్షాలు, ఈదురు గాలలతో కూడిన వడగండ్ల వానలు జనజీవనాన్ని స్తంభింప చేశాయి. అన్నదాతలను కోలుకోలేని దెబ్బతీశాయి. వీటి నుండి ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న తరుణంలో మళ్లీ ఆదివారం తెల్లవారు జాము నుండి కురిసిన అకాల వర్షాలు మరోసారి ఆగమాగం చేశాయి. కొత్తగూడెం, వరంగల్, ములుగు, జగిత్యాల, హన్మకొండ, తదితర జిల్లాల్లో పిడుగు పాటుకు ఇద్దరు మృతి చెందగా, పలువురు గాయాలపాలయ్యారు. అలాగే గాలుల తీవ్రతకు ఇళ్ల పై కప్పులు ఎగిరిపోయాయి. చెట్లు, కరెంటు స్తంభాలు విరిగిపడ్డాయి. వివిధ పంటలు మరోసారి దెబ్బతినగా, వరి ధాన్యం నీటిపాలైంది. రాష్ట్రంలోని వరంగల్ జిల్లాల్లో గాలి వాన కకలావికలం చేసింది. ముఖ్యంగా నగరంలో ఒక్కసారిగా వీచిన గాలి దుమారానికి వివిధ కాలనీల్లో చెట్టు, విద్యుత్ స్తంభాలు నేలకూలాయి. విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. చెట్లు విరిగి పడటంతో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. వరంగల్ మున్సిపాల్టీ పరిధిలో దాదాపు 150 ఇళ్లపై కప్పులు దెబ్బతిన్నాయి. అబ్బనికుంట, జలా వరంగల్, కాశిబుగ్గ, చింతల్ తదితర ప్రాంతాల్లో ఇళ్ల కప్పులు గాలిదుమారానికి ఎగిరిపోయాయి. మున్సిపాల్టీ, విపత్తు నిర్వహణ సిబ్బంది రంగంలోకి దిగి చెట్లను యుద్ధప్రాతిపదికన తొలగించింది.

> ఈదురు గాలులు, వడగళ్లతో ఆగమాగం
> పిడుగుపాటుకు ఇద్దరు మృతి
> విరిగిపడ్డ చెట్లు, విద్యుత్ స్తంభాలు
> తడిసిన ధాన్యం, మొక్కజొన్న

అదేవిధంగా వరంగల్ జిల్లా బొజ్జానాయక్ తండాలో వర్షానికి తడిసిపోతుందని పొలం వద్ద కోసిన ధాన్యాన్ని బస్తాల్లో నింపుతున్న సమయంలో పిడుగు పడి బానోతు సుమన్ అనే రైతు అక్కడికక్కడే మృతి చెందారు. మరో ముగ్గురు అస్వస్థతకు గురికావడంతో వారిని ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్సకై తరలించారు. అదేవిధంగా రాములునాయక్ తండా వద్ద పొలం పనులకు వెళ్లిన లింగయ్య పిడుగు పాటుతో అస్వస్థతకు గురయ్యారు. ఇదే జిల్లా నర్సంపేట్ మండలంలో రాత్రి ఈదురు గాలులతో కూడిన వర్షానికి ఆరబోసిన ధాన్యం తడవకుండా పరదాలు కప్పినా తడిసిపోయింది. ఇక కొత్తగూడెం జిల్లా ఇల్లెందులో రాత్రి ఉరుములు, మెరుపులతో కూడిన వడగండ్ల వాన రైతులను కోలుకోలేని దెబ్బతీసింది. జిల్లాల్లోని పలు గ్రామాల్లో వడగళ్ల వర్షం కురవడంతో జన జీవనానికి అంతరాయం ఏర్పడింది. హన్మకొండ జిల్లా పరకాల డివిజన్‌లో వడగళ్ల వాన బీభత్సం సృష్టించింది. కొనుగోలు కేంద్రాల వద్ద అమ్మడానికి సిద్ధంగా ఉన్న వరి, మొక్కజొన్న పంట తడిసిపోయింది. వర్షాల ధాటికి పరకాల వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో ధాన్యం నీటిలో కొట్టుకుపోయింది. ములుగు జిల్లాలోని వెంకటాపూర్, గోవిందరావుపేట్, ములుగు మండలాల్లో ఈదురు గాలులు నష్టాలపాల్చేసింది. వెంకటాపూర్ మండల కేంద్రం నుండి రామప్పకు వెళ్లే రహదారి వెంబడి ఉన్న చెట్లు విరిగిపడ్డాయి. గోవిందరావుపేట్ మండలంలో గాలుల తీవ్రతకు చెట్టు, విద్యుత్ స్తంభాలు విరిగిపోయాయి. ములుగు మండలంలో వడగళ్ల వానకు జనజీవనం కకలావికలం అయింది. జగిత్యాల జిల్లాలో అకాల వర్షాలు రైతులను మరోసారి కోలుకోలేని దెబ్బతీశాయి. జిల్లాలోని ధర్మపురి, బుగ్గారం, వెల్లటూరు మండలాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. నేరెళ్ల, మద్దనూర్, సిరికొండ తదతర ప్రాంతాల్లో వర్షానికి ధాన్యం నీటిపాలయింది. జగదేవ్‌పేట్‌లో పిడుగు పడి రాజయ్య అనే వ్యక్తి ప్రాణాలు కోల్పోయారు. సిరికొండలో పిడుగు పడటంతో రెండు మేకలు మృతి చెందాయి. వాటిన కాపుకాసే వ్యక్తి తీవ్ర అస్వస్థతకు గురికావడంతో ఆసుపత్రికి తరలించారు.

## శ్రీరంగగిరి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న గవర్నర్ తమిళిసై సౌందరరాజన్

**హైదరాబాద్ (కుషాయిగూడ), మే 21, ప్రభాత వార్త :** కాప్రా సర్కిల్ పరిధిలోని ఎస్‌బి కాలనీ కృష్ణానగర్ మౌలాలిలో గల శ్రీ గోదాతాయారు రంగనాథస్వామి దేవస్థానంలో శ్రీరంగగిరి బ్రహ్మోత్సవాల్లో గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్య క్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ జీవి ధనుంజయ్, బిఎల్ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపక చైర్మన్ బండారి లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కృష్ణానగర్‌లో బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న గవర్నర్ తమిళిసై

## ఎన్‌టిఆర్ శత జయంతి వేడుకలు విజయవంతం కావాలి

### బిజెపి నాయకురాలు విజయశాంతి

**హైదరాబాద్, మే 21, ప్రభాతవార్త:** ఎన్‌టిఆర్ 100 సంవత్సరాల వేడుక సందర్భంగా విజయవంతం కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని బిజెపి నేత విజయశాంతి తెలిపారు. ఈ శతాబ్ది ఉత్సవాలకు తనను ఆహ్వానించిన వారందరికి మన: పూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ఫేస్‌బుక్‌లో పోస్టు చేశారు. నన్ను ఎంతో గౌరవించి అమ్మా అని ఆదరాభిమానాలతో పిలుస్తూ, సమాజంపై కళాకారుల బాధ్యతను ప్రజాప్రయోజిత చిత్రాలతో మరింత ఉన్నత స్థాయిలో మీరు నిలబెట్టగలరని ఆశీర్వదిస్తూ అభినందించిన కళ సమాజం కోసం, పేదవారి ప్రయోజనం కోసం అని ఎన్‌టిఆర్ చెప్పిన, స్ఫూర్తినిచ్చిన ఆ భావం. ఎమ్జీఆర్, ఎన్‌టిఆర్ వంటి ఎందరో సినిమా నుంచి వచ్చిన నేతలు, భవిష్యత్తు తరాలకు నిజాయితీతో నేర్పిన విధానాలు, తప్పనిసరిగా సినిమా కళాకారులం నిత్యసత్యాలుగా నమ్మి తీరుతాం అన్నారు. మీరు నేర్పిన విలువల ప్రయోజనాలు నిలచే విధంగా ఎప్పటికీ, అంతేకాకుండా తెలుగు తల్లికి పుత్రశోకం, హితులారా ఇక సెలవు మహానేత కన్నుమూత అన్న రామన్న ఇక సెలవన్న, వంటి 1996 జనవరి 19 నాటి దినపత్రికల ప్రధాన శీర్షికలను మీ అభిమానులు, తెలుగు ప్రజలందరూ భావోద్వేగభరితంగా ఇప్పటికీ గుర్తుగానే ఉంచుకుంటున్నారు. ఎప్పటికీ ఉంచుకుంటారని విజయశాంతి అన్నారు.

# కర్ణాటక ఎన్నికలు మతతత్వ శక్తులకు గుణపాఠం

### తెలంగాణ ప్రజల పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు జస్టిస్ చంద్రకుమార్




సమావేశంలో మాట్లాడుతున్న జస్టిస్ చంద్రకుమార్ తదితరులు

**హైదరాబాద్, మే 21, ప్రభాతవార్త:** కర్ణాటక ఎన్నికలు మతతత్వ శక్తులకు పెద్దగుణపాఠం చెప్పాయని మాజీ న్యాయమూర్తి తెలంగాణ ప్రజల పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు జస్టిస్ చంద్రకుమార్ అన్నారు. ఈమేరకు ఆదివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో "కర్ణాటక ఎన్నికలు -పాఠాలు " అనే అంశంపై రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. దీనికి మాజీ ఐఎఎస్ అకునూరి మురళి, కాంగ్రెస్‌నేత కల్వకుంట్ల రమ్యారావుతోపాటు వివిధ పార్టీలు ,సంఘాల నాయకులు హాజరయ్యారు. ఈసందర్భంగా చంద్రకుమార్‌మాట్లాడుతూ మతతత్వం పేరుతో విద్వేశాన్ని రెచ్చగొడుతూ ఇతర మతస్తులను సమాజంలో తీవ్ర అశాంతి అభద్రత రెచ్చగొట్టి , పాలన కొనసాగించాలనే బిజెపి విధానాలను కర్ణాటక ఎన్నికలు పాతిపెట్టాయన్నారు. దేశంలో మోదీ ఆధ్వర్యంలోని బిజెపి ప్రభుత్వం బడాపెట్టుబడిదారులకు కొమ్ము కాస్తూ సామాన్యులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. మాజీ ఐఎఎస్ అకునూరి మురళి మాట్లాడుతూ కర్ణాటక ప్రజలు బిజెపికి ఎలాంటి బుద్దిచెప్పారో ..తెలంగాణలోనూ బిజెపికి, తెలంగాణ ప్రజలకు అన్ని విధాల వ్యతిరేకంగా మారిన బిఆర్ఎస్ ప్రభుత్వానికి కూడా అలాంటి బుద్దే చెప్పాలన్నారు. అవినీతిలో ఇటుబిఆర్ఎస్,అటు బిజెపి ఇద్దరూ పోటీపడుతున్నాయని పెట్టుబడీ దారులను బడా బాబులుగా మార్చే ప్రయత్నం చేస్తున్నాయన్నారు. కావున తెలంగాణ ప్రజలు బిఆర్ఎస్,బిజెపిలను ఓడించేందుకు సిద్ద కావాలని మురళి పిలుపునిచ్చారు.

## నేడు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సమావేశం

**హైదరాబాద్, మే 21, ప్రభాతవార్త:** బిజెపి రాష్ట్ర కార్యవర్గ సమావేశం సోమవారం జరగనుంది. పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ అధ్యక్షతన జరగనుంది. ఈ సమావేశానికి రాష్ట్ర ఇంచార్జ్ శివప్రకాష్, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, పార్లమెంటరీ బోర్డు సభ్యులు, రాజ్యసభ సభ్యులు డా.లక్ష్మణ్, జాతీయ ఉపాధ్యక్షులు డికె అరుణ, రాష్ట్ర ఇంచార్జులు తరుణ్‌చుగ్, సునీల్ బన్సాల్, సహ ఇంచార్జ్ అరవింద్‌మీనన్‌లు పాల్గొన్నారు. వీరితో పాటు జాతీయ నాయకులు, కార్యవర్గ సభ్యులు, పార్లమెంటు సభ్యులు, శాసనసభ్యులు, మాజీ పార్లమెంటు సభ్యులు, మాజీ శాసనసభ్యులు, జిల్లా అధ్యక్షులు, ఇంచార్జులు పాల్గొంటారు. ఈనెల 23, 24 తేదీలలో జిల్లా కార్యవర్గ సమావేశాలు, 25,26 తేదీలలో మండల కార్యవర్గ సమావేశాలు జరగనున్నాయి.

# రికార్డు స్థాయిలో బీర్ల విక్రయాలు

### 18 రోజుల్లో 582.99 కోట్ల ఆదాయం ఆర్జించిన సర్కార్

### మరో రెండు వారాలపాటు జోరుగా బీర్ల విక్రయాలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 21:** రాష్ట్రంలో ఎండల తీవ్రతతో పాటు బీర్ల విక్రయాలు కూడా రికార్డు స్థాయిలో నమోదవుతున్నాయి. మండుతున్న ఎండలకు బీర్లతో సేద తీరుతున్న మందుబాబులు. 2023 మే1 నుంచి 18 మధ్య రాష్ట్రంలో 4.23 కోట్ల బీర్ సీసాలు అమ్ముడయ్యాయి. కేవలం బీర్ల విక్రయం ద్వారా ప్రభుత్వం రూ.582.99 కోట్ల ఆదాయాన్ని ఆర్జించింది. మరో రెండు వారాల్లో బీర్ల విక్రయాలు మరింత పెరిగే అవకాశం ఉందని, మే చివరి నాటికి బీర్ల విక్రయం రూ.1000 కోట్లు దాటుతుందని ఎక్సైజ్ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. ఎక్సైజ్ శాఖ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. మే నెల ప్రారంభం నుంచి మే 18వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా 19 డిపోల ద్వారా 35లక్షల 25వేల 247 కాటన్‌ల బీర్ బాటిళ్ల అమ్ముడయ్యాయి. ఈ 18 రోజుల్లో బీర్ల విక్రయాల్లో నల్లగొండ జిల్లా అగ్రస్థానంలో ఉండగా, కరీంనగర్ జిల్లా రెండో స్థానంలో నిలిచింది. నల్లగొండ జిల్లాలో రూ.48.14 కోట్ల విలువైన 3లక్షల 364 కాటన్‌ల బీర్ల విక్రయాలు జరగడం గమనార్హం. మే నెల ప్రారంభం నుంచి 18వ తేదీ వరకు మొత్తం 35,25,247కాటన్ల బీరు అమ్ముడయ్యాయి. ఒక్కో కాటన్‌కు 12 బీర్ల చొప్పున సగటున రోజుకు 23,50,164బీరు సీసాలు ఖాళీ అయ్యాయి. ఈ లెక్కన 18 రోజుల్లోనే 4,23,02,964 బీరు సీసాలను మద్యం ప్రియులు ఖాళీ చేశారు. మరో వైపు లిక్కర్ విక్రయాల్లో రంగారెడ్డి జిల్లా మొదటి స్థానంలో ఉంది. ఈ జిల్లాలో 1,20,334 కాటన్ల లిక్కర్ సేల్ కాగా, రూ.78.42 కోట్ల ఆదాయం వచ్చింది. నల్లగొండ జిల్లా రెండో స్థానంలో ఉంది. ఓవరాల్‌గా 18 రోజుల్లో లిక్కర్ విక్రయాల ద్వారా ప్రభుత్వానికి రూ.904.47 కోట్ల ఆదాయం వచ్చింది. జిహెచ్ఎంసీ పరిధిలో ఏప్రిల్ 1 నుంచి ఏప్రిల్ 17 వరకు 1,01,54,100 బీర్ బాటిళ్లు అమ్ముడయ్యాయి. రోజుకు సగటున 6లక్షల బీర్ బాటిళ్లను మద్యం ప్రియులు వినియోగిస్తున్నారు. ఈ 17 రోజుల్లో జిహెచ్ఎంసీ పరిధిలో 8,46,175 బీర్ కాటన్‌లు విక్రయం కావడం విశేషం,

## ఆదివాసీ ప్రాంతాల్లోని పోరాటాన్ని అణచివేస్తోన్న కేంద్రం : ప్రొ. హరగోపాల్

**హైదరాబాద్ (చిక్కడపల్లి), మే 21, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం ఆదివాసీ ప్రాంతాలలో జరుగుతున్న పోరాటాన్ని దుర్మార్గంగా అణచివేస్తోందని ప్రొఫెసర్ హరగోపాల్ ఆందోళన వ్యక్తం చేశారు. ఆదివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య




'ఇక ఆకాశ యుద్ధం' పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ప్రొఫెసర్ హరగోపాల్

విజ్ఞానకేంద్రంలో దండకారణ్యం శత్రుదేశమా? ఆదివాసులపై వైమానిక దాడులు ఎందుకు చేస్తున్నారు అంశంపై చర్చా కార్యక్రమం జరిగింది. ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడుతఊూ ఆదివాసీ సమాజంలో ఉన్న విలువలు కార్పొరేట్ సమాజానికి రుచించవని, వనరుల దోపిడీ కోసం సైన్యాన్ని ఈ దేశ ప్రజలపై యుద్ధానికి ప్రభుత్వం బలవంతంగా పంపుతోందని, అదివాసులు చేస్తున్న పోరాటం వాళ్ల కోసం మాత్రమే కాదని, ఈ దేశ వనరుల విధ్వంసం కాకుండా ఉండటానికి పోరాడుతున్నారని అన్నారు. బిజెపి ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వస్తే మనుసంస్కృతి ఆధారంగా ఉన్న రాజ్యాంగాన్ని తీసుకురావాలని అనుకుంటోందని అన్నారు. ప్రొఫెసర్ సమ్మున్నత మాట్లాడుతూ ఆదివాసీలపై జరుగుతున్న దాడులను ఆపడానికి ఏమి చేస్తే బాగుంటుందన్నది ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు. దీనికి అనుగుణమైన కార్యక్రమాన్ని రూపొందించాల్సిన అవసరం ఉందన్నారు. 'రాజ్యాంగంలోని వైరుధ్యాలు-ఆదివాసులు అంశంపై జరిగిన సభలో అల్లం నారాయణ, పాశం యాదగిరి, ప్రొఫెసర్ సూరేపల్లి సుజాత, ప్రొఫెసర్ విశ్వేశ్వరరావు, ప్రొఫెసర్ అన్వర్ ఖాన్, జహీర్ ఆలీఖాన్, సీతక్క, కె.రామచంద్రమూర్తి, నారాయణరావు, విప్లవ్ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 'ఇక ఆకాశ యుద్ధం' పేరుతో ప్రచురించిన పుస్తకాన్ని ప్రొఫెసర్ హరగోపాల్ ఆవిష్కరించారు.

# క్షణికావేశంలో దారుణాలు.. పది రోజుల వ్యవధిలో ఐదు హత్యలు

### భార్యలను అన్యాయంగా చంపేసిన భర్తలు.. మూడు ఘటనల్లో భర్తలు కూడా ఆత్మహత్య

**హైదరాబాద్, మే 21, ప్రభాతవార్త:** జంట నగరాలు, శివార్లలో పది రోజుల వ్యవధిలో ఐదుగురు మహిళలు దారుణ హత్యకు గురయ్యారు. ఈ ఐదు ఘటనల్లో భర్తలే నిందితులు కావడం గమనార్హం. ఇందులో మూడు ఘటనలో భర్తలు కూడా ఆత్మహత్య చేసుకోవడంతో వారి పిల్లలు అనాథలయ్యారు. క్షణికావేశంలో జరిగిన ఈ దారు ణాలు ఆయా కుటుంబాల్లో తీరని విషాదాన్ని నింపాయి. ఇందులో ఈ నెల 12వ తేదీన మొదట వనస్థలిపురంలో గల గౌతమి నగర్‌లో ఎస్‌పిఎఫ్ కానిస్టేబుల్ రాజ్‌కు మార్ తన భార్యను గొంతుకోసి హత్య చేశాడు. మరో మహిళతో రాజ్‌కుమార్ అక్రమ సంబంధం కలిగివున్న విషయాన్ని అతని భార్య నిలదీయగా అందుకు అతను ఆగ్ర హించడంతో పాటు విడాకులు ఇవ్వాలని కోరాడు. ఇందుకు అతని భార్య నిరాకరించడంతో కోపంతో భార్యను కత్తితో గొంతుకోసి చంపేశాడు. ఈ సందర్భంగా అడ్డువచ్చి న కుమారుడిని కూడా రాజ్‌కుమార్ హత్య చేసేందుకు యత్నించగా ఆ బాలుడు పారిపోయి ప్రాణాలు దక్కించుకున్నాడు. దీని తరువాత ఈ నెల 15వ తేదీన మద్యం మత్తులో వున్న సాదిక్ అలీ అనే వ్యక్తి తన భార్య మున్నీ బేగంను బండరాయితో తలపై మోది దారుణంగా చంపేశాడు. కూలీ పనులు చేసుకుంటూ రాత్రి వేళల్లో ఫ్లై ఓవర్ కింద నివసించే వీరి మధ్య చిన్నపాటి విషయంలో గొడవ జరగగా భర్త సాదిక్ మద్యం మత్తులో క్షణికావేశంలో దారుణానికి పాల్పడ్డాడు.

కాగా ఈ నెల 16వ తేదీన ఎస్ఆర్ నగర్‌లో మద్యం మత్తులో వున్న జనార్ధన్ తన భార్యను తలపై ఇనుపరాడ్డుతో కొట్టి చంపేసి, ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. దీని తరు వాత ఈ నెల 16వ తేదీనే రంగారెడ్డి జిల్లా కొందుర్గులో యాదయ్య అనే వ్యక్తి తన భార్య కవితకు కరెంట్ షాక్ ఇచ్చి ప్రాణాలు తీశాడు. దీనిని ప్రమాదంగా చిత్రీకరిం చేందుకు అతను ప్రయత్నించగా పోలీసులు గట్టిగా విచారించేసరికి నిజం ఒప్పుకున్నాడు. ఇక తాజాగా శనివారం నాడు శంకర్‌పల్లి జన్వాడలో ఆర్ఎంపి డాక్టర్ నాగరా జు తన భార్య సుధను కొబ్బరి బోండాం నరికే కత్తితో గొంతుకోసి చంపేశాడు. అనంతరం తాను కూడా పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. భార్యను హ త్య చేశాక తన ఇద్దరు కుమారులైన పసిబాలలను కత్తితో నరికి చంపేందుకు యత్నించగా వారు పారిపోవడంతో ప్రాణాలు దక్కించుకున్నారు.

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను తయారుచేస్తున్న కెసిఆర్

### కోకాపేట భూములను బిఆర్ఎస్ నేతలు కాజేస్తున్నారు!

### డబ్బుల కోసమే 111 జిఒ రద్దు చేశారు: బండి సంజయ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 21:** కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను కేసిఆర్ తయారు చేస్తున్నడు అంటూ తెలంగాణ బిజెపి చీఫ్ బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. పాకెట్ మనీ వెయ్యి కోట్లు ఇస్తుండని, పాపం కాంగ్రెస్ వాళ్లకు తెలియదని పేర్కొన్నారు. కొంతమందికి తెలుసు గానీ గెలిచాక ఎట్లాగు పోయేది అందులోకే కాబట్టి సైలెంట్‌గా ఉంటున్నారన్నారు. ఆదివారం ఆదిలాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. దోషిగా తేలితే బిజెపి చెప్పినా,కెసిఆర్ కాళ్ళు పట్టుకున్నా కవితను వదలరన్నారు. అంతేకాకుండా... ఈడీ ఇంకా విచారిస్తోందని, అదొక స్వతంత్ర సంస్థ బిజెపికి సంబంధం ఉండదన్నారు. లిక్కర్ కేసుతో కవితకు సంబంధం లేదని తండ్రి కొడుకులు ఎందుకు చెప్పడం లేదని ప్రశ్నించారు. కర్ణాటకలో కాంగ్రెస్ గెలుపుతో బిఆర్ఎసన రాక్షసానందం పొందుతోందని, తెలంగాణలో రేపు కాంగ్రెస్,బిఆర్ఎస్ పార్టీలు కలవబోతున్నాయని పేర్కొన్నారు. బిఆర్ఎస్ బలహీనంగా ఉన్నచోట కాంగ్రెస్‌ను కెసిఆర్ లేపుతున్నాడని, ఎన్నికల తర్వాత కాంగ్రెస్,బిఆర్ఎస్ ఒక్కటేనని కెసిఆర్ నమ్మకం అని పేర్కొన్నారు. ఎంఐఎం,కాంగ్రెస్,బిఆర్ఎస్ ఒక్కటేనని, ఎక్కడైనా రాష్ట్రంలో బిఆర్ఎస్ బలహీనంగా ఉందని అనిపిస్తే ఆ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని కెసిఆర్ లేపుతున్నాడని ఆ పార్టీ అభ్యర్థులకు డబ్బులు సమకూరుస్తున్నాడని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ నేతలకే పాకెట్ మనీ కింద రూ.1000 కోట్లు ఇవ్వాడని బండి సంజయ్ ఆరోపించారు. కర్ణాటకలో బిజెపి ఓట్ల శాతం ఏమాత్రం బలం తగ్గలేదని, అక్కడ ఎంఐఎం,కాంగ్రెస్,మరో పార్టీ ఒక్కటై ఎన్నికల్లో పోటీ చేయడం వల్లనే అనేక సీట్లలో స్వల్ప మెజారిటీతో తమ పార్టీ ఓటమి పాలైందని తెలిపారు. కర్ణాటకలో జెడిఎస్ నేత కుమారస్వామిని సిఎం కెసిఆర్ మోసగించడాని వ్యాఖ్యానించారు. భారత రాష్ట్ర సమితి పార్టీ ఏర్పాటు సమయంలో కుమారస్వామిని వాడుకున్నాడని ఇప్పుడు కుమారస్వామి ఫోన్ కూడా కెసిఆర్ ఎత్తడం లేదన్నారు.

ఇటీవల బిఆర్ఎస్ కేబినెట్ మీటింగ్‌లో డ్రామా నడిచిందని, డబ్బుల కోసమే సిఎం కెసిఆర్ 111 జీవోను రద్దు చేశారని ఆయన విమర్శించారు. కోకాపేటలో రూ.వేల కోట్లు విలువ చేసే భూములను ఒక సంస్థ పేరుతో బిఆర్ఎస్ నేతలు కాజేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్‌కు పోటీగా బిఆర్ఎస్ కోకాపేట భూములను లూటీ చేసిందని సంచలన కామెంట్స్ చేశారు. పోడు భూముల సమస్యలకు ప్రభుత్వం పరిష్కారం చూపించలేదని, సిఎం కెసిఆర్‌కు ఎన్నికల ముందు ప్రజలు గుర్తుకు వస్తారన్నారు. ఎన్నికల తర్వాత భూములను లాక్కుంటున్నారన్నారు. ధరణి పోర్టల్‌తో బిఆర్ఎస్ నాయకులు జాగాపద్దారని, బిఆర్ఎస్ ఆఫీసులకు భూములను రూ. 100లకే లీజుకు తీసుకుంటున్నారన్నారు. కోకాపేటలో రూ.వేల కోట్ల విలువ చేసే భూములను ఒక సంస్థ పేరుతో బిఆర్ఎస్ నాయకులు తీసుకుంటున్నారన్నారు. 11 ఎకరాలు బిఆర్ఎస్ పార్టీ కార్యదర్శికి రూ.40 కోట్లకు ఇచ్చారని, గజానికి రూ.1.10లక్షల విక్రమానికి హెచ్ఎండిఏ నోటీసు ఇచ్చిందన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ స్థలం తీసుకున్నా ఎలాంటి నిర్మాణం చేపట్టలేదని, కాంగ్రెస్‌కు పోటీగా బిఆర్ఎస్ కోకాపేట భూములను లూటీ చేసిందన్నారు. దోపిడిలో కాంగ్రెస్,బిఆర్ఎస్ పోటీ పడుతున్నాయని, ఈ భూ అక్రమాలను, అక్రమార్కులను బిజెపి వదిలి పెట్టదని హెచ్చరించారు. అందులో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కట్టి పేదలకు ఇవ్వాలని, ఈ స్థలం కోసం బిజెపి పోరాటం చేస్తుందన్నారు.



## గోవిందరాజ ఆలయంలో శాస్త్రోక్తంగా కళాకర్షణ

**తిరుమల,మే 21ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానం తిరుపతిలోని గోవిందరాజస్వామి ఆలయంలో మహాసంప్రోక్షణలో భాగంగా ఆదివారం కళాకర్షణ యాగశాలలో చేపట్టారు. రాత్రి 8గంటల నుంచి 10గంటల వరకు కళాకర్షణలో భాగంగా గర్భాలయంలోని దేవతామూర్తుల శక్తిని కుంభం(కలశం)లోకి ఆవాహన చేశారు. ఈ కుంభాలతోబాటు ఉత్సవమూర్తులను యాగశాలలోకి వేంచేపుచేశారు. ఆలయంలో ఏర్పాటుచేసిన యాగశాలలో 37మంది రుత్వికులు 19 హోమగుండా లలో హోమాలు నిర్వహించారు. అంతకుముందు ఆదివారం ఉదయం 8.30గం టల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు యాగశాలలో హోమగుండాన్ని వెలిగించి పుణ్యాహావచనం, విశ్వక్సేనారాధన, పంచగవ్యారాధన, వాస్తుహోమం, రక్షాబం ధనం, కలశస్థాపన వైదికకార్యక్రమాలు నిర్వహించారు. గోవిందరాజస్వామి ఆలయం లో మహాసంప్రోక్షణ కార్యక్రమాలు ఆదివారం ఆగమోక్తంగా జరిగాయి. ఈ కార్యక్రమంలోపెద్దజీయర్‌స్వామి,చిన్నజీయర్‌స్వామి, ప్రధాన అర్చకుడు శ్రీనివాసదీక్షితులు, ఆలయ డిప్యూటీ ఇఒశాంతి, ఎఇఒ రవికుమార్, సూపరింటెండెంట్‌లు నారాయణ, మోహన్‌రావు,ఆలయ ఇన్‌స్పెక్టర్లు ధనంజయులు,రాధాకృష్ణ, అర్చకులు పాల్గొన్నారు.

# ఎపిలో టిడిపి, వైఎస్సార్సీలకు ప్రత్యామ్నాయం బిఆర్ఎస్సే

### 31మంది ఎంపిలు ఉండి కేంద్రం నుంచి ఏంసాధించింది?: బిఆర్ఎస్ ఎపి అధ్యక్షుడు డాక్టర్ తోట చంద్రశేఖర్

**గుంటూరు ప్రతినిధి, మే 21, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్‌లో వైసీపీ,టిడిపిలకు బిఆర్ఎస్సే ప్రత్యామ్నాయమని భారత రాష్ట్ర సమితి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ తోట చంద్రశేఖర్ అన్నారు.ఆంధ్ర ప్రజలను ఆరెండు పార్టీలు మోసగించాయని తోట చంద్రశేఖర్ విమర్శించారు. ఆదివారం గుంటూరు నగరంలోని ఆటోనగర్ ప్రాంతంలో నూతనంగా ఏర్పాటుచేసిన బిఆర్ఎస్ రాష్ట్ర కార్యాలయాన్ని డాక్టర్ తోట ప్రారంభించారు.పార్టీ జెండాను ఆవిష్కరించారు.పార్టీ కార్యాలయంలో పూజలు చేశారు. అనంతరం తోట మాట్లాడుతూ టిడిపి,వైసీపీ పార్టీలు రాష్ట్రాన్ని అధోగతి పాలు చేస్తున్నాయని ఆందోళన వ్యక్తంచేశారు. టిడిపి వైఫల్యాలతో విసుగెత్తిని ప్రజలకు మీరే ప్రత్యామ్నాయం లేక వైఎస్సార్సీకి ఓటు వేశారన్నారు.అభివృద్ధి శూన్యం,అప్పులు ఘనం అన్న చందంగా ఏపి పరిస్థితి దయనీయంగా మారిందని వాపోయారు.అకాల వర్షాలతో అతలాకుతలమైన రైతాంగానికి ప్రభుత్వం సాయమందించలేదని ఆవేదన వ్యక్తంచేశారు.31మంది ఎంపీలు ఉన్నప్పటికీ వైకాపా ప్రత్యేక హోదాపై కేంద్రాన్ని నిలదీసిన దాఖలాలు లేవన్నారు.విశాఖ ఉక్కు ప్రైవేటు పరం చేస్తుంటే 31మంది ఎంపిలు ఉండి ఏం మాట్లాడటం లేదన్నారు.మోదీ అంటే జగన్‌కు కేసుల భయమని, చంద్రబాబు మోడీతో పొత్తుకు ప్రయత్నాలు చేస్తున్నారని,కానీ సీఎం కెసిఆర్ మాత్రమే మోడీని ధీటుగా ఎదుర్కొంటున్నారని ఆయన్ను నిలదీసే సత్తా కేసీఆర్‌కు ఉందన్నారు.కేసీఆర్‌కు ఒక్క తెలంగాణ ,ఏపి,మహారాష్ట్రలకే కాదని దేశం మొత్తానికి నాయకత్వం వహిస్తారన్నారు. ఏపికి బిఆర్ఎస్ తరుపు ఏపికి చెందినవారే సీఎం అవుతారనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు.ప్రైవేటు పరం చేస్తున్న ప్రభుత్వ రంగ సంస్థలను కేసిఆర్ ప్రధాని కాగానే వాటిని తిరిగి వెనక్కి తీసుకుంటామని బహిరంగంగా ప్రకటించారని ఆయన గుర్తుచేశారు.దేశానికి నాయకత్వం వహించే సత్తా కేసీఆర్‌కు ఉందన్నారు.ఏపికి ప్రత్యేకహోదా విషయం ఏమైందని వైకాపాను ప్రశ్నిం చారు. విభజన చట్టంలో పేర్కొన్న అంశాలు ఏమయ్యా యని నిలదీశారు. తెలంగాణలో రైతులకోసం ప్రవేశపెట్టిన రైతు భీమా,రైతు బంధు పథకాలు దేశవ్యాప్తంగా రైతుల ఆదరణను పొందాయి.ఒక్క గుంట భూమి ఉన్న రైతు సైతం మరణించిన వారంలో ఆ రైతు నామిని ఏకౌంట్‌లో రూ.5లక్షలు జమ అవుతాయి.దేశంలోనే సీనియర్ నేతగా చెప్పుకునే చంద్రబాబుకు ఏనాడైనా ఇలాంటి ఆలోచన తట్టిందా? ఒక కుటుంబంలో ఆ కుటుంబ పెద్ద మరణిస్తే ఎంత ఇబ్బందులు ఉంటాయో తెలుసు కాబట్టి కేసిఆర్ రైతు భీమా అమలు చేస్తున్నారు.రూ.5లక్షల ఆ కుటుంబానికి తక్షణ ఉపశమనంగా ఉంటాయి.సీఎం కేసిఆర్ నాయకత్వంలో తెలంగాణ మోడల్ అభివృద్ధిని ఏపి ప్రజలు కోరుకుంటున్నారు.బిఆర్ఎస్ రాకతో టిడిపి,వైసీపీ రెండు పార్టీలకు ప్రజలు బుద్ధి చెప్పడానికి సిద్దంగా ఉన్నారు.తెలంగాణ ప్రజల అనుభవంలో ఉన్న పథకాలను



ఆదివారం గుంటూరు ఆటోనగర్‌లో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న తోట చంద్రశేఖర్

ఇప్పటికే దేశవ్యాప్తంగా అమలు చేస్తామని బిఆర్ఎస్ జాతీయ అధ్యక్షుడు, తెలంగాణ సీఎం కేసిఆర్ ప్రకటించారన్నారు. జిఎస్‌డిపి, తలసరి ఆదాయంలో దేశంలో తెలంగాణ ముందుం దన్నారు.కానీ ఏపిమాత్రం ఎక్కడో ఉందన్నారు.అన్ని కులాలు,అన్ని మతాలకు,అన్ని వర్గాల సంక్షేమాన్ని దృష్టిలోపెట్టుకొని కేసీఆర్ పథకాలు రూపొందించారు. వాటిని అమలు చేసి తీరుతారు.ఈ నేపథ్యంలో విజ్ఞులైన ఏపి ప్రజలు అన్ని విధాలుగా ఆలోచించి మీకు మేలు చేసే బిఆర్ఎస్ పార్టీని ఎన్నుకోవాలని,ఆదరించాలని బిఆర్ఎస్ నూతన కార్యాలయం ప్రారంభం సందర్భంగా కోరు తున్నాను, విజ్ఞప్తి చేస్తున్నాను రానున్న కాలంలో బిఆర్ఎస్ ఏపి రాజకీయాల్లో కీలకపాత్ర పోషించనుందని స్పష్టంచేశారు. తెలంగాణ రాష్ట్ర 1956వరకు ప్రత్యేక రాష్ట్రంగా ఉందని, ఆ తర్వాత ఆంధ్ర,తెలంగాణలు కలిశాయని,ఆ యధాతధ స్థితి ప్రస్తుతం ఉందని,ఇందులో విడిపోవడం ఏమిలేదన్నారు. హైదరాబాద్‌ను అంతర్జాతీయ నగరంగా రూపొందిం చడంలో కేసిఆర్,కేటిఆర్‌లు ఎంతో కృషిచేస్తున్నారని,కానీ ఏపిలో ఒక్క నగరం కూడా అభివృద్ధి చేయడం లేద న్నారు.

## తప్పిపోయిన చిన్నారి ఆధ్యాకుమారి క్షేమం

### రాత్రికిరాత్రే తల్లిదండ్రులకు అప్పగింత

**తిరుమల,మే 21ప్రభాతవార్తప్రతినిధి:** బీహార్ రాష్ట్రం నుంచి నాలుగు కుటుంబాలు అఖిలాండ కోటిబ్రహ్మాండనాయకుడు దర్శనార్థమ్ రావడం, శనివారం మధ్యాహ్నం 3.30గంటల ప్రాంతంలో నాలుగేళ్ల బాలిక తప్పిపోయిన కేసులో పోలీసులు రాత్రికి రాత్రే బాలిక ఆచూకీ కనుగొన్నారు. బాలిక అదే ప్రాంతానికి చెందిన స్నేహితురాలి తల్లి దండ్రులతోకలసి శ్రీవారి దర్శనానికి వైకుంఠమ్-2 లోని కంపార్టుమెంట్‌లో ఉండగా సిసికెమరాల పుటేజీ ఆధారంగా గుర్తించారు. ఫిర్యాదు అందిన వెంటనే తిరుమల పోలీసులు, టిటిడి విజిలెన్స్ బృందం నాలుగుటీమ్‌లుగావిడిపోయి గాలించారు. ఈ గాలింపుల్లో తిరుమలలోనే వైకుంఠమ్ 2క్యూకాంప్లెక్స్‌లో ఉండగా గుర్తించి బాలికను సురక్షితంగా తల్లిదండ్రులకు అప్పగించారు. పోలీసు, విజిలెన్స్‌సిబ్బంది పనితీరును ఆబాలిక తల్లిదండ్రులు అభినందించారు. బాలిక అదృశ్యం కేసును కొన్ని గంటల్లోనే ఛేదించారు.





## లడ్డూలు పక్కదారిపట్టించిందెవరు!?

### కాంట్రాక్టు కార్మికులపై వీడని అనుమానాలు

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:**ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనం తరువాత అంతటి పవిత్రమైన లడ్డూప్రసాదాలు భక్తులకు విక్రయించేందుకు పోటునుంచి లడ్డూ వితరణశాలకు తరలించే సమయంలో ఏకంగా లడ్డూట్రేలను పక్కదారిపట్టించి లడ్డూలను మాయం చేసిన ఘటన తిరుమలలో సంచలనంగా మారింది. ఈ లడ్డూ ట్రేలను వితరణశాలలోని కౌంటర్లకు చేర్చాల్సిన కాంట్రాక్టుకార్మికులు ఏకంగా వాటిని పక్కకుతీసుకెళ్ళి అందులోని 500పైగా లడ్డూలు మాయం చేయడం వెనుక సూత్ర ధారులు ఎవరనేది అంతుచిక్కడంలేదు. నాలుగురోజుల క్రిందట ఈ ఘటన జరిగినా ఆదివారంసాయంత్రానికి కూడా కేసు దర్యాప్తు ఓ కొలిక్కిరాలేదనే సమాచారం విని పిస్తోంది.తిరుమలలోని లడ్డూపోటులో రోజుకు3.50లక్షల వరకు లడ్డూలు తయారు చేస్తున్నారు. ఈ లడ్డూలన్నీ తయారైనవి తయారైనట్లే పక్కనే ఉన్న వితరణశాలకు పంపుతారు.ఇందుకోసం స్టీల్‌ట్రేలు వినియోగిస్తారు. ఒక్కోట్రేలో 50వరకు లడ్డూలు ఉంటాయి.ఒక్కోలడ్డూ ధర50రూపాయలుగా నిర్ణయించారు. ఇప్పుడుఏకంగా 10 వరకు లడ్డూట్రేలు మాయంకావడం వెనుక పోటులో పనిచేస్తున్న కార్మికుడితోబాటు మరో నలుగురు వరకు కాంట్రాక్టుకార్మికుల హస్తం ఉందనే కోణంలో విచారణ సాగుతోంది.లడ్డూపోటులో పనిచేస్తున్న వారే ఈ అక్రమాలకు పాల్పడ్డారనేది సమా చారం.లడ్డూపోటు నుంచి ట్రాలీలలో ట్రేలను తరలించి ఏఏ కౌంటర్‌కు చేర్చాలనేది చెబుతారు. ఈ కౌంటర్లకు తీసుకెళ్లి ట్రేలను అప్పగిం చాలి.అయితేనాలుగురోజుల క్రిందట 10ట్రేలు లడ్డూలు కౌంటర్లకు చేరలేదు.దాదాపు వెయ్యివరకు లడ్డూలు తనిఖీలులేకుండా శ్రీవారిలడ్డూపోటు నుంచి బయటకు చేరి నట్లు ప్రాథమికంగా తెలుస్తోంది. దీనిపై టిటిడి అధికారులు దర్యాప్తును రహస్యంగా సాగిస్తున్నారు.

## నెయ్యి తయారీ దిశగా టిటిడి అడుగులు!

### ఎస్వీగోశాలలో నెయ్యి ప్లాంట్ పనులు

**ప్రభాతవార్తప్రతినిధి- తిరుమల:** తిరుమల శ్రీవేంక టేశ్వరస్వామికి నిత్యకైంకర్యాలు, నైవే ద్యాల తయారీకి విని యోగించే ఆవు నెయ్యిని తిరుమల



తిరుపతి దేవ స్థానం సొంతంగా తయా రీకి అడుగులేస్తోంది. ఇందుకోసం తిరుపతి లోని టిటిడి ఎస్వీ గోశాల ప్రాంగణంలో నెయ్యిప్లాంట్ పనులు మొదలుపెట్టింది. ప్రతిరోజూ ఏడు కొండలస్వామికి రుచిగా,శుచిగా స్వచ్ఛమైన ఆవునెయ్యితో తయారుచేసే రకరకాల పిండివంటలు స్వామివారికి నివేదిస్తారు. పాలు, వెన్న మొదలుకుని నెయ్యిపొం గలి, చక్కెరపొంగలి, పులిహోర,బెల్లపు దోసలు, దోసలు , ఇంకా వారాంతపుసేవల్లో రోజుకో రకం పిండి వంటకాలు తయారీచేసి స్వామివారికి నివేదిస్తారు. ఇలా ఇప్పటివరకు అన్ని రకాల ప్రసాదాల తయారీకి వినియోగించే కిలోల కొద్దీ నెయ్యిని కర్నాటక, తమిళనాడు, గుజరాత్,ఒరిస్సా రాష్ట్రాల నుంచి టెండర్‌ద్వారా ఏడాది పాటు ఆయా రాష్ట్రాల్లోని పాలడైరీల నుంచి తిరుమల తిరుపతి దేవస్థానం నెయ్యిని తెప్పించుకునేవారు. కొన్ని సమయాల్లో నెయ్యిట్యాంకర్లు సకాలంలో తిరుమలకు చేరుకునే వీలుకూడా ఉండేదికాదు. దీంతో తిరుమలలోని నెయ్యినిల్వ ఉంచుకునే ట్యాంకుల సామర్థ్యాన్ని 82.4 మెట్రిక్ టన్నుల నుంచి 180.4మెట్రిక్ టన్నుల సామర్థ్యానికి రెండు సంవత్సరాల క్రిందట పెంచారు. దీనివల్ల నెయ్యినిల్వలను ఆరురోజుల నుంచి 14రోజుల వరకు వినియోగించుకునేలా వుంది. స్వామివారి కైంకర్యాలకు, ప్రసాదాల తయారీకి రోజుకు 60కిలోల నెయ్యి అవసరమవుతుంది. ఈ నెయ్యిని ఇప్పుడు టిటిడినే సొంతంగా తయారుచేసుకునే స్థాయికి పనులు వేగవంతం చేసింది. టిటిడి గోశాలలోపూర్తిగా దేశవాళి గోవుల నుంచి రోజువారీగా సేకరించే 3వేల లీటర్లపాలు ద్వారా నెయ్యిని తయారుచేయనున్నారు. ఎక్కడెక్కడ నుంచో ఇతరరాష్ట్రాలపాలడైరీల నుంచి నెయ్యిని కొనుగోలుచేయడం,ట్యాంకర్లద్వారా తిరుమలకు తీసుకురావడానికి అయ్యే ఖర్చునుకూడా టిటిడి తగ్గించుకునేందుకు చూస్తోంది. దేశవాళి గోవుల నుంచి సేకరించిన పాల నుంచి తయారుచేసిన వెన్నను వినియోగిస్తున్న విషయం విదితమే. 2021 మేనెల నుంచి కొండలరాయుడికి పూర్తిగా గో ఆధారిత పంటల నైవేద్యాన్ని నివేదిస్తున్నారు. ఇంకా పూర్తిగా తిరుమల ఆలయంలో నైవేద్యాలను కూడా దేశవాళి గోవుల నుంచి సేకరించిన నెయ్యిని విని యోగించే దిశగా టిటిడి సిద్ధమైంది. దేశవాళి ఆవుపాల ద్వారా సొంతంగా పెరుగు దానినుంచి వెన్నసేకరించి నెయ్యిని తయారుచేస్తారు. 3వేల లీటర్లు పాలు సేకరిస్తే 60కిలోల నెయ్యి తయారు చేయవచ్చని అంచనా.

## శివార్లలో ప్రమాదఘంటికలు మోగిస్తున్న రోడ్డు ప్రమాదాలు

### అమిత వేగం, నిర్లక్ష్య డ్రైవింగ్‌తోనే యువత బలి

**హైదరాబాద్, మే 21, ప్రభాతవార్త:** నగర శివార్లలో రోడ్డు ప్రమాదాలు ప్రమాద ఘంటికలు మోగిస్తున్నాయి. నాలుగు రోజుల క్రితం నార్సింగి పరిధిలో ఖానాపూర్ వద్ద రోడ్డు పక్కన ఆగివున్న లారీని వెనుక నుంచి వచ్చిన కారువేగంగా ఢీకొనడంతో ఇద్దరు అమ్మాయిలతోపాటు మరో ముగ్గురు కుర్రాళ్ల దుర్మరణం చెందడం నాలుగు కుటుంబాల్లో విషాదం నింపింది. ఏడుగురు ప్రయాణించే వీలున్న కారులో 12 మంది వెళ్లడంతోపాటు కారు నడిపిన 19 యేళ్ల యువకుడు వంద కిలోమీటర్లకు పైగా వేగంతో వెళుతూ ఆర్టీసి బస్సును ఓవర్ టేక్ చేయబోయి ఆగివున్న లారీని ఢీకొట్టాడు.దాంతో అక్కడికక్కడే నలుగురు, ఆ తరువాత ఆసుపత్రిలో మరొకడు మరణించాడు. ఈ ప్రమాదానికి కారు డ్రైవర్ మితిమీరిన వేగంగా వాహనాన్ని నడపమే కారణమని పోలీసుల విచారణలో తేలింది. శివార్లలోని అవుటర్ రింగురోడ్డు సహా అన్ని రహదారులపై జరుగుతున్న ప్రమాదాల్లో 90 శాతం ఈ తరహాలోనే వుంటున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా గత యేడాది 7,559 ప్రమాదాలు జరగ్గా ఇందులో 44 శాతం ప్రమాదాలు హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ పరిధిలోనివే కావడం గమనార్హం.

రాష్ట్రంలో రహదారుల వైశాల్యం, విస్తరణ పెరిగాకే రోడ్డు ప్రమాదాల సంఖ్య కూడా పెరిగిపోయింది. అవుటర్ రింగ్ రోడ్డు ఇందులో ముఖ్యమైనదిగా చెప్పాలి. ఉత్తరాది, దక్షిణాది రాష్ట్రాలకు ఈ రహదారి వారధిగా మారడంతో నిత్యం ఈ మార్గం వాహనాల రాకపోకలతో క్రిక్కిరిసి పోతోంది. ఇదే సమయంలో శివార్లలో అనేక విద్యా సంస్థలు, ఐటి కంపెనీలు, వ్యాపార సంస్థలు రావడంతో ఇక్కడకు రాకపోకలు సాగించే వారితో వాహనాల సంఖ్య మరింత పెరిగింది. అయితే వాహనాలను నడిపే డ్రైవర్లలో చాలామందికి డ్రైవింగ్‌పై పూర్తిస్థాయిలో అవగాహన లేకపోవడం, వాహనాలపై నియంత్రణ కరువవడం, ఎంతసేపు వేగంగా వెళ్లాలనే ఆతృతతో ఓవర్‌టేకింగ్ సమయంలో సరిగ్గా వ్యవహరించకపోవడంతో ప్రమాదాల సంఖ్య ఎక్కువగా వుంటోంది. మృతుల సంఖ్య కూడా భారీగా వుంటోంది. నార్సింగిలోని ఖానాపూర్‌లో జరిగిన ఘటన ఇటువంటిదే. ఈ ఘటనలో కారులో 12 మంది వున్నారు. వీరంతా 19 ఏళ్లలోపువారే. వాహనాన్ని నడిపిన ప్రసాద్ వయస్సు 19 ఏళ్లు కాగా మిగతావారిలో ఐదుగురు మైనర్లు వున్నారు. ఆర్టీసీ బస్సును ఓవర్ టేక్ చేసే క్రమంలో రోడ్డు పక్కన ఆగివున్న లారీని గమనించడంలో విఫలమైన ప్రసాద్ దానిని బలంగా ఢీకొనడంతో ప్రసాద్‌తో సహా ముందరి భాగంలో కూర్చున్న ముగ్గురు ఘటనా స్థలంలోనే మరణించగా గాయపడ్డ వారిలో మరో యువకుడు ఆ తరువాత చనిపోయాడు. ఈ ఘటనలో ఇద్దరు అమ్మాయిలు సొంత అక్కాచెల్లెళ్లు కూడా మరణించారు. బెంగళూరు జాతీయ రహదారిపై వున్న శంషాబాద్ వద్ద రోడ్డు పక్కన భారీ వాహనాలు ఆగడం సాధారణంగా జరిగేదే. అయితే కార్లలో వచ్చే వారు ఈ విషయాన్ని గమనించ కుండా వెళుతూ వాటిని డీకొంటూ మృత్యువాత పడుతున్నారు. ఇదే సమయంలో ఓఆర్ఆర్‌పైనా ఇటువంటి ఘటనలు పెరుగుతున్నాయి. ఇటువంటి ప్రమాదాలను నివారించేందుకు రోడ్డు పక్కన వాహనాలను ఆపకుండా చూడాలని అధికారులు లా రీలు, ట్రక్కుల డ్రైవర్లను పదేపదే కోరుతున్నా ప్రయోజనం కలగడం లేదు. ఈ విషయంలో పోలీసులు కఠినంగా వ్యవహరిస్తే రోడ్డు పక్కన ఆగివున్న లారీలను వాహనాలను ఢీకొనే ఘటనలు ఆగే వీలుంది.

**మొత్తం ప్రమాదాల్లో 44 శాతం ట్రై కమిషనరేట్లదే**

ఇదిలా ఉండగా రాష్ట్రంలో జరుగుతున్న మొత్తం రోడ్డు ప్రమాదాల్లో 44 శాతం హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్లలోనే ఉంటుండడం గమనార్హం. గత యేడాది రాష్ట్రంలో 7,559 ప్రమాదాలు జరగగా ఇందులో 44 శాతం ఈ మూడు కమిషనరేట్ల పరిధిలోనే జరిగాయని గణాంకాలు చెబుతున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా జరుగున్న రోడ్డు ప్రమాదాల్లో మరణిస్తున్న వారి సంఖ్య ఈ మూడు ప్రాంతాల్లోనే ఎక్కువగా ఉంటున్నాయి.

## సిఐఎఫ్‌టిని సందర్శించిన జార్ఖండ్ వ్యవసాయ మంత్రి బాదల్ పత్రలేఖ్

**కోచి, మే 21:** ఐసిఎఆర్-సిఐఎఫ్‌టిని జార్ఖండ్ రాష్ట్ర వ్యవసాయ, పశుసంవర్థక, సహకార శాఖ మంత్రి బాదల్ పత్రలేఖ్ తన శాఖ సీనియర్ అధికారులతో కలసి శనివారం సందర్శించారు. రిజర్వాయర్ ఆధారిత చేపల పెంపకం, ఆ తర్వాత వాటి నిల్వ చేయడంలో సిఐఎఫ్‌టి సాంకేతిక నిపుణుల సాయం కోరామని కోచిలో ఓ ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్రంలో మత్స్య సంపద అభివృద్ధికి సిఐఎఫ్‌టి తన సాంకేతిక సహాయాన్ని అందించిందని మంత్రి బాదల్ పత్రలేఖ్ ఆ ప్రకటనలో తెలిపారు. ఈ పర్యటనలో మంత్రి బాదల్ వెంట అబూబాకర్ సిద్ధిఖీ, ఇతర అధికారులు అన్నారు. ఈ బృందానికి సిఐఎఫ్‌టి ఇన్‌చార్జి డైరెక్టర్ టివి శంకర్ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా తాజా సాంకేతికలు, పరిశోధక సంస్థల గురించి మంత్రి బృందంతో సిఐఎఫ్‌టి టీమ్ చర్చించారు. అలాగే మంత్రి బృందం సిఐఎఫ్‌టి లాబోరేటీలను కూడా సందర్శించారని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# అభివృద్ధి కార్యక్రమాల్లో కలిసి పనిచేస్తాం

### టిడిపి ఎంపి కేశినేని నాని కీలక ప్రకటన

### వైఎస్సార్సీ ఎంఎల్‌ఏ డాక్టర్ జగన్‌తో కలిసి పాల్గొన్న వైనం

**విజయవాడ,మే21,ప్రభాతవార్తప్రతినిధి:** అభివృద్ధి కార్యక్రమాల విషయంలో అధికార వైఎస్సార్‌కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులతో కలిసి పని చేస్తామని తెలుగుదేశం పార్టీకి చెందిన విజయవాడ లోక్ సభ నియోజకవర్గ సభ్యుడు(ఎంపీ) కేశినేని శ్రీనివాస (నాని) ప్రకటించారు. ఆయన చేసిన ఈ ప్రకటన తెలుగుదేశం పార్టీ వర్గాల్లో తీవ్ర సంచలనాన్ని సృష్టించాయి. ఆయన వ్యాఖలు పార్టీ కార్యక్రమాల్లో అడుగడుగున తనను అవమానిస్తున్న టీడీపీ నేతలకు,కార్యకర్తలకు చెంపదెబ్బలు కలిగించాయి. అభివృద్ధికి రాజకీయాలతో పనినేమిటని ఆయన ప్రశ్నించారు. ఎన్టీఆర్ జిల్లా నందిగామ నియోజకవర్గ పరిధిలో జరిగిన పలు అభివృద్ధి పనుల్లో ఆయన వైకాంగ్రెస్ పార్టీకి చెందిన స్థానిక ఎంఎల్ఏ డాక్టర్ మొండితోక జగన్మోహనరావు (డాక్టర్ జగన్)తో కలిసి పాల్గొన్నారు.తోటరావులపాడు గ్రామంలో ఏంపీ కేశినేని నాని రూ.47లక్షల ఎంపీ ల్యాడ్స్ వ్యయంతో నూతనంగా నిర్మించిన 60వేల లీటర్లు సామర్థ్యంగల మంచినీటి ఓవర్‌హెడ్ ట్యాంకును స్థానిక ఎంఎల్ఏ డాక్టర్ జగన్‌తో కలిసి ప్రారంభించారు..ఈ సందర్భంలో ఆయన మాట్లాడుతూ టీడీపీ, వైకాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు వేరైనా అభివృద్ధి విషయంలో కలిసి పనిచేస్తామని ప్రకటించారు.ప్రజా ప్రతినిధులంటే రాజకీయాలకతీతంగా పనిచేయాలన్నారు.రాజకీయాలు వేరు,అభివృద్ధి వేరన్నారు.నాలుగేళ్ళగా తాను గమనిస్తున్నా



తోటరావులపాడులో మంచినీటి పథకం ప్రారంభ కార్యక్రమంలో టీడీపీ ఎంపీ కేశినేని నాని, వైకాంగ్రెస్‌కు చెందిన నందిగామ ఎంఎల్ఏ డాక్టర్ జగన్

నన్నారు.నందిగామ ఎంఎల్ఎ డాక్టర్ జగన్,ఆయన తమ్ముడు డాక్టర్ అరుణ్ ఏ చిన్న అభివృద్ధి కార్యక్రమైనా కలిసి పనిచేయడానికి ముందుకు వస్తున్నారన్నారు. నియోజకవర్గంలో వైఎస్సార్సీపీ ప్రజా ప్రతినిధులుగా కాక అందరి క్షేమానికి మొండితోక సోదరులు ఆలోచన చేస్తున్నారన్నారు.అభివృద్ధిపనులకు నిధులు అడుగుతున్నారు. మంచి పనులు చేస్తున్నారన్నారు.అభివృద్ధి, సంక్షేమానికి టీడీపీ,వైకాంగ్రెస్‌అనే తేడాలు ఉండకూడదన్నారు.ఎంఎల్ఎ డాక్టర్‌జగన్ మాట్లాడుతూ ఈ ప్రాంతాల్లో పుట్టాను,ఇక్కడ చదువుకున్నాను.ఇక్కడ ప్రజలకు సేవ అందించాలని,శ్వాసకోశ వ్యాధి నిపుణునిగా మంచి ప్రాక్టీస్ ఉన్నా,నియోజకవర్గం అభివృద్ధి కోసమే రాజకీయాల్లోకి వచ్చానన్నారు.తమ నాయకుడు జగన్ తమకు ఒక్కటే ఎప్పుడు చెబుతారన్నారు.ఎన్నికలకు రాజకీయాలు పరిమితం కావాలని, సంక్షేమ అన్ని వర్గాలకు అందాలన్నారు.అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి ఎంపీ ల్యాడ్ నిధులకోసం కేశినేనితో తాము మాట్లాడతామన్నారు.ఆయన ఎంతో ప్రేమతో సహకరిస్తున్నారన్నారు.

టాటా ట్రస్టు ద్వారా ఆయన అందిస్తున్న సేవలు అభినందనీయన్నారు.ఈ కార్యక్రమంలో ఎంఎల్ఏ,ఎంపీలను గ్రామ సర్పంచి ములకలపల్లి లక్ష్మీకృష్ణమోహన్ సత్కరించారు.ఎఎంసీ చైర్మన్ ఎండి మస్తాన్ ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.ఇక ఆయా అభివృద్ధి కార్యక్రమాల్లో కేశినేని నాని చేసిన కామెంట్స్,స్థానిక పార్లమెంటరీ నియోజకవర్గ టీడీపీ నాయకు తీవ్రషాక్ ఇచ్చాయి.నందిగామ నియోజకవర్గంలో మాజీ ఎంఎల్ఎ,టీడీపీ ఇన్‌చార్జ్ తంగిరాల సౌమ్యగాని పార్టీ కార్యక్రమాలకు నాని ఆహ్వానించడం మానేసారు.

వార్డు స్థాయి కార్యక్రమానికి సైతం నాని సోదరుడు కేశినేని చిన్నిని ఆహ్వానిస్తున్నారు. ఫ్లయర్ ల్లోగాని, ఫెక్సీల్లోగాని కనీసం కేశినేని నాని ఫోటో మాట అటుంచి ఆయనపేరును ప్రస్తావించడంలేదు.చిన్ని ఫోటోనే ప్రదర్శిస్తున్నారు.మాజీ మంత్రి దేవినేని ఉమాను ఈ ఫ్లయర్లు,ఫ్లెక్సీల్లో హైలెట్ చేస్తున్నారు. ఇది విజయవాడ పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని దాదాపు ఏడు నియోజకవర్గాలు స్పష్టంగా కన్పిస్తోంది.సీఎం జగన్‌తో పాటు అభివృద్ధి కార్యక్రమాల విషయంలో నందిగామ ఎంఎల్ఏ డాక్టర్ జగన్,ఆయన సోదరుడు ఎంఎల్‌సీ డాక్టర్ అరుణ్‌కుమార్‌లపై తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు. ఇటు వంటి పరిస్థితుల్లో నియోజకవర్గంలో గతంలో కన్నా వైకాంగ్రెస్‌పార్టీ ఎంఎల్ఏ ఆధ్వర్యంలో అభివృద్ధి పనులు చేస్తుందని వ్యాఖ్యానించడం సౌమ్య వర్గీయులకు తీవ్ర షాక్ లాంటిదే!.నాని నందిగామ చేసిన వ్యాఖ్యలు ఒక రకంగా ఆయనను పార్టీ కార్యక్రమాల చిన్నచూపు చూస్తున్న పార్లమెంటరీ నియోజకవర్గాల టీడీపీ నాయకుల్లో సంచలనం సృష్టించాయి.

# 'పరేషాన్' థియెట్రికల్ ట్రైలర్ విడుదలచేసిన రానా



మసూద విజయంతో దూసుకుపోతున్న యంగ్ హీరో తిరువీర్ పల్లెటూరి సరదా డ్రామా పరేషాన్‌లో అలరించడానికి సిద్ధంగా ఉన్నాడు. వాల్తేర్ ప్రొడక్షన్స్ పై విశ్వతేజ్ రాచకొండ, సిద్ధార్థ్ రాళ్ళపల్లి నిర్మించారు. రూపక్ రోనాల్డ్ దర్శకుడు. ఈ సినిమాను దగ్గుపాటి రానా సమర్పిస్తున్నారు. సురేష్ ప్రొడక్షన్స్ ద్వారా ఈ సినిమా విడుదల కానుంది. జూన్ 2న థియేటర్‌లలో విడుదల కాబోతుంది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లోని పివిఆర్ సినీ మ్యాక్స్‌లో థియెట్రికల్ ట్రైలర్‌ను రానా విడుదల చేశారు. ట్రైలర్ అనంతరం హీరో తిరువీర్ మాట్లాడుతూ మంచిర్యాలలో పుట్టి పెరిగి అక్కడ కథను రాసుకుని రూపక్ సార్ ఈ సినిమా తీశారు. ఈ సినిమాను రిపీట్‌గా చూస్తారని నమ్మకం వుంది. ఇంతకు ముందు కొంతమందికి స్క్రీనింగ్ వేశాక, అరె .. ఏం సినిమారా.. నవ్వి నవ్వి దవడలు నొచ్చుకుంటున్నాయిరా.. అంటుండేవారు. దానికి భరోసాగా రానా దగ్గుబాటిగారి ప్రెజెంట్స్ వుంది కాబట్టి ధైర్యంగా సినిమాకు వచ్చేయొచ్చు అన్నారు.

హీరో రానా దగ్గుబాటి మాట్లాడుతూ ఈ యంగ్ టీమ్ అంతా ప్రేమించి ప్యూర్ ఎనర్జీతో సినిమా తీశారు. అది సినిమాలో కనిపిస్తుంది. తిరువీర్ నాతో ఘాజి సినమాలో సబ్‌మెరైన్‌లో పనిచేశాడు. నిర్మాత విశ్వ నేను ఎక్కడున్నా పరేషాన్ చేస్తే సార్ ట్రైలర్ చూడండి అంటూ చూపించేవాడు. చూశాక నేను ఇందులో భాగమైనందుకు గౌరవంగా ఆవిస్తున్నాను. అందరికీ ఆల్ ది బెస్ట్ అన్నారు. నిర్మాతల్లో రైన విశ్వతేజ్ మాట్లాడుతూ నన్ను చాలా మంది ఆంధ్రా నుంచి వచ్చి తెలంగాణ సినిమా చేశావేమిటని అడుగుతున్నారు. మంచి సినిమా, కొత్త కామెడీ పరిచయం చేద్దామని మోటివేషన్ చేద్దామని పరేషాన్ చేశాం. ఈ సినిమా అందరిని ఎంటర్‌టైన్ చేస్తుందన్నారు. మరో నిర్మాత సద్ధార్థ్ రాళ్ళపల్లి మాట్లాడుతూ, నేను విశ్వ స్నేహితులం. విశ్వ కథ విని నాకు చెప్పాడు. చాలా బాగుంది. చాలా సహజంగా వున్న తెలంగాణ మూలాల కథ అనిపించింది. మా ర్మాణ సంస్థ నుంచి వస్తున్న మొదటి సినిమా ఇది ఆ్నరు. హీరోయిన్ పావని కరణం మాట్లాడుతూ పరేషన్ నేను చేస్తున్న స్పెషల్ సినిమా. నాకు అవకాశం ఇచ్చినందుకు దర్శక నిర్మాతలకు థ్యాంక్స్ చెపుతున్నానన్నారు. తిరువీర్, పావని కరణం, బన్నీ అభిరన్, సాయిప్రసన్న తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి దర్శకుడు రూపక్ రోనాల్డ్సన్, నిర్మాతలు సిద్ధార్ద్ రాళ్ళపల్లి, సమర్పకులు రానా దగ్గుబాటి, అసోసియేట్ ప్రొడ్యూసర్ విశ్వదేవ్ రాచకొండ.

# మంచి సినిమా తీశామని ఫీల్ అవుతున్నాం

## - దర్శకురాలు నందిని రెడ్డి



ప్రముఖ నిర్మాణ సంస్థ స్వప్న సినిమా నిర్మాణంలో, నందిని రెడ్డి దర్శకత్వంలో సంతోష్ శోభన్, మాళవిక నాయర్ ప్రధాన పాత్రలలో రూపొందిన కంప్లీట్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'అన్ని మంచి శకునములే'. మిత్రవిందా మూవీస్‌తో కలిసి ప్రియాంక దత్ ఈ చిత్రాన్ని నిర్మించారు. మే 18న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. చాలా మంది సినిమా సమీక్షలు చదివాక కూడా థియేటర్‌కు వెళ్లి చూసి ఎంజాయ్ చేయడం చూస్తుంటే మంచి సినిమా తీశామని గర్వంగా ఉందని చిత్ర యూనిట్ తెలియజేసేంది. ఈ సందర్భంగా దర్శకురాలు నందిని రెడ్డి మాట్లాడుతూ ఇప్పుడు థియేటర్‌కు జనాలు వస్తారా లేదా అనే ఛాలెంజ్ మొదట్లో మా ముందుంది. ఎందుకంటే నేను తీసిన అలా మొదలైంది అలానే జరిగింది. కాని రానురాను మౌత్‌టాక్‌తో హిట్ అయింది. అలాగే అన్ని మంచి శకునములే చిత్ర కథలోని సన్నివేశాలు, పాత్రలు ఎమోషన్స్ మేమంతా ఇష్టపడి ప్రేమించి తీశాం. ఇందులో ట్విస్ట్‌లు లేవు. అందుకే మొదట్లో రిస్క్ చేస్తున్నామా అని కూడా ఆలోచించాం. కానీ ప్యూర్ మానవీయ సంబంధాలతో కూడిన అందమైన కథను చేయడమే రిస్క్‌గా భావించి స్వప్నదత్, ప్రియాంక దత్ చాలా ధైర్యంగా ఈ నిర్ణయం తీసుకున్నారు. నేను సినిమా విడుదలకు ముందు క్లయిమాక్స్ గరించి ఏదైతే చెప్పానో దానికి అడియన్స్ బాగా కనెక్ట్ అవుతున్నారు. మంచి సినిమా చేశాననే గర్వంగా చెప్పగలను. సినిమా అంటే ఓన్లీ మాస్ కాదు, ఫ్యామిలీ అంతా చూడ గలిగే సినిమా ఇది అన్నారు. చిత్ర హీరో సంతోష్ శోభన్ మాట్లాడుతూ చూసినవారంతా మన సినిమా అంటుంటే చాలా హ్యాపీగా వుంది. ఈ సినిమా చేశక మా అమ్మగారి మొహంలో ఆనందం కనిపించింది. దానికి కారణం స్వప్న, ప్రియాంక, నందిని రెడ్డిగార్లే. నటుడిగా ఈ సినిమాకు పేరు వచ్చిందంటే దానికి కారణం దర్శక నిర్మాతలే అన్నారు.

హీరోయిన్ మాళవిక నాయర్ మాట్లాడుతూ నా పాత్ర ఆర్య గురించి సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన వారందరికీ ధన్యవాదాలు. ఇంకా సినిమా చూడనివారు చూడండి. ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ అనేది నా జోనర్. ఈ మూవీలో ఆర్య పాత్ర కూడా చాలా కాంప్లెక్స్‌గా రాశారు. దానికి న్యాయం చేశానని చెప్పగలను. ఇందుకు ప్రియాంక, స్వప్నగారికి థాయంక్స్ అన్నారు.

ప్రియాంకదత్ మాట్లాడుతూ ఈ సినిమా చేసేట ప్పుడు కొన్ని క్యాలుక్యులేషన్స్ ఉన్నాయి. మేము తీసుకున్న నిర్ణయం కరెక్ట్ అని చెప్పగలను. మిశ్రమ స్పందన వచ్చినా ఫ్యామిలీ అంతా కూర్చుని చూసే సినిమా ఇది అనిపించింది. ఇంకా ఈ సినిమా చూడనివారు మీ కుటుంబంతో కలిసి థియేటర్‌లో చూడండి అంది. స్వప్నదత్ మాట్లాడుత ఈ సినిమా తీసినందుకు గర్వంగా వుంది. ఈ సినిమా చాలా మంది క్రిటిక్స్‌కు నచ్చలేదు. అయినా ప్రేక్షకులకు నచ్చింది. నందిని రెడ్డి సినిమాల్లో అన్ని పాజిటివ్ పాత్రలే ఎందుకుంటాయంటే తను చాలా పాజిటివ్‌గా వుంటుంది. అందుకే మేం ఈనాటి ట్రెండ్‌లోనూ సినిమా తీసినందుకు గర్వంగా ఫీలవుతున్నామన్నారు.



## 'వాట్ ది ఫిష్' ఫస్ట్‌లుక్ గ్లింప్స్ విడుదల

రాకింగ్ స్టార్ మంచు మనోజ్ కమ్‌బ్యాక్ మువీ 'వాట్ ది ఫిష్'. ఈ చాత్రానికి నూతన దర్శకుడు వరుణ్ కోరుకొండ దర్శకత్వంతోపాటు కథ, స్క్రీన్‌ప్లే అందిస్తున్నారు. 'మనం మనం బరంపురం' అనేది ట్యాగ్‌లైన్. 'వాట్ ది ఫిష్' హై ప్రొడక్షన్ వాల్యూస్, అత్యుత్తమ సాంకేతిక ప్రమాణాలతో భారీ స్థాయిలో రూపొందుతోంది. పాన్ ఇండియాతో పాటు ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానున్న ఈ చిత్రాన్ని విశాల్ బెజవాడ, సూర్య బెజవాడ నిర్మిస్తున్నారు. ఇందులో మనోజ్‌ని విభిన్న గెటప్‌లలో చూడవచ్చు. ' ఐ యామ్ ఏ బ్యాడ్ చైల్డ్.. ఐయామ్ కమింగ్ ఫర్ యూ.. ఫైండ్ ఏ ప్లేస్ టు హైడ.. ఐయామ్ ఎ బ్యాడ్ చైల్డ్.. ది వార్ హ్యాజ్ బిగెన్.. ఫైండ్ ఎ ప్లేస్ టు రన్' అని మనోజ్ చెప్పడంచాలా కూరియాసిటీని పెంచుతోంది. శక్తికాంత్ కార్తీక్ అందించిన బ్యాక్ గ్రౌండ్ స్కోర్ కూడా ఫస్ట్ లుక్ గ్లింప్స్‌లో అందించిన కంటెంట్ లాగా చాలా క్రేజీగా ఉంది. ఈ సినిమా అడ్వెంచర్ షూటింగ్ టొరంటో, కెనడాలోని వివిధ ప్రదేశాలలో 75 రోజులపాటు జరగనుంది. ఈ చిత్రంలో పనిచేస్తున్న నటీనటులు, టెక్నికల్ టీం వివరాలను త్వరలో తెలియజేస్తారు మేకర్స్. వివిధ భాషల్లో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

# సెన్సేషనల్ అంశాలు 'మళ్లీ పెళ్లి'లో ఉన్నాయి

## - ఎం. ఎస్ రాజు



నవరస రాయ డా. నరేష్ వి.కె. గోల్డెన్ జూబ్లీ ప్రాజెక్ట్ 'మళ్లీ పెళ్లి' హ్యూజ్ బజ్‌ని క్రియేట్ చేస్తోంది. ఈచిత్రంలో పవిత్ర లోకేష్ కథానాయిక. మెగా మేకర్ ఎం.ఎస్. రాజు రచన దర్శకత్వం వహిస్తున్నారు. విజయకృష్ణ మూవీస్ బ్యానర్‌పై నరేష్ స్వయంగా దీనిని నిర్మిస్తున్నారు. ఇప్పటికే ప్రమోషన్ కార్యక్రమాలు జోరుగా సాగుతున్నాయి. అందులో భాగంగా చిత్ర దర్శకుడు ఎంఎస్ రాజు ఇంటర్వ్యూ విశేషాలు

**మళ్లీ పెళ్లి కథ ఎలా వుంటుంది**

నేను సొంత పనులకోసం బయటకు వెళ్లినప్పుడు ఇదే ప్రశ్న తలెత్తుతుంది. ఈ సినిమాను మల్టీస్టారర్ అనాలో, ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ అనాలో నాకే అర్థం కాలేదు. పక్కవాడి జీవితంలో తొంగి చూడాలనే ఆతృత జనాల్లో వుంటుంది. ఒకరకంగా చెప్పాలంటే, మనం ఊరు వెళితే కాలక్షేపం కబుర్లు వస్తుంటాయి. అలా అని ఈ సినిమా అలాంటిది కాదు. నా కెరీర్‌లో చాలా కష్టపడి చేసిని సినిమా. విజయనిర్మల, కృష్ణగారు పెట్టిన బేనర్. నరేష్‌గారి 50 ఏళ్ల కెరీర్‌ను బేస్ చేసుకుని మంచి సినిమా చేయాలని నేనొక కథ చెప్పా. అది వారు విని ఫ్రీడం ఇచ్చారు. ఎంత డెప్త్‌లోకి వెళతారో వెళ్ళండి అన్నారు. నేను రాశాను కాబట్టి ఇది నా కథా, నరేష్ కథా అనేది మీరు చూసి తెలుసుకోవచ్చు.

**మీరు అనుకున్నట్లు కథను తీయగలిగారా?**

నేను ఇంతకు ముందు పెద్ద హీరోలతో చేశాను. డర్టీ హారి సినిమా కొత్తవారితో చేశాను. ఒటిటిలో సెన్సేషన్ అయింది. అందుకే తప్పట డుగు వేయకుండా ఈ సినిమా తెరకెక్కించాం. వారిద్దరూ గొప్ప నటులు. వయస్సు మీద వున్నారు. కనుక వారి జీవితంలో జరిగిన కథ అనుకోవచ్చు. కానీ ఈ సినిమా గురించి ఇంతకంటే ఎక్కువ చెప్పను. మొత్తంగా ఈ సినిమాపై చాలా నమ్మకంతో వున్నాను. లవ్, డ్రామాతో పాటు కొన్ని సెన్సేషనల్ అంశాలు ఇందులో వున్నాయి.

**మెచ్యూర్డ్ లవ్‌స్టోరీ అన్నారు. ఈ కథను నరేష్, పవిత్రను దృష్టిలో పెట్టుకు రాశారా?**

నేను ఒక్కడు సినిమా రాసేటప్పుడు మహేష్‌బాబు అనుకోలేదు. కథంగా వచ్చాక తనే బాగుంటాడని అనుకున్నాం. ఇక మళ్లీ పెళ్లికథ వచ్చేసరికి ఇది అందరికీ కనెక్ట్ అయ్యే విధంగా వుంటుంది. ఇది మొత్తం కల్పితం అని చెప్పాలేను.

**ఇందులో రియల్ సంఘటనలు ఎంత మేరకు వుంటాయి?**

రియల్ సంఘటనలు వుంటాయని టీజర్, ట్రైలర్ చూస్తే అనిపిస్తుంటుంది. సినిమాచూశాక ఎంతమేరకువుంటుందో మీరే చూసి చెబుతారు.

**ఈ సినిమా ఎంతవరకు సెన్సేషన్ అవుతుంది?**

ఒకప్పుడు జనరేషన్ ఇరువైపులా అమ్మాయిని, అబ్బాయిని చూపించకుండా పెద్దలు చూసి చేసేవారు. ఆ తర్వాత ఫోటోలు చూపించే స్థాయికి మార్పు వచ్చింది. ఇప్పుడు అంతకుమించి అనే రీతిలో పెండ్లికి ముందుగనే వాట్సప్ ద్వారా మెసేజ్‌లు, కలుసుకోవడం జరిగిపోతుంది. కాలాన్ని బట్టి పరిస్థితులు, ఆలోచనలు మారిపోతుంటాయి. అదే నాసినిమాలో వుంటుంది. మనకు ఎలా బతికితే సంతోషమో అలాబతకమని చెప్పేదేసినిమా. అలాఅని విచ్చలవిడితనం లేదు.

**మీరు ట్రెండీగా సినిమాలు తీస్తున్నారు?**

ఒక్కడు, నువ్వొస్తానంటే.. అలా ట్రెండీగా తీసినవే. డర్టీ హారి కూడా అలాంటిదే. ఆ సినిమా చేయమని యూత్ దర్శకుడిని అడిగితే చాలా బోల్డ్ కంటెంట్ చేయనన్నాడు. అప్పుడు నేనే దర్శకత్వం వహించా. ఏదైనా కొత్తదనంతో తీయాలనే తపనతో నేను దర్శకుడిగా మారాను. లేందంటే ఇంట్లో కూర్చునేవాడిని.

**మళ్లీ పెళ్లి అనేది కృష్ణగారి పాత సినిమా టైటిల్ పెట్టారు?**

మొదట్లో నాకు కృష్ణగారి సినిమా టైటిల్ అని తెలియదు. నరేష్‌గారే ఆ తర్వాత చెప్పారు. ఇంకేం పర్వాలేదు అని టైటిల్ పెట్టాం

**ఈ కథలో ఎంత నిజాయితీ వుంటుంది?**

ఒంటరితనం అనేది ఎలా ఉంటుందో అనేది నిజాయితీగా చూపించాం. గతంలో కృష్ణగారు, విజయనిర్మలగారి సినిమాలు కొన్ని బోల్డ్‌గా వున్నాయి. వాటిని మించి విధంగా మాత్రం ఉండదు.

**మీ వల్లే నిమాకు హైప్ వచ్చింది అనిపిస్తుంది?**

నా వల్ల వచ్చింది కాదు. వారితో నా కలయికవల్ల వచ్చిందనుకుంటున్నా. ఒక్కడు తీసుకుంటే మహేష్‌బాబు, నేను, గుణశేఖర్ వుండబట్టే హైప్ వచ్చింది. ఇది అంతే అని ముగించారు.

# ఫీల్‌గుడ్ లవ్‌స్టోరి 'డియర్ ఉమ'



సుమ చిత్ర ఆర్ట్స్ బ్యానర్‌పై పృథ్వీ అంబర్, సుమయా రెడ్డి హీరో హీరోయిన్లుగా నటిస్తోన్న చిత్రం 'డియర్ ఉమ'. సాయి రాజేష్ మహాదేవ్ దర్శకత్వంలో సుమయా రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఆదివారం ఈ మూవీ ప్రారంభోత్సవ వేడుకలు అన్నపూర్ణ స్టూడియోలో ఘనంగా జరిగాయి. ప్రముఖ రచయిత, నిర్మాత కోన వెంకట్ పూజా కార్యక్రమాలను నిర్వహించారు. రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాశ్ రెడ్డి కెమెరా స్విచ్ ఆన్ చేయగా ఎపీ శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్దార్థ్ రెడ్డి క్లాప్ ఇచ్చారు. విజయ్ కనకమేడల గౌరవ దర్శకత్వం వహించారు. ఈ సందర్భంగా దర్శకుడు సాయిరాజేష్ మహదేవ్ మాట్లాడుతూ 'మా టీమ్‌ను ఎంకరేజ్ చేయడానికి వచ్చిన బైరెడ్డి సిద్దార్థ్ రెడ్డిగారికి తోపుదుర్తి ప్రకాశ్ గారికి, కోన వెంకట్ గారికి థ్యాంక్స్. 'డియర్ ఉమ' అనేది ఓ బాధ్యతగల చిత్రం. మా హీరోయిన్, నిర్మాత అయిన సుమయారెడ్డి సబ్జెక్ట్ రాసి వినిపించారు. వినగానే ఓ డైరెక్టర్‌గా బాధ్యతగా ఫీలయ్యాను. అదేవిధంగా మంచి టీం కుదిరింది. ఆమె మల్టీ టాస్క్ పర్సనాలిటీ. అందరూ సపోర్ట్ అందిస్తారని భావిస్తున్నాను. దీన్ని పాన్ ఇండియా సినిమాగా తీసున్నాం. కథపై నమ్మకంతోనే దీన్ని పాన్ ఇండియా మూవీగా తెరకెక్కిస్తున్నాం. ప్రతి వ్యక్తి జీవితంలో ఓ ఎలిమెంట్ కథలో ఉంటుంది. సినిమా పెద్ద హిట్ అవుతుందని నమ్ముతున్నాం' అన్నారు. నిర్మాత, హీరోయిన్ సుమయా రెడ్డి మాట్లాడుతూ 'కథ నేను రాసినప్పటికీ నా టీమ్‌తో కలిసి డెవలప్ చేశాను. మేం కథపై నమ్మకంతో బాధ్యతగా తీసుకుని హీరోయిన్‌గా, నిర్మాతగా సినిమా చేస్తున్నాను. ప్రతి ఒక ఇంటో జరిగిన, జరుగుతున్న కథ. అందరూ కనెక్ట్ అవుతారు" అన్నారు. హీరో పృధ్వీరాజ్ మాట్లాడుతూ "నేను ముందుగా దియా అనే కన్నడ చిత్రంలో నటించాను. తెలుగులోనూ అనువాదమై మంచి స్పందన వచ్చింది. ఇప్పుడు డియర్ ఉమ వంటి సినిమాతో తెలుగు ప్రేక్షకులను పలకరిస్తున్నందుకు చాలా హ్యాపీగా ఉంది. డియర్ ఉమ కథ చాలా బావుంది. ఫీల్‌గుడ్ లవ్‌స్టోరి. మంచి మెసేజ్ ఉంటుంది. అందరికీ థ్యాంక్స్" అన్నారు. ఈ చిత్రానికి నిర్మాత సుమయారెడ్డి, స్క్రీన్‌ప్లే, డైలాగ్స్, దర్శకత్వంః సాయిరాజేష్ మహాదేవ్. కో ప్రొడ్యూసర్: నగేష్ యుజి.

# జూన్ 2న రానున్న 'ఐక్యూ'

ఇది ఒక బ్రెయిన్‌కు సంబంధించిన సినిమా. మేధావి అయిన అమ్మాయి మెదడును అమ్మడానికి వాళ్ల ప్రొఫెసర్ ఎలా ప్లాన్ చేశాడు, దాని ద్వారా జరిగిన పరిణామాలు ఏమిటి అనే కథాంశంతో తెరకెక్కిన సినిమా 'ఐక్యూ'.. కాయగూర రాజేశ్వరి సమర్పణలో కె.ఎల్.పి మూవీస్ పతాకంపై సాయిచరణ్, పల్లవి, ట్రాన్సీ నటీనటులుగా జిఎల్‌బి శ్రీనివాస్ దర్శకత్వంలో కాయగూరల లక్ష్మీపతి నిర్మించిన ఈ చిత్రం అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకుని జూన్ 2న విడుదలకు సిద్ధమైన సందర్భంగా చిత్ర నిర్మాత కాయగూరల లక్ష్మీపతి మాట్లాడుతూ.. యూత్ బ్యాక్‌డ్రాప్‌లో ఇప్పటివరకు రానటువంటి డిఫరెంట్ యూనియ్ పాయింట్‌తో తెరకెక్కిన ఈ సినిమా చాలాబాగా వచ్చింది. సినిమాలో మా అబ్బాయి హీరోగా నటిస్తున్నాడు. ఈ సినిమాలో సీనియర్ నటులు సుమన్, బెనర్జీ, సత్యప్రకాశ్, సూర్య, పల్లె రఘునాథ్‌రెడ్డి, జబర్దస్త్ శేషు, గీతా సింగ్ వంటి నటీనటులతో కలిసి హీరోగా నటిస్తున్న మా అబ్బాయికి ఈ సినిమా ద్వారా మంచి పేరు వస్తుందని ఆశిస్తున్నాను అన్నారు.

చిత్ర దర్శకుడు శ్రీనివాస్ జిఎల్‌బి మాట్లాడుతూ.. ఐక్యూ అంటూ మేధస్సుకు సంబంధించిన చిత్రం. మంచి ఐక్యూ ఉన్న అమ్మాయిని హీరో ఎలా సేవ్ చేశాడు అనే కథ చాలా ఇంట్రెస్‌గా ఉంటుంది. ఈ చిత్రంలో హీరో, హీరోయిన్స్‌తోపాటు ఇందులోనటించిన వారంతా చాలాబాగానటించారు. త్వరలో ప్రేక్షకుల ముందుకు వస్తున్న ఈ సినిమాకు మీరందరి సపోర్టు కావాలని కోరుతున్నానని అన్నారు.

ఈ చిత్రానికి బ్యానర్: కెఎల్‌పి మూవీస్, సమర్పణ: కాయగూరల రాజేశ్వరి, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: శ్రీనివాస్ జిఎల్‌బి, నిర్మాత : కాయగూరల లక్ష్మీపతి, కెమెరా: టి.సురేందర్‌రెడ్డి, కథ,మాటలు, సంగీతం : పోలూరి ఘటికాచలం, పిఆర్‌ఒ: ఆర్.కె.చౌదరి.



# సంగీత దర్శకుడు 'రాజ్' కన్నుమూత



**హైదరాబాద్, మే 21 ప్రభాతవార్త :** సంగీత దర్శక ద్వయంలో రాజ్(68) ఇకలేరు. గుండెపోటుతో హైదరాబాద్‌లోని తన నివాసంలో ఆయన ఆదివారం తుదిశ్వాస విడిచారు. రాజ్ అసలు పేరు తోటకూర సోమరాజు. ఆయనకు భార్య, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. రాజ్ మరణంతో చిత్రపరిశ్రమలో విషాదఛాయలు అలుముకున్నాయి. పలువురు సినీ ప్రముఖులు సోషల్ మీడియా వేదికగా సంతాపం ప్రకటించారు. రాజ్ కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. సోమవారం ఫిల్మ్‌నగర్‌లోని మహాప్రస్థానంలో రాజ్ అంత్యక్రియలు జరగనున్నాయి. ఆయన తండ్రి ప్రముఖ సంగీత దర్శకులు టివి రాజు, తండ్రి సంగీత దర్శకుడు కావడంతో రాజ్‌కి కూడా చిన్నప్పటి నుండి సంగీతంపై మక్కువ ఏర్పడింది. మోహన్‌బాబు హీరోగా వచ్చిన ప్రళయ గర్జన మూవీతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చాడు రాజ్. ఈ సినిమాకు కోటీ కూడా పనిచేశారు. అలా ప్రారంభమైన రాజ్-కోటీ ప్రయాణం ఇంతింతై వటుడింతై అన్నట్లుగా మారిపోయింది. సినీ సంగీత ప్రపంచంలో రాజ్-కోటి ద్వయానికి ఉన్న గుర్తింపు గురించి ప్రత్యేకించి పరిచయం అవసరం లేదు. వారు చేసిన అన్ని సినిమాలు, అన్ని పాటలు సూపర్‌హిట్టే. దశాబ్దాల పాటు వీరి సంగీతం సంగీతప్రియులను అలరించింది. రాజ్ కోటి సంగీత సారథ్యంలో సుమారు 180కు పైగా చిత్రాలకు సంగీతం అందించారు. 1982 ప్రళయ గర్జనతో ప్రారంభమైన ఈ కాంబినేషన్ 1999 వరకూ కొనసాగింది. ముఠామేస్త్రి, బావా బావమరిది, గోవిందా గోవిందా, హలో బ్రదర్, కొదమ సింహం, యముడికి మొగుడు, లంకేశ్వరుడు, కర్తవ్యం, బంగారు కుటుంబం, పోకిరి రాజా వంటి చిత్రాలతో గుర్తింపు తెచ్చుకున్నారు. ఆతరువాత కొన్ని అనివార్య కారణాల వల్ల రాజ్ కోటీ విడిపోయారు. ఇద్దరి మధ్య ఏర్పడిన మనస్పర్థాలు కారణం అని చెప్పుకుంటారు కానీ..ఆ విషయంపై ఇద్దరు ఎక్కడ నోరువిప్పకపోవడం గమనార్హం. వీరిద్దరూ విడిపోయాక రాజ్ సొంతంగా కొన్ని చిత్రాలకు సంగీతం అందించారు. సిసింద్రీ, రాముడొచ్చాడు. ప్రేమంటే అదేరా, చిన్నిచిన్ని ఆశ తదితర సినిమాలకు ఆయన సంగీత దర్శకుడిగా పనిచేశారు. మహేశ్ నటించిన టక్కరి దొంగలో కామెడీ పాత్ర పోషించారు.



# నేడు 'సుమతి' లిరికల్ సాంగ్ రిలీజ్

జూన్ 9న గ్రాండ్‌గా రిలీజ్ అవుతోన్న చిత్రం.. సముద్ర ఖని, మాస్టర్ ధ్రువన్ అనసూయ, రాజేంద్రన్, ధన్‌రాజ్ కీలక పాత్రధారులు. సినీరంగంలోకి వచ్చిన ఎందరో నటీనటులు తమదైన గుర్తింపు సంపాదించుకున్నారు. అందుకు కారణం.. వాళ్లు ఎంపిక చేసుకునే విలక్షణమైన పాత్రలే. అలాంటి వెర్సటాలిటీ లేకపోతే ఆడియెన్స్‌కు కనెక్ట్ కారు. అలాంటి డిఫరెంట్ రోల్స్‌తో తనకంటూ ఓ ప్రత్యేకమైన గుర్తింపును సంపాదించుకున్న నటి అనసూయ భరద్వాజ్. రంగస్థలంలో రంగమ్మత్తగా అయినా.. పుష్ప-2లో దాక్షాయిణిగా అయినా మెపి ్పంచటం ఆమెకే చెల్లించింది. ఇప్పుడలాంటి మరో విభిన్నమైన పాత్రలో కనిపించటానికి రెడీ అవుతోంది అనసూయ భరద్వాజ్. ఆ సినిమాయే 'విమానం'. ఇప్పటివరకు ఆమె చేసిన పాత్రలన్నింటితో పోల్చితే 'విమానం' చిత్రంలో ఆమె చేసిన సుమతి పాత్ర చాలా వెరైటీగా ఉంటుందని రీసెంట్‌గా విడుదలైన సదరు పాత్ర ఫస్ట్ లుక్ చూస్తుంటేనే అర్థమవుతుంది. ఓవైపు బోల్డ్‌గా ఉంటూనే ఎమోషనల్ టచ్‌తో ఉండే పాత్ర ఆమెది. ఆమె పాత్రకు సంబంధించి 'సుమతీ.. ' అనే లిరికల్ విడియో సాంగ్‌ను సోమవారం విడుదల చేయబోతున్నట్లు చిత్ర యూనిట్ ప్రకటించింది. ఇప్పటికే విడుదలైన మూవీ టీజర్, రేలా రేలా అనే లిరికల్ సాంగ్‌తో పాటు సుమతి పాత్ర ఫస్ట్ లుక్, విడియో గ్లింప్స్‌తో సినిమాపై మంచి బజ్‌ను క్రియేట్ చేసింది. ఈ చిత్రంలో వీరయ్య అనే అంగవైకల్యం ఉన్న తండ్రి పాత్రలో సముద్రఖని, కొడుకు పాత్రలో మాస్టర్ ధ్రువన్ నటిస్తుండగా సుమతి పాత్రలో అనసూయ భరద్వాజ్, రాజేంద్రన్ పాత్రలో రాజేంద్రన్, డేనియల్ పాత్రలో ధన్‌రాజ్, కోటి పాత్రలో రాహుల్ రామకృష్ణ ఇతర కీలక పాత్రల్లో మెప్పించబోతున్నారు. మనకు జీవితంలో కనిపించే వివిధ పాత్రలకు సంబంధించిన ఎమోషనల్ జర్నీ 'విమానం'. జూన్ 9న ఈ చిత్రం వరల్డ్‌వైడ్‌గా తెలుగు, తమిళ భాషల్లో గ్రాండ్ రిలీజ్ కానుంది. శివప్రసాద్ యానాల దర్శకత్వంలో జి స్టూడియోస్, కిరణ్ కొర్రపాటి (కిరణ్ కొర్రపాటి క్రియేటివ్ వర్క్స్) 'విమానం' చిత్రాన్ని నిర్మించారు.

# చల్ల చల్లగా స్పైసీ జిల్‌జీరా !



ఎండలు మండుతున్నాయి. ఈ సమయంలో చల్లచల్లగా.. రుచికరమైన స్పైసీ జిల్‌జీరా తాగితే చాలా బాగుంటుంది. ఇది శరీరానికి చలువతోపాటు ఆరోగ్యాన్నీ ఇస్తుంది. జిల్‌జీరా శరీరానికి నూతన ఉత్తేజాన్ని ఇస్తుంది. దాంతో పాటు జీర్ణక్రియను మెరుగు పరిచి గ్యాస్ సమస్యను దూరం చేస్తుంది. దీంట్లో వాడే నల్లుప్పు గుండెలో మంట, కడుపు ఉబ్బరాలను తగ్గించి, శరీరాన్ని డీహైడ్రేట్ కాకుండా చూస్తుంది.

- జీలకర్రలో ఇనుము సమృద్ధిగా ఉంటుంది. ఇది రక్తహీనత రాకుండా కాపాడుతుంది.
- వాంతులు, వికారంతో బాధపడే గర్భిణులు దీన్ని తాగితే ఉపశమనం లభిస్తుంది.
- ఎండాకాలంలో కొందరు మహిళల్లో నెలసరి సమయంలో నొప్పి ఎక్కువగా ఉంటుంది. వీరు ఈ ద్రవాన్ని తాగితే కడుపులో నొప్పి, మంటా తగ్గుముఖం పడతాయి. చల్లటి ఈ ద్రవం తక్షణం నెలసరి నొప్పులను తగ్గిస్తుంది.

**ఎలా చేసుకోవాలంటే...** జీలకర్ర-రెండు పెద్ద చెంచాలు, ఉప్పు-తగినంత, ఇంగువ-పావు చెంచా, నల్లుప్పు-రుచికి సరిపడా, చక్కెర-పెద్ద చెంచాన్నర, అల్లం తరుగు-చెంచా, నిమ్మకాయ-ఒకటి, పుదీనా ఆకులు-కొన్ని, నీళ్లు/సోడా నీళ్లు- తగినన్ని, మంచు ముక్కలు-కొన్ని, చింతపండు గుజ్జు-చెంచా తీసుకోవాలి. ముందు జీలకర్రను సువాసన వచ్చేవరకు వేయించి, మిక్సీలోనో, రోట్లోనో వేసి బరకగా పొడి చేసుకోవాలి. ఇందులోనే తగినంత ఉప్పు, నల్లుప్పు, ఇంగువ, చక్కెర వేసి దంచాలి. ఈ బరక పొడికి తాజా పుదీనా ఆకులు, అల్లం తరుగు, కాస్తంత చింతపండు గుజ్జు జతచేసి మెత్తగా అయ్యేవరకు నూరి పక్కన పెట్టుకోవాలి. ఇప్పుడు నిమ్మకాయను నాలుగైదు చక్రాలుగా కోసుకోవాలి. గ్లాసులో తయారుచేసి పెట్టుకున్న జీలకర్ర ముద్ద అర చెంచా వేసుకోవాలి. దీంట్లో నిమ్మరసం పిండాలి. ఒకట్రెండు ఐసు ముక్కలనూ వేసుకోవాలి. సోడా/చల్లని నీళ్లను పోస్తే కమ్మని మింట్, జిల్‌జీరా రెడీ. ❑

# వారి బొమ్మలకు అంతర్జాతీయ గుర్తింపు..

**పర్యావరణ స్పృహ పెరిగాక వర్ణాలని అద్దుకొన్న అద్భుతమైన ఏటికొప్పాక బొమ్మలకు ఆదరణ లభిస్తోంది. వాటిని అంత అందంగా తీర్చిదిద్దే అతివ చేతులకూ అంతర్జాతీయ గుర్తింపు దక్కాలనుకున్నారు ప్రొఫెసర్ నీలిమ బొగాది. బొమ్మలకు రంగులద్ది, జీవంపోసే ఏటికొప్పాక మహిళల జీవితాలపై ఆమె తీసిన చిత్రం 70 దేశాల డాక్యుమెంటరీలతో పోటీపడి రెండో స్థానంలో నిలిచింది.**



జీవకళ ఉట్టిపడే ఈ బొమ్మలకు విదేశాల నుంచీ ఆర్డర్లువస్తున్నాయి. వీటిని ఎగుమతి చేయడానికి ఎలమంచిలి తపాళా కార్యాలయంలో ప్రత్యేక పార్సిల్ సేవలను అందుబాటులో ఉంచారు. ప్లాస్టిక్ బొమ్మల ప్రభావంతో మధ్యలో కాస్త కళ తప్పినా.. ఏటికొప్పాక లక్కబొమ్మల జోరు మళ్లీ ఊపందుకుంది. ఫ్లిప్‌కార్ట్, అమెజాన్‌ల పుణ్యమాని ఈ లక్కబొమ్మలు విదేశాలకూ ఎగుమతి అవుతున్నాయి. వీటికి జీవం పోసే మహిళల వృత్తి నైపుణ్యాన్ని ఆకట్టుకునేలా చిత్రీకరించి ప్రపంచ మేధో సంపత్తి సంస్థ (విపో) నిర్వహించిన అంతర్జాతీయ పోటీల్లో.. రెండో స్థానం దక్కించుకున్నారు నీలిమ. 'నాలుగేళ్ల క్రితం తెలుగు రాష్ట్రాల్లో జిఐ గుర్తింపు పొందిన అంశాలపై పిహెచ్‌డి చేశా. అందులో భాగంగా ఉప్పాడ చీరలు, బొబ్బిలి వీణ, ఏటికొప్పాక బొమ్మల గొప్పతనం గురించి దగ్గరగా చూసి తెలుసు కున్నా. నాకు కళలంటే మకువ.. వీడియోగ్రఫీ అన్నా ఆసక్తే దామెదరం సంజీవయ్య న్యాయ విశ్వవిద్యాలయంలో ఆచార్యురాలిగా పనిచేస్తూ.. వీలుచిక్కినప్పుడల్లా ప్రేరణ కలిగించే వీడియోలు, కథనాలు తీసి బోనఫైడ్ వాయిసెస్ అనే ఆన్‌లైన్ (విపో) ఈ ఏడాది 'మేధో సంపత్తిలో మహిళల పాత్ర, వారి ఆవిష్కరణలు.. అనే థీమ్‌తో పోటీలు నిర్వహిస్తోందని తెలిపింది. గతంలో ఏటికొప్పాక బొమ్మలపై అధ్యయనం చేసినప్పుడు అక్కడి మహిళల నైపుణ్యాన్ని దగ్గరుండి చూశాను. నేను చూసిన ఆ అద్భుతాన్నే అందరి కళ్లకీ చూపించాలనుకున్నా. మావారితో కలిసి వరహానది బడ్డునున్న ఆ గ్రామానికి వెళ్లి మహిళల కష్టం, సృజనపై గంటన్నర వీడియోని తీశా. ఈ లక్క బొమ్మల తయారీపై 200 కుటుంబాలు ఆధారపడ్డాయి. పరోక్షంగా వందల కుటుంబాలు జీవనోపాధి పొందుతున్నాయి. కానీ విదేశీ, ప్లాస్టిక్ బొమ్మలతో పోటీపడలేక కాస్త వెనుకబడ్డాయి. దాంతో ఈ వృత్తిని నమ్ముకున్న మగవాళ్లు ఇతర పనులు చూసుకుని వలసలు వెళ్లి పోయారు. అలా అందరూ వదిలేసిన బాధ్యతని మహిళలు తమ భుజనికెత్తుకున్నారు. మగవారికి ఏ మాత్రం తీసిపోని విధంగా నైపుణ్యం ప్రదర్శిస్తున్నాయి. చౌకగా, తేలిగ్గా దొరికే కృత్రిమ రంగులని వాడకుండా ఎంతో శ్రమకోర్చి చెట్ల వేర్లు, విత్తనాలు, బెరడు, పూలు, ఆకులతో సహజ రంగులను తయారుచేసి వినియెగిస్తున్నారు. దీంతో ప్రపంచవ్యాప్తంగా ఉన్న పర్యావరణ ప్రేమికులు ఏటికొప్పాక బొమ్మల గొప్పతనాన్ని గుర్తించారు. డిమాండూ పెరిగింది. ప్రస్తుతం విదేశాలకూ ఎగుమతి అవుతున్నాయి. అక్కడి మహిళల ఈ విజయగాథనే సాగా ఆఫ్ ఉమెన్ ఇన్ ఏటికొప్పాక పేరుతో 90 సెకెండ్ల డాక్యుమెంటరీగా చిత్రీకరించి విపో పోటీలకు పంపించా. మా వీడియో 70 దేశాల నుంచి వచ్చిన 180కి పైగా ఎంట్రీలతో పోటీపడింది. ప్రపంచ మేధో సంపత్తి దినోత్సవం సందర్భంగా విజేతలను విపో ప్రకటించింది. దాన్లో నా డాక్యుమెంటరీ రెండో స్థానంలో నిలిచింది. బహుమతిగా రూ.3 లక్షలు విలువైన డిజిటల్ ఎక్విప్‌మెంట్ ఇస్తామన్నారు. ఈ విజయం నాలో ఆత్మవిశ్వాసం నింపింది. అవకాశం ఉంటే దేశంలోని భౌగోళిక సూచిక (జిఐ) పొందిన ఉత్పత్తులన్నింటి పైనా డాక్యుమెంటరీ తీయాలనుకుంటున్నా' అంటున్నారు నీలిమ. ❑



## చెలి చిట్కా



గారెల పిండి రుబ్బేటప్పుడు అందులో పిడికెడు అన్నం వేస్తే.. గారెలు కరకర లాడుతూ గుల్లగా వస్తాయి.

# చల్లటి నీళ్లు తాగుతున్నారా ?



ఈ మండు వేసవిలో బయటకి వెళ్లొస్తే చాలు ఫ్రిజ్‌లో నీళ్ల బాటిల్ తీసి తాగేస్తాం. హాయిగా ఉందనుకుంటాం కదా? కానీ చల్లటి నీళ్ల తాగటం వల్ల అనేక నష్టాలున్నాయి.

**అజీర్తి..** చల్లటి నీరు రక్త నాళాలకు సంకోచింప చేసి రక్త ప్రసరణను అడ్డుకుంటుంది. దాంతో జీర్ణ సమస్యలు తలెత్తుతాయి.

**గుండె కొట్టుకునే వేగం తగ్గి....**
ఎక్కువ చల్లగా ఉండే నీళ్ల తాగితే గుండె కొట్టుకునే వేగం తగ్గుతుంది. శరీరంలో అవయావాల పనితీరుని నియంత్రించే వేగస్ నరాన్ని ఉద్దేజపరుస్తుంది. ఇది ప్రమాదం.

**వ్యాయామం తర్వాత అసలొద్దు.....**
వ్యాయామం చేశాక శరీరంలో వేడి ఉత్పన్నమవుతుంది. దాని తర్వాత చల్లని నీళ్ల తాగితే ఆరోగ్యానికి చాలా ప్రమాదం. అలానే భోజనం తర్వాత తాగినా ఆహారం జీర్ణమవదు. కాని బదులు గోరు వెచ్చని నీళ్ల తాగడమే మంచిది. ❑

# ఈ మొక్కలు యేడాదంతా పూతే !

కంటి ముందు పచ్చదనం ఎవరికిష్టం ఉండదు. ఆకుపచ్చని రంగు మనసుకు హాయితో పాటు కంటికి ఆరోగ్యాన్నీ ఇస్తుంది. అంతేనా స్వచ్ఛమైన ప్రాణవాయువును అందిస్తాయి. ఇన్ని సుగుణాలుండటం వల్లే మొక్కలను పెంచుకుంటాం. అయితే మరొక సుగుణం ఉన్న మొక్కలున్నాయి. అవేనండీ ఏడాదంతా పూస్తూ పరిమళాలు వెదజల్లే పూల మొక్కలు. మరి అవేంటో చూద్దామా..



**మందారాలు ..** ఎర్రటి ఈ పూలు చూస్తే ఎవరికైనా ముచ్చటేస్తుంది. పెరటికి కొత్త కళను తెస్తాయివి. ఎరుపే కాకుండా పసుపు, తెలుపు, గులాబీ.. ఇలా బోలెడు హైబ్రీడ రకాల్లోనూ పూస్తాయి. వీటిని పెంచడానికి పెద్దగా కష్టపడక్కర్లేదు. అయితే అప్పుడప్పుడూ తెల్ల పురుగు ఇబ్బంది పెడుతుంది. అలాంటప్పుడు చెంచాడు షాంపూను లీటర్ నీళ్లలో కలిపి పిచికారీ చేస్తే చాలు. ఈ పూలు ఏడాదంతా పూస్తూనే ఉంటాయి.

**కెన్నా లిల్లీ...** ఈ మొక్క పూలూ, ఆకులు పెద్దగా అందంగా, ఆకర్షణీయంగా ఉంటాయి. ఎరుపు, గులాబీ, కమలాపండురంగు, లేత గోధుమ, ఇలా రకరకాల రంగుల్లో సందడి చేస్తాయి. మీ పెరట్లో నిత్యం పూలు పూయాలంటే ఈ మొక్కను తెచ్చుకోండి.

**చంపా..** పూల మీద తేనె ఒలికినట్లు.. లేత పసుపు, గంధం రంగుల కలయికతో చాలా ఆకర్షణీయంగా ఉంటాయి. ఇళ్లు, కార్యాలయాలు, పార్కులు.. ఇలా చాలా చోట్ల ఇవి కనిపిస్తాయి. హైబ్రిడ్‌లో బోలెడు రంగులుంటాయి.

**గులాబీ..** పూలలో రారాజు, ప్రేమ సంకేతం.. ఇలా దీనికి ఎన్ని పేర్లో.. తెలుపు, ఎరుపు, పసుపు రంగుల్లోనే కాదు. నీలం, నలుపు, ఆరెంజ్ రంగుల్లోనూ లభ్యమవుతాయి. తగినన్ని నీళ్ల కొద్దిగా ఎరుపు ఉంటే చాలు ఏడాదంతా రంగుల గులాబీలు పూస్తేనే ఉంటాయి.

**బోగన్ విలియా..** కాగితం పూలని పిలుస్తారు. వీటిలో బోలెడు రకాలున్నాయి. దీనికి నీళ్ల, ఎరువులు లాంటి సంరక్షణా చర్యలు పెద్దగా అవసరం లేదు. ఆధారం ఉంటే అల్లుకపోతుంది. ఏడాదంతా పూస్తూనే ఉంటుంది. ❑

# నాణ్యమైన పుచ్చకాయని గుర్తించేదెలా?



నోరూరించే, ఆరోగ్యాన్ని పంచే సమ్మర్ ఫ్రైట్స్ చాలానే ఉన్నాయి. వాటిలో పుచ్చకాయ ఒకటి. దాదాపు 95 శాతం నీటితో ఉండే ఈ పండును వేసవిలో రోజూ తింటుంటాం.. తద్వారా వేసవి వేడిని దూరం చేసుకొని, శరీరానికి చల్లదనాన్ని అందిస్తాం. అంతేకాదు. శరీరాన్ని డీహైడ్రేషన్ బారి నుంచి కాపాడుకోవడానికి ఈ పండును మించింది మరొకటి లేదంటే అతిశయోక్తి కాదు. అయితే ఈ పండును కొనేటప్పుడు ఏది పడితే అది కాకుండా.. కొనేముందు కొన్ని అంశాల్ని దృష్టిలో ఉంచుకుంటే.. పండు రుచిని ఆస్వాదించడంతో పాటు సంపూర్ణ ఆరోగ్యాన్నీ సొంతం చేసుకోవచ్చు. మరి, ఆ విశేసాలేంటో తెలుసుకుందాం..



**పెద్దదే మంచిదా?** పుచ్చకాయల్ని కొనేటప్పుడు చాలామందిలో ఉండే అపోహ ఏంటంటే పుచ్చకాయ ఎంత పెద్దగా ఉంటే అంత నాణ్యమైందని, గుజ్జు ఎక్కువగా ఉంటుందని అనుకుంటారు. అయితే ఇది నిజం కాదు. అలాగన మరీ చిన్నగా ఉన్నవి కూడా రుచిగా ఉంటాయని చెప్పలేం. కాయ ఏ పరిమాణంలో ఉన్నా చేతిలో పట్టుకున్నప్పుడు బరువుగా ఉండాలి. అప్పుడే లోపల నీళ్ల, గుజ్జు ఎక్కువగా ఉన్నట్లు అర్థం అందుకే పుచ్చకాయ బరువును బట్టి, సాధారణ పరిమాణంలో ఉన్న పుచ్చకాయలను ఎంచుకోమని సూచిస్తున్నారు నిపుణులు.

**రంగుని బట్టి..** కొంతమంది పుచ్చకాయ పచ్చగా, నిగనిగలాడుతూ కనిపించేసరికి కాయ తాజాగా ఉందని కొనేస్తుంటారు. తీరా ఇంటికెళ్లి చూస్తే కాయ పూర్తి పండకపోవడం, చప్పగా ఉండడం, గుజ్జు తక్కువగా ఉండడం.. వంటివి గమనిస్తుంటారు. వాస్తవానికి పూర్తిగా పండిన కాయ ఎప్పుడూ బాగా ముదురు రంగులోనే ఉంటుందట. కాబట్టి పైకి కనిపించడానికి తాజాగా ఉందా, లేదా అన్న విషయం పక్కన పెట్టి ముదురు వర్ణంలో ఉన్న కాయని ఎంపిక చేసుకోవాలి.

**మచ్చలుంటే....** కొన్ని పుచ్చకాయల్లో ఒకవైపు తెలుపు లేదంటే గోధుమ రంగులో మచ్చలుంటాయి. పండించేటప్పుడు పుచ్చకాయలు నేలకి అనుకుని ఉండడం వల్ల ఈ మచ్చలు ఏర్పడతాయట. అయితే ఈ మచ్చలు ఎంతటి ముదురు రంగులో ఉంటే ఆ కాయలు అంత మంచివంటారు. నిపుణులు. ముఖ్యంగా గోధుమ రంగు మచ్చలున్న పుచ్చకాయలను నిరభ్యతరంగా కొనచ్చుట.

**తొడమను బట్టి...** తొడమను బట్టి కూడా పుచ్చకాయ పక్వానికి వచ్చిందో లేదో తెలుసుకోవచ్చుట. ఒకవేళ తొడిమ ఎండిపోయి ఉంటే కాయ బాగా పండినట్లు అలా కాకుండా తొడిమ కాస్త పచ్చగా ఉంటే.. ఇంకా పక్వానికి రానట్లు భావించాలి.



**వాసనను బట్టి కూడా ...** మామిడి పండుకు పదడుగుల దూరంలో ఉన్నా కూడా సువాసన గుప్పుమంటూ నోరూరిస్తుంది. దీనంత కాకపోయినా పుచ్చకాయని కూడా వాసనను బట్టి పండిందో లేదో గుర్తించచ్చు. పండిన పుచ్చకాయను ముక్కుకు దగ్గరగా పెట్టుకుని వాసన చూస్తే తియ్యటి వాసన వస్తుంది. ఒకవేళ మరీ ఎక్కువ తీపి వాసన వస్తే తీసుకోకపోవడం మంచిది. ఎందుకంటే అది కుళ్లడానికి సిద్ధంగా ఉన్నట్లే లెక్క!

**టక్ టక్ .....** కొంతమంది పుచ్చకాయని చేతిలోకి తీసుకుని వేలితో కొట్టి పరీక్షించడం మనం చూస్తూనే ఉంటాం. ఇలా కొట్టినప్పుడు టక్ టక్ అనే శబ్దం వినిపిస్తే కాయ బాగా పండినట్టన్నమాట. అలా కాకుండా చప్పుడేమీ రాకుండా ఉంటే అదింకా పండలేదని అర్థం. ❑

# పాత నగలకి కొత్త రూపు.

ఆలోచన ఉండాలే కానీ, సృష్టిలో ఏదీ పనికీరానిది కాదు. దాన్ని అర్థం చేసుకోవడం వల్లేనేమో! ప్రపంచమంతా ఇప్పుడు.. 'రీ సైకిల్డ్ ఫ్యాషన్'ని ఫాలో అయిపోతోంది హైదరాబాద్‌కి చెందిన దండు సుప్రజ కూడా ఈ సూత్రాన్నే వ్యాపారంగా మలుచుకున్నారు. పాత వన్‌గ్రామ్ గోల్డ్ నగలకు కొత్త రూపుని తెచ్చి పెడుతున్నారు.



మాది నల్గొండ జిల్లా వాడపల్లి. నాన్న సత్యనారాయణ, అమ్మ సుకన్య. నాకో అన్నయ్య. మాది వ్యాపార కుటుంబం. బిటెక్ పూర్తయ్యాక పెళ్లయ్యింది. మావారు రాఘవేంద్ర ఐటి ఉద్యోగి, కొన్నాళ్లు స్విట్జర్లాండ్‌లోనూ ఉన్నాం. నేను గర్భం దాల్చడంతో తిరిగి అత్తారింటికి హైదరాబాద్ వచ్చేశాం. మాకో పాప, బాబు వీరిని దగ్గరుండి చూసుకోవచ్చన్న భావన, వ్యాపారం చేయాలన్న ఆసక్తి నన్ను ఇటువైపు నడిపించాయి. అయితే, అది అందరికీ ఉపయోగ పడేదే కాదు పర్యావరణ ఆసక్తి నన్ను ఇటువైపు నడిపించాయి. అయితే, అది అందరికీ ఉపయోగపడేదే కాదు పర్యావరణ హితం గానూ ఉండాలనుకున్నా, కుటుంబ సభ్యులూ ప్రోత్సహించడంతో నగల వ్యాపారంలోకి వచ్చా. సిల్క్‌త్రెడ్, ఆక్సిడైజ్డ్, వివిధ రాష్ట్రాల సంప్రదాయ డిజైన్లను అర్డరు మీద చేయించి అమ్మేదాన్ని, వ్యాపారం మంచిగానే సాగేది. అయినా కొత్తగా ఏదో చేయాలనే తపన మొదలైంది. అప్పుడొచ్చిందే వన్‌గ్రామ్ జ్యువెలరీని రీసైకిల్ చేయాలన్న ఆలోచన, ఇంటీవల ఈ తరహా నగల కొనుగోళ్లు పెద్ద ఎత్తున సాగుతున్నాయి. కానీ, కొన్నాళ్లకే గాజు రంగు మారిందనో, గోలుసుకి పూసలు ఉడాయనో చాలామంది వాటిని పడేస్తుంటారు అలాంటివి వృథా కాకుండా కొత్త రూపు ఇవ్వడమే మా ప్రత్యేకత.

**సామాజిక మాధ్యమాల ద్వారా...**
పాతవాటిని కొత్తగా మార్చాలన్నా... మొత్తంగా డిజైన్‌నే రీమోడల్ చేయాలనాన కూడా చేస్తాం. ఈ విధానం కొత్తది కావడంతో తక్కువ కాలంలోనే మా వ్యాపారానికి మంచి పేరొచ్చింది. దాంతో ' అతిథి లైన్' పేరుతో వెబ్‌సైట్ ప్రారంభించాం. ఇన్‌స్టాగ్రాం, ఫేస్‌బుక్, వాట్సాప్ వంటి వాటి ద్వారా దేశ, విదేశాల నుంచి ఆర్డర్లు అందుకుంటున్నాం. ఓ సారి అమెరికాలో ఎగ్జిబిషన్ పెడితే రెండు గంటల వ్యవధిలో దాదాపు లక్షన్నర రూపాయల జ్యువెలరీ అమ్ముడుపోయింది. ఇలాంటి సంఘటనలెన్నో. రూ.50వేలతో మొదలు పెట్టిన ఈ వ్యాపారంతో ఇప్పుడు ఏటా 60 లక్షల రూపాయల వరకూ టర్నోవర్ సాధిస్తున్నాం. అలా నేను ఉపాధి పొందమే కాదు. మరో 30 మందికి ఉద్యోగాలిచ్చి చేయుతనివ్వగలుగుతున్నా. రిటైల్, హోల్‌సేల్ అమ్మకాలతోపాటై కాస్ట్యూమ్ డిజైనర్ కీర్తన సునీల్ సాయంతో సదా, రాధ వంటి యాక్టర్లకు, యాంకర్లకు కూడా కస్టమైజ్డ్ జ్యువెలరీ చేసిస్తున్నా. ఇదంతా ఇష్టంగా చేస్తున్నా కాబట్టే అటుపోట్లన్నింటినీ సమానంగా స్వీకరించగలుగుతున్నా. ❑

# సరైన మార్గం

బుద్ధుడి కాలంలో కూడా ఇలాంటి భిక్షువులు ఉండేవారు. కొందరు సోమరుల్లా తిని కూర్చొనే వాళ్లు. ఆరామాలు వదిలి వెళ్ళేవారు కాదు. ఇంకొందరు ధర్మాన్ని త్వరత్వరగా అందరికీ చేర్చాలని అహోరాత్రులూ తిరుగుతూ శ్రమించేవారు. ఈ ఇద్దరు చేసేదీ సరైది కాదన్నాడు బుద్ధుడు. అతిగా శ్రమ పడేవాడు అనారోగ్యం పాలై , త్వరలోనే మం చం పడతాడు. పరీక్షల కాలంలో పగలూ రాత్రీ నిద్రమాని చదివేవారు కూడా అనారోగ్యం పాలవుతారు లేదా పరీక్ష హాల్లో కునుకు తీస్తూ ఉంటారు. కాబట్టి తగినంత పరిశ్రమ చెయ్యాలి. తగినంత విశ్రాంతి పాటించాలి. దీన్నే 'మధ్యే మార్గం' అంటాడు బుద్ధుడు. 'ధమ్మం' అనే రథానికి శీలం (మంచి నడవడిక) ఇక ఇరుసు అయితే. 'మధ్యమ మార్గం' అనేది ఆ రథాన్ని నడిపేపోలు (కొయ్య) లాంటిది.

ఇదే విషయం మీద ఆ రోజుల్లో.. బుద్ధుడితో రాజగృహ నగరానికి చెందిన సింహుడు అనే ఒక సంగీత విదా ్వంసుడు చర్చించాడు. అప్పుడు బుద్ధుడు.. సిహా : నీవు ఈ నగరంలోనే గొప్ప వైణికుడివి. వీణను వాయిచడంలో మేటివి. నీ వీణకు ఉన్న తీగలు వదులువదులుగా ఉన్నాయనుకో. నాదం పుడుతుందా? అని అడిగాడి. భగవాన్! పుట్టదు అన్నా సింహుడు. మరి ఆ తీగలనే చాలా గట్టిగా బిగించావ నుకో.. ఏమవుతుంది? అని ప్రశ్నించాడు. భగవాన్ నాద పుడుతుంది. కానీ మీటుతూ ఉంటే తీగలు తెగిపోతాయి అని బదులిచ్చాడు. సింహా నాదం పుట్ట డానికి తీగలను ఎంత వరకూ బిగించాలో అంతవరకే బిగించా వనుకో. అప్పుడు అతి మధురమైన నాదం పుడు తుంది. మనకు కావలసిన రాగం పలుకుతుంది. వీణ వీణగా ఉంటుంది అన్నాడు సింహుడు. వీణ అయినా అంతే.. మనిషైనా అంతే ఏ విషయంలోనైనా మనం ఆ చివరకో, ఈ చివరకో పోయి.. అక్కడే అంటిపెట్టుకొని ఉండకూడదు. మనం మధ్యలో.. మధ్యమ మార్గంలో ఉండాలి.అదే సరైన మార్గం అని చెప్పాడు బుద్ధుడు. ❑

ఆధ్యాత్మికం

# చర్మం బిగుతుగా మారాలంటే..

**చర్మం బిగుతుగా, ప్రకాశవంతంగా ఉన్నప్పుడే చర్మ సౌందర్యం ఇనుమడిస్తుంది. ఫలితంగా మరింత అందంగా కనిపించే వీలు ఉంటుంది. అయితే మారుతున్న జీవన విధానాలు, రోజువారీ పనుల్లో ఎదుర్కొనే ఒత్తిడి, నిద్రలేమి.. వంటి పలు కారణాల వల్ల చర్మం నిర్జీవంగా మారడమే కాకుండా వదులుగా కూడా అయిపోతుంది. మరి, ఇలా వదులైపోయిన చర్మాన్ని బిగుతుగా మార్చేదెలా? తిరిగి చర్మంజీవం పోసుకోవాలంటే ఎలాంటి ప్యాక్స్ వేసుకోవాలి? తెలుసుకుందాం రండి..**



**పాలు, ముల్తానీ మట్టితో..** కొద్దిగా ముల్తానీమట్టి తీసుకొని అందులో వెన్న శాతం ఎక్కువగా ఉన్న పాలు 2 చెంచాలు వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి ప్యాక్‌లా అప్లై చేసుకొని పూర్తిగా ఆరనివ్వాలి. తర్వాత గోరువెచ్చని నీటితో ముఖాన్ని శుభ్రం చేసుకోవాలి. ఈ ప్యాక్ ద్వారా చర్మం బిగుతుగా మారడమే కాదు. చర్మం పై పొరల్లో పేరుకొన్న మలినాలు తొలగిపోయి, మృదుత్వాన్ని కూడా సంతరించుకొంటుంది.

**కలబందతో...** కలబంద గుజ్జు కొద్దిగా తీసుకొని ముఖానికి అప్లై చేసు కోవాలి. 15 నుంచి 20 నిమిషాలు ఆరనిచ్చి తర్వాత చల్లని నీటితో ముఖం శుభ్రం చేసుకోవాలి. చర్మంపై పేరుకొన్న మలినాలను తొలగించడమే కాకుండా చర్మం ప్రకాశవంతంగా మారేలా చేస్తుంది. అలాగే కోడుగుడ్డులోని తెల్ల సొన, కలబంద కలిపి ప్యాక్‌లా అప్లై చేసుకున్నా మంచి ఫలితం కనిపిస్తుంది. చర్మం బిగుతుగా మారడంతో పాటు అందంగా కూడా కనిపిస్తుంది.

**పెరుగు, కోడిగుడ్డులోని తెల్లసొనతో..** కోడిగుడ్డులోని తెల్లసొన తీసుకొని అందులో చెంచా పెరుగు, చిటికెడు చక్కెర వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి ప్యాక్‌లా వేసుకొని ఆరనివ్వాలి. తర్వాత గోరువెచ్చని నీటితో ముఖం శుభ్రం చేసుకోవాలి. పెరుగు చర్మానికి అవసరమయ్యే తేమని అందిస్తే, కోడిగుడ్డులోని తెల్లసొన చర్మం బిగుతుగా మారేలా చేస్తుంది. చక్కెర స్క్రబ్‌లా పనిచేసి చర్మం పైపొరల్లో పేరుకొన్న మలినాలను తొలగిస్తుంది. ఫలితంగా చర్మం మృదువుగా, ప్రకాశవంతంగా కూడా మారుతుంది. ❑

# ఓటమితో ముగిసిన సన్‌రైజర్స్ జర్నీ





## ముంబయి ప్లే ఆఫ్స్ ఆశలు సేఫ్

### 8 వికెట్ల తేడాతో ముంబయి ఇండియన్స్ విక్టరీ

**ముంబయి:** ఐపిఎల్ 2023 సీజన్‌లో ముంబయి ఇండియన్స్‌తోజరిగిన మ్యాచ్‌లో ఓటమితో సన్‌రైజర్స్ ఇక సీజన్‌నుంచి నిష్క్రమిస్తోంది. ఛేదనలో ముంబయిజట్టు 201 పరుగులుచేసి విక్టరీ నమోదుచేసింది. పాయింట్ల పట్టికలో చివరిలోనే సన్‌రైజర్స్ నిలిచింది. ముంబయిలోని వాంఖడే స్టేడియం వేదికగా జరిగిన మ్యాచ్‌లోసన్‌రైజర్స్ హైదరాబాద్ నిర్దేశించిన 201 పరుగుల లక్ష్యాన్ని కామెరూన్‌గ్రీన్ 100 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచి జట్టు విజయానికి కీలకం అయ్యాడు. రెండు వికెట్లనష్టానికి 18 ఓవర్లలోనే ముంబయి ఇండియన్స్ లక్ష్యం ఛేదించింది. దాంతో సీజన్‌లో ఎనిమిదోసారి గెలిచి ప్లే ఆఫ్స్ ఆశలు సజీవంగా ఉంచుకోగలిగింది. లక్ష్యఛేదనలో ముంబయికి మంచి ఆరంభం లేదు. ఓపెనర్ ఇషాన్‌కిషన్ 14 పరుగులకే ఔట్ అయ్యాడు. మూడో నంబర్‌లో వచ్చిన కామెరూన్‌గ్రీన్ సంచలన ఇన్నింగ్స్ ఆడాడు. గ్రీన్ దూకుడుగా ఆడటంతో మరో ఎండ్‌లోని రోహిత్‌శర్మ 56 పరుగులుచేసి ధీమాగా హిట్టింగ్‌చేసాడు. ఇద్దరు రెండో వికెట్‌కి 128 పరుగులు భాగస్వామ్యం తెచ్చారు. క్రీజులో ఉన్నంతసేపూ ముంబయి టీమ్ ఓవర్‌కి కనీసం పదినుంచి 11 పరుగులు రాబట్టింది. టీమ్ స్కోరు 148 వద్ద రోహిత్ ఔట్ కాగా అనంతరం వచ్చిన సూర్యకుమార్‌యాదవ్ 25పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. ఆ తర్వాత కామెరూన్‌గ్రీన్ సెంచరీతో గెలుపు లాంఛనాన్ని మరో 12 బంతులు మిగిలి ఉండగానే పూర్తిచేసాడు.అంతకుముందు సన్‌రైజర్స్ హైదరాబాద్ టీమ్ ఓపెనర్లు మయాంక్ అగర్వాల్ 83 పరుగులుచేసాడు. వివ్రాంత్‌శర్మ 69 పరుగులుచేసి అర్థసెంచరీలతో అందుకున్నాడు. దాంతో టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్‌చేసిన హైదరాబాద్ ఐదు వికెట్లనష్టానికి 200 పరుగులుచేసింది. ముంబయి టీమ్ బౌలర్లలో ఆకాశ్ నాలుగువికెట్లు తీస్తే క్రిస్ జోర్డాన్‌కి ఒక వికెట్ దక్కింది.



# వైఫల్యాలనుంచే అనుభవాల పాఠాలు!

## వచ్చే సీజన్‌కు సన్‌రైజర్స్‌లో భారీ మార్పులు?

**హైదరాబాద్:** ఐపిఎల్ 2023 సీజన్‌లో సన్‌రైజర్స్ అత్యంత దారుణంగా దెబ్బతిన్నది. 14 మ్యాచ్‌ల్లో 4 విజయాలుమాత్రమే నమోదుచేసి పాయింట్ల పట్టికలో చివరిస్థానంలో నిలిచింది. గత ఏడాది అయితే 14 మ్యాచ్‌ల్లో ఆరు గెలిచి ఎనిమిదోస్థానంలోనిలిచిన హైదరాబాద్ ఈసారి మరీ ఘోరంగా విఫలం అయింది. గతసీజన్‌లోనే జట్టు ఆటగాళ్లనుంచి కోచ్‌వరకూ అందరినీ మార్పులు చేసింది. కెప్టెన్ కేన్ విలియమ్సన్‌పైనే వేటువేసింది. ఇపుడు భారీ ధరకు అంటే 13.25 కోట్ల ధరకు కొన్న హ్యారీబ్రూక్, వంటి వారిని కొన్న గోలుచేసి చేతులు కాల్చుకుంది. కెప్టెన్ ఎయిడెన్ మార్క్‌రమ్, రాహుల్‌త్రిపాఠి, గ్లెన్‌ఫిలిప్స్, ఉమ్రాన్ మాలిక్, నటరాజన్‌లు దారుణంగా విఫలం అయ్యారు. విదేశీ ప్లేయర్ల తోపాటు భారత స్టార్ ఆటగాళ్లుకూడా సన్‌రైజర్స్ కొంపముంచారు. మూడు ఇన్నింగ్స్‌లో డకౌట్ అయిన హ్యారీబ్రూక్ ఆరు ఇన్నింగ్స్‌లో సింగిల్ డిజిట్‌కే పరిమితం అయ్యాడు. ఈ క్రమంలోనే హ్యారీ బ్రూక్‌ను వచ్చే సీజన్‌కు వదిలేయక తప్పదు. ఆతడితోపాటే ఫజలక్ ఫరూకీ, గ్లెన్‌ఫిలిప్స్, అకీల్ హోసేన్, మార్కోజాన్సెన్, సన్వీర్ సింగ్, సమర్థ్‌వ్యాస్, ఉపేంద్రసింగ్ యాదవ్‌లను కూడా రిలీజ్‌చేస్తుందని అంచనా. మయాంక్ అగర్వాల్‌కు సైతం వచ్చే సీజన్‌కు ఉద్వాసన పలుకవచ్చని ఫ్యాన్స్ చెప్పుతున్నారు. ప్లేయర్లతోపాటు సపోర్టింగ్ స్టాఫ్‌ను కూడా మారుస్తారు. కోచింగ్ అనాలోచిత నిర్ణయాలే ఈ సారి మ్యాచ్‌వైఫల్యానికి కారణం అయిందని అంచనావేసారు. ప్రతి మ్యాచ్‌కు జట్టును మారుస్తూ ఆటగాళ్లలో ఆందోళన పెంచారన్న అపవాదు ఉంది. దీనితో వచ్చే సీజన్‌కు భారీ మార్పులతోనే ఆరెంజ్ ఆర్మీ సిద్ధం అవుతుందని అంచనా.

# తెలుగు సినిమాల్లో విలన్‌గా నటిస్తా!

## ఢిల్లీ కెప్టెన్ డేవిడ్ వార్నర్




న్యూఢిల్లీ: ఆస్ట్రేలియా క్రికెటర్ ఢిల్లీకేపిటల్స్ కెప్టెన్ డేవిడ్ వార్నర్‌కు తెలుగు సినిమాలంటే ఎంతో ఇష్టం. వార్నర్ చేసిన స్వాప్ విడియోలు అభిమానులను ఎంతో ఆకట్టుకున్నాయి. తగ్గేదేలే అంటూ వార్నర్‌చూపించిన పుష్పమేనరిజం అందరినీ కట్టిపడేసింది. బుట్టబొమ్మపాటకు తన భార్యతో కలిసి వార్నర్ వేసిన స్టెప్పులను ఫ్యాన్స్ ఇప్పటికీ మరిచిపోరు. సన్‌రైజర్స్‌కు దూరం అయినా వార్నర్‌మాత్రం ఇప్పటికీ తెలుగుసినిమాలకు తెలుగు ప్రజలకు దూరంకాలేదు. తనకు తెలుగు సినిమాల్లో నటించాలని ఉందని వార్నర్ చెప్పాడు. తనకు విలన్‌గా నటించాలని ఉందన్నాడు. మహేశ్‌బాబు, అల్లుఅర్జున్, రష్మిక మందన్నాతో కలిసి పనిచేయాలనేది నాకల. ఆమె అల్లుఅర్జున్‌తోకలిసి పుష్పలో నటించింది అని గౌరవ్‌కపూర్‌నిర్వహించిన బ్రేక్‌ఫాస్ట్ విత్ చాంపియన్స్ కార్యక్రమంలో వార్నర్ తన మనసులోని మాటచెప్పాడు. విలన్‌పాత్రలోనే చేయాలిన ఉందని, ఎందుకంటే అది నానేచర్ అని వర్నార్ అన్నాడు. కొవిడ్ లాక్‌డౌన్‌సమయంలో టిక్‌టాక్ విడియోలుచేసానన్నాడు. బాలివుడ్‌లోమూడు పాటలకే చేసాను. బాలివుడ్‌లో షీలాకీ జవాని, టాలివుడ్‌లో బుట్టబొమ్మ పాటకు చేసిన విడియోలకు మెగా రెస్పాన్స్ వచ్చిందన్నాడు. 2014లో సన్‌రైజర్స్ జట్టులో చేరిన డేవిడ్ వార్నర్ 2021 వరకూ ఫ్రాంచైజీతోపాటే నడిచాడు. 2016లో సన్‌రైజర్స్‌కు తొలి ఐపిఎల్ టైటిల్ అందించాడు. కానీ 2021 సీజన్ల ఫామ్‌లేకపోవడంతో ఇబ్బంది పడ్డాడు. ఆ సీజన్‌లోసన్‌రైజర్స్ యాజమాన్యం ఆతడిని కెప్టెన్సీనుంచి తప్పించడంతోపాటు తుదిజట్టునుంచి కూడా తప్పించింది. ఆ తర్వాత వేలానికి రిలీజ్‌చేస్తే 2022 సీజన్‌కుముందునిర్వహించిన వేలంలో ఢిల్లీకేపిటల్స్ వార్నర్‌ను కొనుగోలుచేసింది.

# ఐపిఎల్‌సీజన్‌లో ముగిసిన రాజస్థాన్ ప్రయాణం!



**జైపూర్:** ఐపిఎల్ 2023 సీజన్‌నుంచి రాజస్థాన్ రాయల్స్ ఎలిమినేట్ అయ్యింది. సన్‌రైజర్స్‌పై ముంబయి ఇండియన్స్ విక్టరీతో రాజస్థాన్ అధికారికంగా లీగ్‌నుంచి నిష్క్రమించింది. జట్టునుండా స్టార్‌ప్లేయర్లు, కెరీర్‌టాప్‌ఫామ్‌లో ఉన్న ఆటగాళ్లు ఉన్నా ఏం ప్రయోజనం లేకుండాపోయింది. ఫేవరేట్ జట్లలో ఒకటిగా ఉన్నా లీగ్‌మధ్యలో ఓటమి ఎదుర్కొని తగిన మూల్యం చెల్లించింది. యశస్విజైస్వాల్, జోస్ బట్లర్, హెట్మెయిర్, కెప్టెన్ సంజూశాంసన్, ట్రెంట్ బౌల్ట్, ఆశ్విన్ చాహల్, సందీప్‌శర్మ ఇలా జట్టులో ప్రతి ఒక్కరూ మ్యాచ్ విన్నర్లే. అయినా కొన్ని వ్యూహాత్మక తప్పిదాలతో హిట్‌కావాల్సిన జట్టు బోల్తాపడింది. రాజస్థాన్ విచారకరపరిస్థితుల్లో లీగ్‌నుంచి నిష్క్రమించడంతో ఆజట్టు ఫ్యాన్స్ తట్టుకోలేకపోతున్నారు. జైస్వాల్ 14 మ్యాచ్‌ల్లో 625 పరుగులుచేసాడు. చాహల్ 14 మ్యాచ్‌ల్లో 21 వికెట్లుతీసిన రికార్డులు ఉన్నాయి. సన్‌రైజర్స్ చేతిలో ముంబయి ఓడినా, గుజరాత్‌చేతిలో ఆర్సీబీ ఓడినా రాజస్థాన్‌కు ప్లే ఆఫ్స్ ఛాన్స్ ఉండేది. ఎస్‌ఆర్‌హెచ్‌పై ముంబయి గెలుపుతో ఆర్సీబీ మ్యాచ్‌వరకూ ఉత్కంఠగా ఎదురుచూడకుండా రాజస్థాన్ భవిష్యత్తు తేలిపోయింది. ఆ జట్టుప్రస్తుత సీజన్‌లో 14 మ్యాచ్‌లు ఆడి ఆరోస్థానంతోముగిచింది.

# చిన్నారి సెంటిమెంట్‌కు స్విగ్గీ ఫిదా



**చెన్నై:** ఐపిఎల్ జట్లు అన్నింటిలో చెన్నై సూపర్‌కింగ్‌కు ప్రత్యేకమైన ఫ్యాన్‌ఫోలోయింగ్ ఉంటుంది. భారత్‌కు రెండుప్రపంచకప్‌లు తెచ్చిన ధోనీ సారధిగా ఉన్న కారణం ఒకటైతే ఐపిఎల్‌లో నాలుగు టైటిళ్లు గెలిచిన జట్టుకు కెప్టెన్‌గా కొనసాగడం మరోటి. ఐపిఎల్ 2023లో ధోనీ చివరిసీజన్ అని ప్రచారంజరిగినా మరోసారి టైటిల్‌పై జట్టుకన్నేసిన సిఎస్‌కె ఇప్పటికే ప్లే ఆఫ్స్‌కు చేరింది. ఈక్రమంలోనే జట్టును అభిమానించే ఓ చిన్నారి గురించి నెట్టింట వైరల్ అయింది. భావనఅనే ఓ నెటిజన్ తన చిన్నారి మేనకోడలు గురించి ట్వీట్‌చేసారు. నా మేనకోడలు సిఎస్కేకు పెద్ద ఫ్యాన్.చెన్నై టీమ్‌కు మద్దతుగాప్రతిసారి మ్యాచ్‌సమయంలో తన ఆటబొమ్మల్లో పసుపురంగులో ఉన్నవాటిని పక్కనపెట్టి టివిలో మ్యాచ్‌చూస్తుంది. తను అలాచేయడంవల్ల సిఎస్కే గెలుస్తుందని సెంటిమెంట్‌గా పీలవుతుందని ట్వీట్‌చేసారు. చిన్నారిగురించి ఆమెచేసిన ట్వీట్ నెట్టింట వైరల్ అయింది. అదిచైసిన ప్రముఖ ఫుడ్ డెలివరీ యాప్ స్విగ్గీకి చెందిన ఇన్‌స్టామార్ట్ సేవలసంస్థ చిన్నారికి గిఫ్ట్ పంపించింది. పసుపురంగులో ఉన్న ఆహారపదార్థాలను ఆచిన్నారికి బహుమతిగా పంపించినట్లు ట్వీట్‌చేసింది. ఈ ట్వీట్‌చూసిన నెటిజన్లు స్విగ్గీ ఇన్‌స్టామార్ట్ మిగిలిన జట్ల జెర్సీ రంగుల్లో ఉన్న ఉత్పత్తులుకూడా తమకు గిఫ్ట్‌లుగా పంపించాలని జోకులు పేల్చారు.



# ఈరోజు గుజరాతీఫుడ్.. తెలుగు అధికారభాష!

## ఆసక్తిరేకెత్తించిన అశ్విన్ ట్వీట్

**అహ్మదాబాద్:** టీమిండియా సీనియర్‌క్రికెటర్ రవిచంద్రన్ అశ్విన్‌సోషల్‌మీడియాలో చాలా యాక్టివ్. సందర్భానుసారం ట్వీట్లతో ఫ్యాన్స్‌కు జోష్ ఇస్తాడు. తాజాగా ఆతడు చేసిన ట్వీట్ వైరల్ అయింది. నిజానికి ఈసీజన్‌లో ఒక్క ప్లేఆఫ్స్ బెర్త్‌కోసం మూడు జట్లు పోటీలో ఉన్నాయి. తొలిమూడుస్థానాల్లో గుజరాత్, చెన్నై, లక్నోలు ఉంటే నాలుగోస్థానం ఎవరిదనేది తేలాల్సి ఉంది. ఆర్సీబీ14, ముంబయి 14 పాయింట్లు, రాజస్థాన్ 14 పాయింట్లతోపోటీపడినా రాజస్థాన్ నిష్క్రమించింది. రాజస్థాన్‌తన మ్యాచ్‌ల కోటా కూడా పోర్తిచేసుకుంది. ఆర్సీబీ మ్యాచ్‌కు వర్షం అడ్డంకిగా మారుతుండటంతో రాజస్థాన్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ తన సహచరులకోసం చేసిన ట్వీట్ నెట్టింట వైరల్ అయింది. ఇవాళ గుజరాత్ ఆహారం మనకందరికీ ఇష్టమైన ఫుడ్. తెలుగు మన జట్టు అధికారిక భాష కావాలని జట్టు సహచరులకు చెపుతునాన అంటూ టీమ్ సభ్యులతో దిగిన ఫోటోను అశ్విన్‌షేర్‌చేసాడు. దీనితో నెటిజన్లు కామెంట్లు వెల్లువలా పోస్టు చేసారు. జోరూట్‌ఫోటోను పెడుతూ ఆతడు కన్విన్స్ అయిపోయాడన్నారు. మా సన్‌రైజర్స్ హైదరాబాద్ గురించి తెలిసినట్లు లేదు. కలలు కంటున్నారు. ఏదిఏమైనా సన్‌రైజర్స్‌కే మా సపోర్టు. అశ్విన్ టైమింగ్ అంటే నాకు చాలా ఇష్టం. బౌలింగ్, మన్కడింగ్, ట్వీటింగ్ ఇలా ఏదైనా సరే భావోద్వేగంతో చేస్తాడు. జైరాయల్స్. రాజస్థాన్ రాయల్స్ పూర్తిగాఎస్సార్‌హెచ్,జీటీలపై ఆశలు పెట్టుకున్నట్లుంది అంటూ పోస్టులు వైరల్‌చేసారు.

# నల్లధనం వెలికితీతకే నోట్ల ఉపసంహారణ

**న్యూఢిల్లీ, మే 21:** రెండు వేల రూపాయలు విలువైన కరెన్సీ నోట్లను ఉపసంహారించుకుంటున్నట్లు ఆర్‌బిఐ ప్రకటించింది. కేంద్ర బ్యాంకు సర్క్యులర్‌ను సరిగా అర్థం చేసుకోవడంలో కొందరు విఫలం అవుతున్నట్లు తెలుస్తోంది. నోట్ల రద్దుకు, ఉపసంహారణకు భారీ తేడా ఉన్నట్లు గమనించాల్సి ఉంటుంది. ఎట్టకేలకు రద్దే ఉద్దేశమైనా, ఓ పద్ధతి ప్రకారం ఈ ప్రక్రియ జరగనుంది. వాటి మధ్య తేడా లేంటో పూర్తిగా తెలుసుకుందాం. నవంబరు 8, 2016న పెద్ద నోట్లైన వెయ్యి, ఐదు వందల నోట్లను రద్దు చేస్తున్నట్లు ప్రధాని మోడీ వెల్లడించారు. అంటే అవి చట్టబద్ధంగా ఆ క్షణం నుంచి చెల్లుబాటు కావని అర్థం. బ్యాంకుల వద్ద మినహా బయట ఆయా నోట్లకు అప్పటి నుంచి విలువ లేదు. అవి కేవలం ఓ కాగితం ముక్కగా మాత్రమే గుర్తించాల్సి ఉంటుంది. అయితే వాటిని మార్చుకోవడానికి ప్రజలకు కొంత కాలంపాటు అవకాశం కల్పించారు. అనంతరం అవి ఎక్కడా చెల్లుబాటు కావు. మే 19, 2023న చలామణిలో ఉన్న పెద్దనోటు రూ. 2వేలను




ఉపసంహారించుకుంటున్నట్లు ఆర్‌బిఐ తెలిపింది. దీని అర్థం రద్దు కాదు. ఆ సంస్థ వైపు నుంచి ఈ నోటును ముద్రించడం నిలిపి వేస్తున్నట్లు అఫీషియల్‌గా చెప్పడం. బాహ్య మార్కెట్‌లోని రూ. 2వేల నోట్లను ఇచ్చిన గడువు తేదీ సెప్టెంబరు 30, 2023లోపు బ్యాంకుల ద్వారా తిరిగి ఆర్‌బిఐ తన చేతుల్లోకి తీసుకోవడం ఈ నిర్ణయం వెనుక దాగి ఉన్న అర్థం. ఏవైనా కారణాల వల్ల ఆ వ్యవధిలోపు ఈ నోట్లను ప్రజలు మార్చుకోకపోయినా అవి చెల్లుబాటు అవుతాయి. దైనందిన ఖర్చుల కోసం వాటిని వినియోగించవచ్చు. తాజాగా ఆర్‌బిఐ తీసుకున్న నిర్ణయంతో మరో వాదన తెరపైకి వచ్చింది. గతంలో రద్దు చేసిన వెయ్యి రూపాయల నోట్లను తిరిగి చలామణిలోకి తీసుకువస్తున్నట్లు ప్రచారం ఊపందుకుంది. ఇందుకు సంబంధించి ప్రభుత్వం లేదా రిజర్వ్ బ్యాంకు ఎక్కడా స్పందించిన దాఖలాలు లేవు.

**ముంబై, మే 21:** దేశంలో ఎన్నికలకు సమయం దగ్గర పడుతున్న తరుణంలో మోడీ ప్రభుత్వం మరో సంచలన నిర్ణయం తీసుకుంది. రూ. 2 వేల నోట్లను చలామణి నుంచి ఉపసంహరించుకుంటున్నట్లు ఆర్‌బిఐ

# సెన్సెక్స్, నిఫ్టీలకు ఆర్‌బిఐ ఎఫెక్ట్!

ఉత్తర్వులు జారీచేసింది. తాజా సర్క్యులర్ ప్రకారం, రూ. 2వేల నోట్లు కలిగి ఉన్న వ్యక్తులు సెప్టెంబరు 30లోగా వాటిని మార్చుకోవాల్సి ఉంటుంది. రిజర్వ్ బ్యాంకు డేటా ప్రకారం మార్చి 31, 2018 నాటికి రూ. 6.73 లక్షల కోట్ల విలువైన రూ. 2వేల నోట్లు చెలామణిలో ఉన్నాయి. ఇది మొత్తం విడుదలైన నోట్లలో 37.3 శాతం, అయితే మార్చి 31, 2023 నాటికి రూ. 2వేల నోట్ల వాటా 10.8శాతానికి తగ్గింది. పైగా ఇది చలామణిలో నిరంతరం తగ్గుతూనే ఉన్నాయి. గతంలో జరిగిన డీమానిటైజేషన్ కంటే ఇప్పుడు నోట్ల మార్పిడి ప్రక్రియ చాలా సులభతరం అయింది. ఈ క్రమంలో నోట్ల రద్దు నిర్ణయం దేశీయ స్టాక్ మార్కెట్లపై పెద్దగా ఉండకపోవచ్చని నిపుణులు భావిస్తున్నారు. రిజర్వ్ బ్యాంకు తీసుకున్న చర్య వల్ల రూ. 2వేల నోట్ల రద్దు ప్రభావం ఉండదని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. ప్రజలు సాధారణంగా ఆన్‌లైన్ చెల్లింపు సౌకర్యాలను పెద్ద ఎత్తున ఉపయోగిస్తున్నారు. దీని వల్ల 2016లో డీమోనిటైజేషన్ లాంటి ప్రభావం ఉండకూడదని స్టాక్ మార్కెట్ ఇండిపెండెంట్ మార్కెట్ విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు. వ్యాపారాలపై పెద్దగా ప్రభావం చూపకపోవచ్చని వారు చెబుతున్నారు. పైగా స్టాక్ మార్కెట్ లావాదేవీలు ఎక్కువగా ఆన్‌లైన్ విధానంలో నడుస్తాయి కాబట్టి ఇన్వెస్టర్లు ఇబ్బందులను ఎదుర్కోరని వారు అంటున్నారు. ఇదే క్రమంలో సామాన్య ప్రజలు కూడా నగదు లావాదేవీలు, చెల్లింపులకు ఎక్కువగా డిజిటల్ చెల్లింపు మార్గాలను వినియోగించడం



# విదేశీ క్రెడిట్, డెబిట్ కార్డులపై ఆర్థిక శాఖ అప్‌డేట్

**ముంబై, మే 21:** విదేశీ పర్యటనలో క్రెడిట్ కార్డుల ద్వారా ఖర్చు చేసే మొత్తంపై టాక్స్ కలెక్టెడ్ ఎట్ సోర్స్‌ను కేంద్ర ప్రభుత్వం ఇటీవల పెంచింది. అయితే వివిధ వర్గాల నుంచి వస్తోన్న వ్యతిరేకతను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం వెనకడుగు వేసినట్లు తెలుస్తోంది. డెబిట్, క్రెడిట్ కార్డుల ద్వారా జరిపే విదేశీ ఖర్చులపై 7 లక్షల వరకు పన్ను వసూలు చేయబడదని ఆర్థిక మంత్రిత్వ శాఖ ప్రకటించింది. ప్రభుత్వం ఈ వారం ప్రారంభంలో విదేశీ క్రెడిట్ కార్డ్ ఖర్చులను సరళీకృత చెల్లింపు పథకం (ఎల్‌ఆర్‌ఎస్) కిందకు తీసుకువచ్చినట్లు తెలిసింది. అంటే విదేశాల్లో క్రెడిట్ కార్డులను ఉపయోగించి చేసే ఏ ఖర్చుపైన అయినా జులై 1 నుంచి 20శాతం పన్ను విధించబడుతుంది. డెబిట్‌కార్డు ఖర్చు ఇప్పటికే ఎల్‌ఆర్‌ఎస్‌లో భాగంగా ఉంది. తద్వారా టిసిఎస్ విధించడాన్ని కొందరు 'పన్ను తీవ్రవాదం' అని విమర్శించే ప్రత్యర్థులూ లేకపోలేదు. ఏదైనా డెబిట్, క్రెడిట్ కార్డుని ఉపయోగించి విదేశాలలో 7 లక్షలకు మించి ఖర్చు చేస్తే టిసిఎస్ మినహాయించబడదని ప్రభుత్వం ప్రకటించింది. అయితే జులై 1, 2023 నుంచి లిబరలైజ్డ్ రెమిటెన్స్ స్కీమ్ కింద చిన్న లావాదేవీలకు సైతం టిసిఎస్ వర్తిస్తుందని ప్రజల్లో ఆందోళనలు తలెత్తాయి. వీటిని తగ్గించడానికి కేంద్రం నుంచి ప్రభుత్వం ప్రకటన వచ్చినట్లు భావిస్తున్నారు.




# ఫండ్స్ ఇన్వెస్టర్లకు సెబి కొత్త రూల్స్

**ముంబై, మే 21:** మ్యూచువల్ ఫండ్ పెట్టుబడిదారులకు మార్కెట్ రెగ్యులేటరీ సంస్థ సెక్యూరిటీస్ అండ్ ఎక్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబి) గుడ్‌న్యూస్ అందించింది. మ్యూచువల్ ఫండ్స్ కోసం ఏకరీతి మొత్తం వ్యయ నిష్పత్తిని (టిఇఆర్) ప్రవేశపెట్టాలని సెబి ప్రతిపాదించింది. టిఇఆర్ అనేది పెట్టుబడిదారు కంపెనీలకు చెల్లించాల్సిన గరిష్ట వ్యయ నిష్పత్తిని నిర్ణయిస్తుంది. సాధారణంగా ఇది మ్యూచువల్ ఫండ్ హౌస్ అడ్మినిస్ట్రేటివ్, మేనేజ్‌మెంట్‌తో సహా ఖర్చుల కోసం వసూలు చేసే పథకం కార్పస్ శాతం. కొత్త పథకంతో పెట్టుబడిదారుల నుంచి నిర్దేశించబడిన టిఇఆర్ పరిమితుల కంటే ఎక్కువ మొత్తాన్ని కంపెనీలు వసూలు చేయడం కుదరదు అని సెబి పేర్కొంది. దీని ద్వారా పెట్టుబడులలో నమ్మకాన్ని పెంచుతుందని ఈ రంగంలో దీర్ఘకాలిక వృద్ధిని ప్రేరేపిస్తుందని రైట్ రీసెర్చ్ ఫౌండర్ అండ్ సిఇఒ అన్నారు. ప్రస్తుతం సెబి మ్యూచువల్ ఫండ్స్ యూనిట్ హోల్డర్లకు పేర్కొన్న టిఇఆర్ పరిమితుల కంటే నాలుగు అదనపు రకాల ఖర్చులను వసూలు చేయడానికి కంపెనీలకు అనుమతిస్తుంది. కానీ కొత్త ప్రతిపాదన ప్రకారం, బ్రోకరేజ్, లావాదేవీ ఖర్చులను, సెక్యూరిటీస్ ట్రాన్సాక్షన్ టాక్స్, పెట్టుబడి ఖర్చులు సహా అన్ని ఖర్చులు టిఇఆర్ పరిమితిలో ఉంటాయి.



# వాణిజ్యం

# దేశంలో కందిపప్పు కొరత..పెరిగిన ధర

**న్యూఢిల్లీ, మే 21:** వంటనూనెల ధరలు అమాంతం పెరగడంతో నిన్నమొన్నటి వరకు అల్లాడిపోయిన సామాన్యులు కుదుటపడుతున్న వేళ, ఇప్పుడు కందిపప్పు ధరలు భయపెడుతున్నాయి. డిమాండ్‌కు సరిపడా కందిపప్పు అందుబాటులో లేకపోవడంతో సూపర్‌మార్కెట్లు సహా కిరాణా దుకాణాల్లోనూ నోస్టాక్ బోర్డులు కనిపిస్తున్నాయి. కాస్తోకూస్తో ఉన్న కందిపప్పును అధిక ధరలకు అమ్ముకుంటూ వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారు. రిటైల్ మార్కెట్లో ప్రస్తుతం రూ.140కి పెరిగిన ధర రూ.180 వరకు చేరే అవకాశం ఉందని చెబుతున్నారు. వేసవిలో కందిపప్పు వినియోగం కొంత తక్కువగా ఉంటుందని, వచ్చేది వర్షాకాలం కావడంతో పెరిగే అవకాశం ఉందని అంటున్నారు. ఈ నేపథ్యంలో డిమాండ్‌కు సరిపడా సరఫరా లేకపోతే ధరలు మరింత పెరిగే అవకాశం ఉంటుందని వ్యాపారులు చెబుతున్నారు. రెండు నెలల క్రితం వరకు హోల్‌సేల్ మార్కెట్లో రూ.100 నుంచి రూ.103 వరకు ఉన్న కందిపప్పు ఇప్పుడు రిటైల్ మార్కెట్లో రూ.140 వరకు పలుకుతోంది. గతేడాది దేశంలో 43.4 లక్షల టన్నుల కందిపప్పును పండించగా, మరో 15 లక్షల టన్నులు దిగుమతి చేసుకున్నారు. అయితే ఈ యేడాది మాత్రం దిగుబడి 38.9 లక్షల టన్నులు దాటలేదు. దీనికి తోడు దిగుమతి విషయంలోనూ కేంద్రం ఆలసత్వం చేసిందన్న ఆరోపణలున్నాయి.



# ఎయిర్ టిక్కెట్ ధరలకు నియంత్రణ తప్పనిసరి

**న్యూఢిల్లీ, మే 21:** గో ఫస్ట్ విమానయాన సంస్థ సంక్షోభం కారణంగా కొన్ని ప్రధాన మార్గాల్లో విమాన ఛార్జీలు వేగంగా పెరుగుతున్నాయని, కాబట్టి వాటిని కట్టడి చేయాలని పౌర విమానయాన మంత్రిత్వ శాఖ విమానయాన సంస్థలను కోరింది. దివాళా పరిష్కార ప్రక్రియలో ఉన్న గోఫస్ట్, మే 3 నుంచి విమానాలను నిలిపివేసిన విషయం విదితమే. దీంతో గో ఫస్ట్ ప్రయాణించే ప్రధానమైన రూట్లలో టిక్కెట్ల ధరలు ఈ మధ్య కాలంలో పెరగడం గుర్తించినట్లు విమానయాన మంత్రిత్వ శాఖ పేర్కొంది. టిక్కెట్ల గరిష్ట పరిమితి చాలా ఎక్కువగా ఉండకుండా చూసుకోవాలని కేంద్రం విమానయాన సంస్థలను కోరింది. వేసవి సెలవుల కారణంగా దేశవ్యాప్తంగా విమాన ప్రయాణాలు ఎక్కువగా ఉంటాయి. ముఖ్యంగా ఏప్రిల్-జూన్ కాలాన్ని విమానయాన సంస్థలకు పీక్ సీజన్‌గా పరిగణిస్తారు. కాబట్టి ఇలాంటి సమయంలో టిక్కెట్ల ధరల విషయంలో ఆచితూచి అడుగులు వేయాలని, ధరలు గరిష్ట పరిమితికి లోబడి ఉండాలని మంత్రిత్వ శాఖ పేర్కొంది. ఇటీవల కాలంలో గోఫస్ట్ మే 26 వరకు విమానాలను రద్దు చేసింది. అలాగే ఇండిగోకు చెందిన అనేక విమానాలు ప్రాట్ అండ్ విట్నీ ఇంజిన్ సమస్యల కారణంగా నిలిచిపోయాయి. విమానయాన సంస్థ స్పైస్‌జెట్ కూడా ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటోంది.



# 7.5% తగ్గిన బిలియనీర్లు

**న్యూఢిల్లీ, మే 21:** దేశంలో అత్యంత సంపన్నుల సంఖ్య 2022లో 7.5 శాతం తగ్గిందని ఓ నివేదిక తెలిపింది. తాజా 'వెల్త్ రిపోర్ట్-2023' ప్రకారం, నికర ఆస్తి విలువ సుమారు రూ.227 కోట్ల కంటే ఎక్కువ విలువైన అల్ట్రా-హై-వర్త్ వ్యక్తుల సంఖ్య 2022లో 12,069గా ఉంది. అయితే వచ్చే ఐదేళ్లలో వీరి సంఖ్య 58.4శాతం పుంజుకొని 19,110కి చేరుతుందని అంచనా వేసింది. ఇక బిలియనీర్ల సంఖ్య 2021లో 145 నుంచి 2022 నాటికి 161కి చేరుకుంది. వీరి సంఖ్య 2027 నాటికి 195కి పెరుగుతుందని ఒక నివేదిక వెల్లడించింది. అలాగే ఒక మిలియన్ డాలర్ల కంటే అధిక సంపద కలిగిన వ్యక్తుల సంఖ్య 2021లో 7,63,674 నుంచి గత యేడాది 7,97,714కి చేరింది. 2027 నాటికి ఈ సంఖ్య 16,57,272కి పెరుగుతుందని నివేదిక అభిప్రాయపడింది. దేశంలోనే కాకుండా అంతర్జాతీయంగా కూడా అల్ట్రాహైనెట్ వర్త్ వ్యక్తుల సంఖ్య 3.8 శాతం తగ్గింది. 2021లో వీరి సంఖ్య 9.3 శాతం పెరిగింది. ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక మందగమనం, వడ్డీరేట్ల పెరుగుదల, భౌగోళిక రాజకీయ అస్థిరత వంటి కారణాలతో ధనికుల పెట్టుబడుల విలువ తగ్గిందని నివేదిక వివరించింది. భారత్‌లో కూడా ఆ ప్రభావం కనిపించింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.